THE BOOK WAS DRENCHED

UNIVERSAL LIBRARY
OU_204668
UNIVERSAL LIBRARY

OUP--556—13-7-71—4,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81 Accession No. TA1

Author VASS వెంకటపతి, వేమ

Title సారంగధర చరిత్రము. 1922

This book should be returned on or before the date last marked below.

శ్రీరస్తు.

సారంగధరచరిత్రము.

చేమకూర - వేంకటపతి
ప్రణీతము.

Post Graduate Library
College of Arts & Commerce, ...

చెన్నపురి:
వావిళ్ల, రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే
ప్రకటితము.

1922

All Rights Reserved.

Printed at
the "VAVILLA" PRESS, Tondiarpet.
Madras—1922.

శ్రీ ర స్తు.

సా రం గ ధ ర చ రి త్ర ము

ప్ర థ మా శ్వా స ము.

శ్రీ ధుర్య శౌర్యధైర్య
స్థైర్యధరమూర్ధన్య యాదిగర్భేశ్వర వి
ద్యాధిక వితరణదీక్షా
రాధానుత యచ్యుతేంద్రరఘునాథనృపా. 1

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా యొనర్పం బూనిన సారంగధరచరిత్రం బనుమహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన. 2

క. రాజనరేంద్రుఁడు రిపుఫణి
రాజనరేంద్రుఁడు కళా పరాక్రమరేఖా
రాజితభోగ పరాజిత
రాజనరేంద్రుఁడు సుధాకరకులుం డలరున్. 3

సీ. తనయభ్యుదయము నిత్యము గోరి నిజసుహృ
ద్ద్విజబుధవ్రాతంబు వేడ్క నుండఁ

బగలెందుఁ జూడ గానఁబడకుండ నడఁచినాఁ
డమృతమే యారూప మయ్యె ననఁగఁ
దనపాదమునకును దమతలలకు లంకె
పాటని దుర్గాధిపతులు పల్కఁ
జల్లఁదనము గల్గుసన్మార్గవర్తి మేల్
మాయన్న యని ప్రజల్ గాంచి మ్రొక్క

గీ. జారచోరాదులకు భీతి సంఘటిల్ల
నహితచక్రము లల్లల నాడుచుండ
నేలె నారాజు కువలయ మింపు దనర
నాడి తప్పక భరతమర్యాద వెలయ. 4

గీ. మహిని రాజనరేంద్రుఁడు మాళవపతి
రాజరాజనరేంద్రుండు రాజరాజు
ననఁగఁ బేరన్నికకు నెక్కె యతిశయిల్లు
నింద్రవిభవుండు రాజమహేంద్రవిభుఁడు. 5

క. కల హాయిలరాయనికిం
గులసతి రత్నాంగి భోగకుటిలశిరోజా
తిలకము చిత్రాంగియు నన
నెలజవ్వను లిరువు రంబుజేందునిభాస్యల్. 6

క. ఆతనికిఁ శక్తిత్రయ
రీతిం గడుఁ బెంపు గాంచిరి సయార్ణవుఁడుఁ
నీతిజ్ఞుఁడు మతిమంతుఁడు
ధీతిలకంబు లరయఁ సుధీతిలకంబుల్. 7

గీ. ఈక్రమంబున రాజనరేంద్రవిభుఁడు
నీతిరహితంబు గాకుండ నీతిరహిత

మానవతుల భూమి రామరాజ్యముగ నేలు
చుండి రత్నాంగిఁ గనుఁగొని యొక్కనాఁడు. 8

సీ. సంతానరహితసంసారంబు నాయక
రత్నంబు లేనిహారంబు గాదె
పుమపత్యదూర మానవతిసామ్రాజ్యంబు
ధాత్రిఁ జంద్రుఁడు లేనిరాత్రి గాదె
యాత్మజవ్యతిరిక్త మగువర్తనముఁ జూడ
నారి లేనిశరాసనంబు గాదె
సుకుమారశూన్య మానవశంకజీవనం
బలమురాళము లేనికొలను గాదె

గీ. నందనవిహీన మైనసేనావితాన
మరయ శిఖరంబు లేనిగోపురము గాదె
నేత్రపర్వంబు గావించుపుత్త్రుఁ డింక
మనకు నెన్నఁడు గల్గునో వనజగంధి. 9

మ. జిలుగుంబల్కులు విన్నఁ జిన్నిగొనబుం జెయ్వుల్ గనుంగొ
న్న నా, దల మూరొక్కన్నను ముద్దుగొన్నఁ దనువుం దా
రొక్కన్న నూహింపఁగాఁ, బలుకన్ రానిసుఖంబుఁ జెందు
నటుగాఁ బంచేంద్రియోత్సాహ మై, తలిదండ్రు ల్వెలసిల్లఁ
గాఁ దనయుం డేతన్మాత్రుఁడే యెన్నఁగన్. 10

ఉ. చక్కిలిగింత వెట్టినను సారెఁ గిలాకిల నవ్వుచుం బయిం,
బక్కఁ బడంగఁ జక్కనిసుకుమారుని మక్కువమీఱ నేడ్పు
రాఁ, జెక్కిలి గీఁటి యొత్తి యెదఁ జేరిచి ముచ్చట దీఱ
నట్లుగా, నక్కట ముద్దు లాడ వలదా వలదా యిటువంటి
భాగ్యమున్. 11

క. ఈశ్వరకృప గద యీనర
లైశ్వర్యము లెల్లఁ బ్రాప్త మగుటకుఁ గాశీ
విశ్వపతి మనకు నిపు డొక
శాశ్వతయశుఁ డైన సుతుఁ బ్రసాదింపఁడొకో. 12

గీ. తాఁ గుమారునిఁ గని ప్రమోదంబు గాంచు
నట్టిసర్వజ్ఞుఁ డఖిలభక్తాళిఁ బ్రోచు
శంకరుఁడు మహాదేవుఁ డా స్వామి నమ్మి
నార నొంట నా కోర్కి యీడేఱు టరుదె. 13

గీ. ఇపుడు శైవవ్రతంబు లే మేమి గలవొ
సలుపఁ దగు వాని నటు లైన సలుప వలను
భక్తజనులకు ముంగొంగుఁ బసిఁడి గాఁడె
చూడు మెలనాగ యల చంద్రజూటుఁ డరయ. 14

క. నెలవ్రా దాలుపు మహావ్రా
జలు మెచ్చునె యని మదిని విచారింపకు నీ
కలిమాకలిగా నలిగిన
చెలఁది తెర లూఁపని సంతసించుట లేదే. 15

క. ఇటుఁ బూజింపను నేర్చిన
యటులు గిరీశు [illegible] సంతసమునఁ గొండు [illegible]
కట్టి జేసినను గో[illegible]
కోటివ త్రిరి వెట్టునాడు [illegible] కంటే 16

గీ. అని ప్రియోక్తుల శివుఁ గొనియాడి యతఁడు
సకలజనముల శివపూజ సలుపు మన్న
నాజ్ఞ యని చాటఁ బంచి శివాలయంబు
ధరణిఁ గట్టించె నూరూరఁ దప్పకుండ. 17

క. రాజశిఖామణిపూజలు
రాజశిఖామణి యొనర్చి రమ్యదళాళిన్
రాజీవకుముదచంపక
రాజీవకుళాదికుసుమరాసుల వేడ్కన్. 18

క. వివిధఘనదానములు భూ
ధవమణి పరిశుద్ధుఁ డై ముదంబున నొసఁగెన్
శివభక్తులు పెద్దలు నగు
నవనీసురవర్యులకు శివార్పణ మనుచున్. 19

గీ. అంతఁ గాశీవిభునిపూజ కరుగుదెంచి
పత్నియును దాను నత్యంతభక్తితోడ
స్నాన మొనరించి నయనపద్మములు మోడ్చి
దేవ పురహర శ్రీమహాదేవ యనుచు. 20

సీ. స్నానం బొనర్చె [illegible] ందా నీ[illegible]రునకు
వస్త్రం బొసఁగె [illegible] వాసునకును
రత్నాసనము [illegible] యున
కలదె గంధము [illegible] ను
నవరించెఁ బుష్పంబు [illegible] శేఖరునకు
విచ్చె ధూపం [illegible]
మునిచె దీప[illegible] పూర్ణ
[illegible] నుపకు

గీ. దండ [illegible] నకు
నమిత [illegible] వ్వ
నిబిడ[illegible]
డగు మ రాజ[illegible] ప్రథ రాష్ట్రవిభుఁడు. 21

సీ. మంత్రాభిషేక మేమర్యాదఁ జేసెనో
తల కెక్కనవిషంబు దొలఁగలేదు
గారుడమణిహార మేరీతి నిడియెనో
మెడఁ జుట్టుకొన్నపా మెడలలేదు
నుదుట గంధం బెట్లు నూల్కొన దిద్దెనో
నెఱయ మూసినకన్ను దెఱవలేదు
ధూపవిశేష మేరూపునఁ గూర్చెనో
వెంటాడుభూతముల్ విడువలేదు

గీ. తెలియ నమృతకరుం డనఁ దేజరిల్లు
నోషధీశకులంబున నుద్భవిల్లి
యెన్నికకు నెక్కు రాజనరేంద్రవిభుఁడు
పంచశరవైరిపూజ గావించుఁ గాక. 22

ఉ. చేరి నృపాలుఁ దర్పణము సేసెఁ జక్కెర లుప్పతిల్లువం
దేరము లారగించుచు నుతింపఁ దొడంగె మహేశుఁ డింపునన్
సారెకుఁ గుత్తుకన్ విషము నాలుక బెల్లము పెట్టి యాడుటల్
మేర లటయ్యె సామి కని మేలము లాడుచు గౌరి నవ్వఁగన్.

గీ. ఇట్టు లత్యంతభక్తిమై నెప్పు డంత
రంగవైభవముల సముద్రంబు నైన
యారగింపుల సంతుష్టి సలరించి
శివుఁ ద్రికాలంబులందుఁ బూజించుచుండె. 24

క. నందనసంతానము మది
యందుం గోరుచు భజింప నాశ్రితపటలీ
నందనసంతానం బగు
నిందుకళాధరుఁడు పార్వతీశ్వరుఁ డంతన్. 25

సీ. వరదానసంపద వామోత్తమాంగముల్
శైలజాగంగల సాక్షి దెలుపఁ
గోపప్రసాదైకగుణరూఢిఁ జూపులు
చందమామల్లుని సాక్షి దెలుప
ఖలశిక్ష సాధుసంరక్షణములఁ గటియుఁ గేల్
శార్దూలమృగమున సాక్షి దెలుప
ననుపమాభ్యాసిద్ధిఁ బునఁగంకాళంబు
సరసీరుహాక్షుల సాక్షి దెలుప
గీ. బంధురాష్టవిభూతులు ప్రకటింపఁ
దనదు రాజశిఖామణిత్వంబు వెలయఁ
బ్రమదమున మందహాసాననములతోడ
వచ్చె ధరణీతలేంద్రుని స్వప్నమునను. 26
గీ. ధారుణీనాథ విను మేను దాఁకిన
సదమలానన్యభక్తికి సంతసిల్లితి
నీవు చేసినపూజ నర్పింపఁ దంబు
యిదిగో నిపుడె ఫలించు నీయాప్సితంబు. 27
క. రత్నాంగి కుదయు మా కొక
రత్నమువంటితనయుండు రమణీయకళా
నూత్నవహిత్రాంకుఁ డాతని
రత్నమను పేరు నిడు మీ రాజనరేంద్రా. 28
క. అని యోఁగె సంతలో ది
గ్గన మేల్కని విభుఁడు హా మహాదేవ యటం
చును మేను గగుర్పొడువఁ
నను మోడ శ్చ్యైనముగ్నుఁ డయ్యె నటంతన్. 29

ఉ. బల్లునఁ దెల్లవాఱిన నృపాలుఁడు మంచముఁ [illegible] బిల్వఁ బంచి
యు, తొల్లము [illegible]రవిందుఁ డయి తొట్టినవేడుకచే మనంబు
రం, జిల్లఁగ లేయి కన్నులఁ జెప్పె న దెంతయు నాను
పూర్విగా, నల్లనికాంతరంగు లయి సామి హాసా దని
వార లూఁగొనన్. 30

ఉ. చెప్పిన సంతసిల్లి నృపశేఖరుఁ [illegible] వంటినందసం
దొప్పులకుప్పగల్గుఁ దనమున్నతి బేరిమనంబు వేస్యతో
నప్పరమేశ్వరుఁడౌ యిటు లాసని యిచ్చి [illegible]
వృప్పు! భవచ్చరిత్రావిభవాఢ్య [illegible] యే [illegible] సన్నుతింపఁగన్.

క. అనుచుఁ జెలరేఁగి మంత్రుల
గొనియాడుచు నంతి రింపఁ గొన్ని దినంబుల్
జనఁ గనకాచలగా [illegible]
వినుతైశ్వర్యపాటలాకుపితుఁ [illegible]. 32

క. నెల మసలెఁ [illegible]ంగికి
బలిసెం [illegible]చులు నాచి బసిరిక లూం [illegible]
తెలు [illegible]
నలఁతి [illegible] గొప్ప [illegible]. 33

శా. లేవే [illegible] లీ
వేవి [illegible] నల్లి
నా, [illegible] ల్చెలు
ల్పల్ [illegible] వేస్య
లో [illegible] 34

శా. మించెం [illegible] గా
న్పించె న్నే [illegible] తగన్

దెల్పరె, ట్టించెఁ గోర్కులు నందడించె నవ చందించెఁ
మృదామోదముఁ, గాంచెఁ వాతెఱ యొనరించెఁ ద్రివ
ళుల్ నానాటికిఁ బోటికిఁ. 35

వ. ఇవ్విధంబున నిర్భరగర్భభారనితాంతతాంత యగుచున క్కాం
తకుఁ బుంసవనాది నమస్తశుభకృత్యంబులు నిర్వర్తించిన
యనంతరంబ నవమాసంబులు గడచిన నొక్కపుణ్యలగ్నం
బున గుమారుం జనించిన. 36

క. దిక్కులు మెఱసెఁ నెఱసెఁ
జొక్కులు రం జల్ల గాడ్పు జొబ్బిల్ల సుధా
భుక్కులమంజులసుమన
స్స్రుక్కులవానలు గురిసె మొరసెఁ దూర్యంబుల్. 37

చ. బిసబిస వాలుకీలుజడ పిక్కలు దాకుచు వెఁ నటింపఁగా
మిసిమిపిసాళిగుబ్బచనుమిట్టలు పయ్యెద [illegible] గా
నసునసు [illegible] యలంతినవు మల్లెల నాడఁగ ఘుంఘుమందుగా
నొసపరిబాగులాఁడి యొకపడొక్కతె వచ్చి నృపాలుతోఁ దుతెఁ.

క. [illegible] గని [illegible]
[illegible]
[illegible]
[illegible] వేడ్కన్. 39

క. ఆమే [illegible]
[illegible]
[illegible]
[illegible] లోనంగెఁ. 40

క. జననాథచంద్రుఁ డివ్విధ
మున బహువిధదానములనుఁ బుత్త్రోత్సవ మిం
పొనరంగఁ జేసి నూతన
దినములు వెడలించె ముదము దేజరిలంగన్. 41

ఉ. పొంగుచు బంధుమిత్త్రబుధపుంగవమంత్రిజనంబుఁ జూచి తె
ల్పెం గలలోన వచ్చి మునుపే తనపే రిడు మంచు వేడ్కతో
నంగజవైరి యాయనదయం గద గల్గె నటంచుఁ బల్కి సా
రంగధరాహ్వయం బిడెను రాజనరేంద్రుఁడనుంగుఁజూలికిన్.

వ. ఇట్లు కృతనామకరణుం డై రాజసూనుం డనుదినప్రవర్ధమా
నుం డగు చున్నంత. 43

ఉ. పాలెడలోనఁ బోసి చనుఁబాలు నెయిం గిలకొట్టి కాళ్లపై
బాలకు నుంచి వ్రేల్ నెలవిప్పి నెడ గా నిడి యుగ్గు వెట్టి యా
కే లటు బొజ్జపై నిమిరి కెంజిగిచేతుల నెత్తి గట్టురా
చూలియనుంగుసామికిని జోతలు జోత లటంచుఁ బల్కుచున్.

క. కన్నుంగవఁ గాటుక యిడి
చన్నిచ్చుచు నేడు పుడిసి చక్కనిముద్దుం
జిన్నికుమారుని మారుని
పెన్నిద్దిని బత్తి నెత్తి పెంచిరి దాదుల్. 45

గీ. లాలి కస్తూరి గంధోపలాలితాంగ
లాలిసుమసాంద్రచంద్రోపలాలిసాధ
లాలిశూలి హరునియిల్లాలిఁ బాడి
మేలిజవరాలిగములు రాచూలి కపుడు. 46

ఉ. పూ నెఱి మేని రాకొమరుఁ బొత్తులలోపల నుంచి గట్టువి
ల్కాని వరప్రసాదమునఁ గల్గినచక్కనియన్న నిద్రపొ
మ్మా ననుఁ గన్నతండ్రి యని మక్కువఁ జొక్కఁగ జోల
వాడి రిం, పూనినజాళువాపసిఁడియుయ్యెల నయ్యెలనాగ
లూఁచుచున్. 47

క. జోల లొ ప్వడిరి యమృతపు
జాలుం జొక్కొట్టఁ జాలుసరసపుఁజూపుల్
డోలాయమానముగ ను
య్యాలో జంపాలో యనుచు నాలోలాక్షుల్. 48

సీ. కను తెప్ప వేయక కనుఁగొంచుఁ దనలోన
నుంగుంగ యని సారె నుగ్గడింప
నెలనవ్వు పాలబుగ్గలపై దువాళింప
న త్త యని డొంగి యాడుచుండ
విద్దెము సేయుచు వింత లే కెవ్వరు
చప్పటు ల్చఱచిన సరగ నరుగ
జిలిబిలిముద్దుమాటలతోడ దాదిమ్రే
లంది మెల్లనె తప్పటడుగు లిడఁగఁ

గీ. గను మొఱంగి చెలుల్ మఱుంగున నడంగి
తొంగి చూచి దూబూచి యన్నం గిక్కి
క న్నగఁ గుమారుఁ గౌఁగిట గారవించి
యలరుదురు వేడ్కఁ దలిదండ్రు లనుదినంబు. 49

మ. కరముల్ సాఁచి తమిన్ ద యింద యని రాగం బొప్పఁగాఁ
జేరఁ దా, మర మోమందలి రావి రేకతులకింపన్ జేరి బింబా
ధరం, బరు దారన్ రసవంత మై మెఱయఁగా నంకంబుపై

నిల్చె బో, వురి సారంగధరుండు ముద్దు గురియుచోం
తండ్రి యుప్పొంగఁగ. 50

గీ. ఇనకరస్పర్శనంబున నింపుఁ గాంచి
చిన్నిసారంగధరుఁడు భాసిల్లుకరణి
నినకరస్పర్శనంబున నింపుఁ గాంచి
చిన్నిసారంగధరుఁడు భాసిల్లె నంత. 51

ఆ. ఇట్లు తల్లిదండ్రు లెంతయు గారాన
నేఁటఁ బెంచువానిఁ బూఁటఁ బెంచి
సరవి వరవిభూతిఁ జౌలోపనయనాది
సత్క్రియాచయంబు సలిపి రంత. 52

వ. ఇట్లు యౌవన ప్రాదుర్భావం బై తేజరిల్లి శాస్త్రంబులు క్రోడీకరించి పురాణంబులు హృద్గతంబులు గావించి నీతులు విస్తరంబుగాఁ దెలిసి గజహయరథారోహణంబు లభ్యసించి బహువిధాయుధసాధనల నాటి తేటి సకలవిద్యాపారీణుం డయ్యె నప్పుడు. 53

క. సారంగధరుఁడు మించెఁ
ధీరత బహువేదశాస్త్రిదీక్షాగురు వై
సారెకు సత్క్రవిక్రమ
భూరికళావిభవసారపుంగవు లెంచన్. 54

సీ. శ్రుతిమార్గముల నంటి శోభిల్లెఁ దెలివిమై
నాతనిచూడ్కి యే మనఁగ వచ్చు
సాధుకుంజరపంక్తిసంగతి విలసిల్లు
నాతనినడక యే మనఁగ వచ్చు

దాక్షాయణీనాథుఁ దగిలి లోఁగొనఁ జాలు
నాతని తేజ మే మనఁగ వచ్చు
నించువిల్కాని జయించు నాతనినిర్మ
లాకార మహిమ యే మనఁగ వచ్చు
గీ. వసుధఁ బుట్టెడు పెరిగెడు వారిలోనఁ
గని విని యెఱుంగ మంతటిఘనుని నౌర
యీడు జోడును సరి సాటి యెందు లేద
తం డమర్త్యుండు గాక మర్త్యుండె తలఁప. 55

క. మాడెత్తు మాట యెవ్వరి
నాడఁడు సత్యంబు వీడ నాడఁడు ఖలులం
గూడఁడు పరకామినులం
జూడఁడు సారంగధరుఁడు సుతమాత్రుండే. 56

క. ఔరా యని జను లెన్నఁగఁ
గూరిమితోఁ దండ్రిమాట గురువాక్యముగా
గోరంతయు జవదాఁటక
యా రాజకుమారచంద్రుఁ డలరఁగ నంతన్. 57

మ. వనజాతాహితవంశవారినిధిభాస్వత్కౌస్తుభం బైన రా
జనరేంద్రుండు నవీనయౌవనవిలాసశ్రీ జగన్మోహనాం
గుని సారంగధరున్ విశేషగుణయుక్తున్ యౌవరాజ్యాభిషి
క్తునిఁ గావించి నిజాన్వయంబున మహాకోకాప్తవంశంబునన్.

క. పేరుగలఘూర్జరాధిపు
గారాబుఁగొమార్తెఁ బెండ్లి గావించె దగన్
సారంగధరునకున్ మన
సారంగను మంజువాణి యను నలివేణిన్. 59

క. తారావళి యనఁట నఖము లు
రోరుహములు రెండు మంజరులె యనఁట నేత్రా
కారంబులు ధవళము లఁట
యారమణీ మంజువాణి యనఁ జెల్లదొకో. 60

గీ. సకలవైభవములతోఁ బొసఁగ నిటులు
రాజరాజవిభుండు గారాబు గొడుకుఁ
బరిణయము నొనర్చి యానందభరితుఁ డగుచు
నుండెఁ గొన్ని దినము లంత నొక్కనాఁడు. 61

సీ. నిలుచుండి చంకఁ జేతులు వెట్టుక కిరీట
ములు గలరాజులు కొలువు సేయ
వేటాలు తునియలు వేయు మే లైనవ
జీర్లు వచ్చి సలాము చేసి నిలువ
శరణాగతారాతిధరణీరమణు లయ్య
జియ్యాలు వెట్టుచు సేవ సలుప
సాటికిఁ బోటికి సరససంగీతసా
హిత్యాదివిద్యలు నృత్య మాడ
గీ. మనవిసనవుల కేతెంచి మన్నవారు
వేళ యెవ్వ డౌనొకో యని వేడుచుండ
నమ్మహీపాలుఁ డవుడు సింహాసనస్థుఁ
డగుచు నొడ్డోలగం బున్నయవసరమున. 62

మ. పులితోలొక్కసెల నంట దోపినపిడెంబు ల్వ్రాలిపూఁదావ
ళం, బులు బల్సింగపుఁజుంచుదండకడియంబుల్ చెంపలన్
జెక్కువీఁ, కలు కెంజేగుఱుబొట్లు జుంజుఱుసిగల్ గొరంపు

మైపూఁతలుఁ, బలుదూపు లెవ్వదవిండ్లను న్జైలు వానర్వఁ
వచ్చి కే ల్మోడ్చుచున్. 63

కం. జల్లులు పునుఁగుజవాదుల
పిల్లులు కుందేటిలేటిపిల్లలు మొదలౌ
నెల్లసువస్తువులను శో
భిల్లం గానుక లొసంగి భిల్లజనంబుల్. 64

శా. సామీ వింజపుఁగొండకాఁడడవిపజ్జన్ గూడెముల్ గట్టి మీ
నేమంబే నత మిచ్చఁ గోరి బలుపైసిన్ బాగ్గెమున్ గల్గి యా
బూమిన్ వేఁటలఁ దోఁటలం దిరిగి మీఁపున్నన మాకచ్చికం
బేమిన్ లేక సుఖాన నుండుదుము నీవే దిక్కుగా నెమ్మదిన్.

ఉ. అయ్యవరాళ్ళు సూచి తెలియన్ విను లచ్చనదేవుఁడున్ సిరా
మయ్యయు సీతమ్మగాఁజకై తొలుతన్ గనుపట్టుముచ్చ
బల్, దయ్యపు మూఁకఁ జెండినపొలానకు మొన్నను వేఁట
లాడుకోఁ, జయ్యనఁ బోయి యాయడవిచాయలఁ గంటిమి
వాల్మికంబులన్. 66

కం. అందల మొందల లేకిపు
డందలమంద లయి యున్న నయ్య మొకంబుల్
చెందామర కొలనివలెన్
డెందేవ ల వేమి నెప్ప దేవుఁ డెఱుంగున్. 67

సీ. క్రోల్పులు ల్కంపిల్లి గోటగోటమని రొప్పి
బలుసింగముల నైనఁ బట్టఁ జూచుఁ
గండక్రొవ్వునఁ గన్ను గానక వందులు
బిరుదేనుఁగుల నైన నొరయఁ జూచుఁ

గాఱువుల్ దిని యీఁము కవిసి మఱిబోతులు
కాఱుపోతుల నైనఁ గదమఁ జూచుఁ
బోతరించి సివంగు లీకలాకల నేచి
గబ్బియెల్గులనైన గిబ్బఁజూచు
గీ. సాఱి వానిచలంబు మచ్చరము బలిమి
యెక్క డేవంక నే మని యెంచ వచ్చు
నొకటి నొక్కటి నడ్డనేయక మొలంగు
నాపొలంబునఁ దరతరం బై మెకములు. 68

గీ. జింకదాఁటులు మంచి తేజీలపిల్ల
లనఁగఁ దగి యువ్వరము దాఁటునవ్వి దడ్డ
మైనఁ బడ దాఁటు నెలలేడి నైన దాఁటుఁ
జిఱుతపులి నైన నే మని చెప్ప వచ్చు. 69

గీ. ఏనుఁగుమదంబువఱద గాఱెనుపపాలు
పందినేవెల్లువలు చిక్కఁబాఱుచెమ్మ
దఱుఁగ దలమందువేసవిఁ దఱుమఁ గలుగఁ
జాల్ మెకా లందు దొవ్వున జాతి పడును. 70

ఉ. ఉల్లములోన నే మనుచు నుందువొ యేనొకదబ్బదెబ్బదఱ్
బల్లిదపున్వరాహములు భద్రగజంబులమీఁద నాదుకోఁ
బెల్లుగ నక్క వానికొనవెందుకై రొక్కటి రెమ్మి దీసినఱ్
జిల్లున వెల్లఁ బో చమురు చిమ్మనగ్రోవిని జిమ్ముకై వడిన్. 71

సీ. తాము శక్తిహయంబు లై మంద మని సుమీ
మొగులు చొచ్చినయట్టు లెగురుచుండు
దిక్కూలములు మోచి రెక్కొంద మని సుమీ
యలదరు ల్తాము గోరాడుచుండుఁ

పాతాళ మటు సొచ్చి బ్రదుకుద మని సుమీ
తాము వేమఱు భూమిఁ ద్రవ్వుచుండు
మింటఁ జందురుఁ జేరి మే లొంద మని సుమీ
తాము నుప్పరమును దాఁటుచుండు
ఆ. హరులు గరులు గిరులు హరిణంబు లనయంబు
తొలుతఁ బెద్ద లెఱుఁగునోళ వెఱింగి
యటులు పోవనిత్తు మఁటవయ్య తమఁ జట్టి
పట్టి నేలతోడఁ గొట్ట కిపుడు ? 72
సీ. వెదురుచే లక్కలువు దీసి దినంబుఁ గాపాడు
కమఠీలు మా కేశలములు సుమ్ము
కరిము త్రియపు రేకఁ గనిపట్టుసంగాత
కాండ్రు మా కల్ల సింగములు సుమ్ము
జింక వేఁటలఁ గాచి జంకించి దొడ్డిఁ దో
ల్గొల్లలు మాకుఁ గోపిల్పులులు సుమ్ము
పుట్టజ న్నంగళ్లఁ బెట్టించువాడుక
కోమట్లు మా కెల్లుగొల్లు సుమ్ము
గీ. వాటిలో నిసుమంత తాటోటు చేసి
యటమటింపక యుండఁ బైయద్దికముగ
నేవఁ దిరుగాడువిశ్వాసు లెపుడు మాకు
జాగిలంబులు సుమ్ము మాసామి కాన. 73
సీ. ఒకసింగ మల్లన త్రిక్కిఁ గ్రిందు సొచ్చుట
మాధాక కటు నిల్వ నోడి కాద
వాలుఁదోల్పంది పాతాళంబుఁ దూఱుట
మాధాక కటు నిల్వ నోడి కాద

హరిణం బొకటి రాజు శరణంబుఁ జొచ్చుట
   మాంధాత కటు నిల్వ నోడి కాద
వడి దబ్బియేనుఁగుల్ కడభూమిఁ జేరుట
   మాంధాత కటు నిల్వ నోడి కాద
గీ. కను గలిగి మున్ను తప్పించుకొనియెఁ గాక
కొట్టి కోలాహలము చేసి కూలఁ గ్రుమ్మి
చెండి చెకపిక లాడమా యుండెనేని
మించి పోయినసుద్దుల నెంచ నేల. 74

చ. అన విని మందహాస మొలయం దయతోడ విభుండు పొం
దు మీఁ, వెనుకని వత్తు నన్నియును వేఁటకు నాయితపెట్టుఁ
డిప్పుడే, యని యచిరత్న రత్నఖచితాభరణాంబర పంక్తు
లిచ్చి వం, చినఁ గొని చెంచుతేం డ్రపుడు సింగఁడు బూ
రఁడు నై ముదంబునన్. 75

క. కైవడి మొకములఁ గ్రుమ్మెడి
కైవడి మా యాప చేవ కనఁ బోమెదుగా
దేవర మా దేవరవలె
వేవేగమె సామి వేఁట విచ్చేయవయా. 76

క. చని గంత వేఁటఁ బోవం
జన మీఁ రాయిత్తవడి వెసఁ రం దనుచుఁ
జనవరులఁ జనవరులఁ
మన సరలఁ దొరల ననిపి మహీపతి దానుఁ. 77

గీ. అంతిపుర మేఁగి మజ్జనం బాడి వేఁటఁ
బోవుతటి దేగపడనుగ భోజనంబు

చేసి యాఖేటవిహారణోచితము గాఁగ
తత్తఱంబునఁ గైసేసి చిత్తరువుగ. 78

సీ. ఒంటిముత్తెములతో నొంటికెంపులకాంతి
చెక్కులజవ్వాదిఁ జికిలి సేయ
హురుమంజిముత్యాల యొరగుపాగమెఱుంగు
నొసలిచిత్తరిబొట్టు ముసుఁగు వేయ
జాతినీలపుఁదాళిచాకచక్యప్రభల్
కస్తూరినెఱిపూఁతఁ గుస్తరింప
సొగసుసూర్యపటంపుసురివాలుమైకళ్కు
హొంబట్టుదట్టిపై నొలగింపఁ

గీ. జేతివజ్రంపుఁబిడితోడిచిక్కటారి
చాయ వలెవాలుదుప్పటిసంకు దోఁప
రాచిలుక తేజి నెక్కెఁదురా తనంగఁ
జక్కఁదన ముప్పతిల్లంగ జనవిభుండు. 79

గీ. నగరు వెలువడి వేఁటసన్నాహమునకు
హితులు మన్నీలు దుర్గాధిపతులు దొరలు
వేత్రహస్తులు రౌతులు వీరభటులు
బలసి యిరువంకలను జేరి కొలిచి రాఁగ. 80

సీ. మురువైనచక్కని మొగముట్టు సవరించి
నవరత్నమయఖలీనం బొనర్చి
పచ్చసూర్యపటంపుఁబల్లంబు ఘటియించి
బిరుదుఁదలాడంబు నిరవుకొలిపి
చికిలిచొకాటంపుఁ బికిలి కుచ్చు లమర్చి
యపరంజిపక్కెర యలవరించి

సమకట్టుజల్లులు సమకూర్చి యిరువంక
గొరకసింగిణిపొదుల్ గూర్చి కట్టి
గీ. పంచకము బొమ్ము విరివి యై పరిఘవిల్ల
మోడి శిర సెత్తుటయుఁ గల్గి సొయిలువోని
జలము తేకోవపాదరసంబువంటి
యుత్తమాశ్వంబు సాహిణి యొకఁడు నిలువ. 81

ఉ. ఉక్కళి మైనమంచిమను వొప్పెడునాహయరత్న మెక్కినన్
గక్కున మేమి లేక రవగాలును జోడన యడ్డవేడము
ల్డుక్కుడువాళి జంగనడలుం గనిపించుచుఁ బోయిపోయి రా
జక్కడ వన్నె సోఁక నటు హా యనినన్ గదలెన్ జరీలునన్.

గీ. ఎనయఁ జెవిఁ బొడిగించి తోలినహయంబు
దనదువతుంబు నేలపైఁ దాఁకినటుల
నోరిలోఁ గాల్లు వెళ్లెడునో యనంగఁ
గంచుమించుగ ధరణి గ్రక్కదలఁ గదల. 83

గీ. అనమతురగసమారూఢుఁ డైనవిభుఁడు
కదలునప్పుడు దిక్కులు గగనతలముఁ
గప్పెఁ గెంధూళి సాంధ్యరాగంబు మించి
గదిసెఁ జీఁకట్లు చక్రంబు లొదిగె నంత. 84

క. వల లురులు బోనులు సివం
గులబండ్లును బొసఁగఁగా జిగురుగండెల డే
గల జాగిలములఁ గొని యవు
డలబలములతోడ మృగయు లరిగిరి వెంటన్. 85

క. భూభాగ నభోభాగ న
మాభోగ నిరోధి మేదురాశ్వవ్రజ రిం
ఖాభీషణఘననినదన
మాభీలదిగంతబలసమన్వితుఁ డగుచున్. 86

మ. చని యంతం గనియెన్ బ్రమోదమున నానర్వాంకనోదారధీ
ఖని కూలంకషదానశౌర్యధురకృత్యోత్కల్యమేఘాయితా
త్యనఘాస్తోకయశోఘనుం డెదుట రుంద్రాభంకషాశేషవృ
క్షనిధానావనిజాగ్రగణ్యము విరాజద్దండకారణ్యమున్. 87

మ. కని సాత్త్వే హారి పుండరీక సపది గ్రస్త ప్రతిశ్యక్త దం
తినికా యైణతతుల్ నిరాకులనముద్వృత్తంబులై వర్తిలన్
ఘన నిస్సాణ మృదంగ కాహళ హుడుక్కా భూరి భేరీనిగుం
భన గంభీర విజృంభణ ధ్వని కగంబంబుల్ వనిం బొల్చినన్. 88

క. సెలవిందు లెక్కవెట్టుచు
సెల విందు నృపాల యనుచుఁ జేరి కిరాతు
ల్వల కేల మ్రొక్కి చూడుము
వల కేల మెకాలఁ దోలవలె మే మునికిన్. 89

గీ. పులులఁ జట్టలు చీరి దుప్పులను లేళ్ల
నేకలమ్ములఁ గ్రుమ్మి కూరాకు నేసి
యమరఁ జమరులఁ బట్టి పాలార్తు మిపుడు
సామి చూడుము నీబంట్లసత్తు వనుచు. 90

క. ఆరభటుల్ విలసిల్లఁగ
వీరభటుల్ గడపి రవుడు విభుకట్టెదుటన్

సైరిభముల మదవదనీ
చైరిభముల సింహశరభశార్దూలములన్. 91

సీ. జిగురంటినటుల వెన్ దగిలి పోనీక యీ
సింగాణి మనుఁబోతుఁ జెండివైచుఁ
గడుఁదురీఁగయుఁ బోలె వడిఁ దోలి కఱచి యీ
కస్తూరి మృగాల గావుపట్టుఁ
దాటించి గొర్గలోఁ దోడేలు సొచ్చిన
ట్లీఁగబ్బి లేళ్ల నట్టిట్టు సేయుఁ
దగగుప్పై ఖరి దూఱి తెగువ నీసురగాలి
వీఁటవెట్టినవాఁడిఁ బీఁచ మడఁచు
గీ. వని యిటులు వేఁటవేల నాయకునియెదుటఁ
గాటుబంటుఁదనంబులు వేఁటకాండ్రు
మెచ్చి పొగడుచు మొకములమీఁద గోలను
లుడిగి జాగిలముల నుసిగొలిపి రపుడు. 92

చ. ఒడిసెలరాతిచందమున నుర్వడి సింగిణికోల వాఱుకై
వడి లగుడాఁకటం బఱచుపై ఖరి బిస్సన సాళువంబు దూ
ఱెను క్రియఁ దూఱఁ బాఱె కిటిబృందముఁ జిందఱ సేసెఁ
జెంచు ల, య్యెడరున బావురేశుని నరేశుని మెచ్చఁగఁ జేసి
తా నన్. 93

చ. తికమక గాఁగఁ జేసి నలుదిక్కుల నార్భటి సేయుసారమే
యకముల నెల్లి కొట్టి నుఱుమాడుచు నొక్కవరాహ మేఁగఁ
జే, ఎకలిమి నప్పు డాయెఱుకువాండ్ర దలింపుల కేమి నడ్డ నే
యక తనయిచ్చగా సరగున న్వడివడ్డమ దేభ మా యనన్. 94

వ. ఇవ్విధంబున నేకలంపుగుంపుల శునకపరంపరలు చెండాడు
చున్నయెడ. 95

క. పడిఁ దేజిఁ దోలి రాజు
ర్వడి డొంకెనపోటుగా నురఃస్థలి నవు డా
పిడికిటిగోరకన్ వేయం
బిడి కిటి బి ట్టగసి బిల్లమీటుగఁ బడియెన్. 96

చ. బలువిలుకాండ్రు మెచ్చ నరపాలకుఁ డేసినయాశుగం బన
ర్గళ మదనాగ కేసరిని గాఁడి రసాస్థలి దూఱఁబాఱె నా
వలఁ దనపేరు దాల్చినవాయువుఁ గ్రోలుట యెట్లు భోగిరా
ట్కులమని నాగలోకమునకున్ బగ దీర్పఁగఁ బోవుకై వడిన్.

ఉ. భూమివరేణ్యుఁ డేయుశరముల్ పులులన్ గఱి మోవ నా
టుటల్, పై మఱి వెళ్లునెత్తురులు భాసిలె నా నవి పుండ
రీకముల్, తాము శిలీముఖంబులుఁ గదా యటు గావున
రక్తసీధువాః, స్తోమము లాని కుత్తుకకుఁ దొట్టిన వెళ్లఁగఁ
గ్రాసెనో యనన్. 98

క. నీపాలఁ బెట్టుకొను మవ
నీపాల యనుగతిఁ జేరి నెగసినలేడిన్
జేపట్టి పులిని జీఱె ద
యాపరుఁ డై రాజమౌళి కది యుక్తమె కా. 99

చ. సమదగజంబుపై కుఱుకుసామజవైరికి నూటి పెట్టునా
గమకము జూచి భూపతిముఖంబున వ్యాధులమూఁక నిల్వలే
కమితభయార్తి నోరసిలె నా నవు నేనుఁగు పోవువీథి సిం
హాముమొడగంట యెవ్వరొరయుంగల రానెలవంకబాణమున్.

చ. అల వెనయుం గజారులహృదంతరముల్ నలి నజ్జు చేసె నం
ధిలుతమి ఋక్షసంఘముల తేజము దూలిచెఁ బుండరీకమం
డలిఁ దెగటార్చె నిర్లద టడంచె నహో కరచాతురీగతుల్
విలసిల రాజు నైజగుణవిక్రమముం గొనియాడ నయ్యెడన్.

క. వాలమ్ముల దంష్ట్రాకర
వాలమ్ముల నెత్తి వైచి వాలమ్ముల వే
జాలమ్ములఁ దగిలినకిటి
జాలమ్ములు దూఁటె నింద్రజాల మ్మనఁగన్. 102

క. ఆవల చించుక వెడలిన
నావలఁ గోసీక చెంచు లవు డడ్డం బై
యావల నుఱుకుమాడినఁ గని
యావలను విభుండు మెచ్చి హర్షము నొందెన్. 103

చ. శ్వసనుని ఘోటి ఘోటివలెఁ జంగున దాఁటి వయిం జనం
గఁ దా, రన మయి రొక్కఁ డొక్కయుపరంజివరుం జిగు
రొత్తువాలువాల్, వెసఁ గొని కిన్కఁ గొంకిఁ దెగవ్రేసి
బడిన్ బడి లేటికుంటు మా, నిసివరు వంట గానఁబడ నేఁ
డనఁ గానఁ బడంగఁ జీలిచెన్. 104

క. భటుఁ డొకఁడు పందిపోటున
బొటవ్రేలికి నూటి పెట్టి పూని యదల్పన్
గిటి దూఱి ముట్టెమొనఁ బడ
నటు చిమ్మిన బొమ్ముఁ దాఁకి యావల పెళ్లెన్. 105

క. బోఱియలగడ నెఱియలయెడ
నెఱి యలవడఁ బొంచి శునకనికరము త్రుంచెన్

బరియలుగా మురియలుగా
నురియలుగా యన శశముల నుడుముందురులన్. 106

మ. కెడసెన్ దుప్పులు డింకవేసి నెలుఁగుల్ గిట్టెన్ బులు
ల్సింగముల్, కడగొట్టెన్ మనుఁబిల్లు గంతుగొనె జింక ల్బె
ద్ద దోగెం గిటుల్, ముడిసెన్ గాఱెనుపోతు లేదు లిలిగెన్
ప్రుగ్గెన్ వృకవ్రాతముల్, గదుతుల్ చిక్కె గజాళి చొక్క
నపు డక్కాననఁ ఘుమాఘూళిగన్. 107

వ. ఇవ్విధంబున భూవరేణ్యుం డయ్యరణ్యంబున ననేకమృగ విహగఝాటంబుల నిరాఘాటంబుగా గీటడంచి యాఖేటక విహారంబు చాలించి యెల్లెడం జెల్లుగాఁ ద్రెళ్లిన యిఱ్ఱి జింక దుప్పి కడితి మనుఁబోతు కొండగొఱియ యేదుపంది కుం జేలు కుటిపోతు మొదలయిన తినుమెకంబులబొందులను శకుంతబృందంబులను బొందుగా నొక్కకందువఁ బ్రోవు వేయించి యందుల బుళిందులు సాగయు మృగయాధి దేవతా ప్రీతిగాఁ జేయం దగుకృత్యంబు నేయించి యెల్ల రకును సమాంశంబుగాఁ బంచి యిప్పించి యుత్తమంబు లగుదంతిదంతమౌక్తికనికరంబులు నికరంబు లయిన క స్తూరీసంకుమదపంకంబులుఁ బొంకంబు లగుచమరవాలజా లంబులు నాదిగాఁ గలసమస్తవస్తువులుఁ గైకొని పుష్ప రసాది బహుపదార్థంబులు పాకనిపుణపాచకరచితమహిత పిశితఖండంబు లఖండంబులుగా నేదిష్ఠభూమండలాఖండల మండలంబులు నింపువేడుకలఁ దెచ్చి యొప్పించిన నిష్ట మృష్టాన్నంబులు నంతుష్టిగాఁ దానును సకలజనంబులు భుజియించి యయ్యేలమావులక్రీనీడలఁ గొండొకసేపు పరి

శ్రమంబు వాయ విశ్రమించి యంత నమ్మహానీయోత్తమ
గంధర్వ్వంబు వరూథినీసమన్వితుం డై మంత్రిపుంగవులు
కుఱంగటం గొలిచి చనుదేరఁ గదలి ముందఱఁ గంచుకు
లెచ్చరింపఁ జెంచుల నవలోకించి పదియైదు ప్రొద్దులు
నిలిచి యువ్వనవిశేషంబులు చూడ నభిలాష యయ్యెడు
నియ్యడవి నుండ వసతియైనస్థలంబు గలదా యని యడి
గిన నయ్యాటవికు లయ్యా యిక్కడికి యోజనత్రయంబున
ఘోరకాంతారంబుఁ జొచ్చి పోవ నొక్క రమ్యస్థలంబు
గలదు తత్స్థలంబునఁ జిట్టామడవెడల్పునం దామర
కొలంకులు శృంగారవనంబులు నెడతెగక యుండుఁ దదీ
యమధ్యస్థలంబున నసఘోదకంబుల ఘనదీర్ఘిక కల దందుఁ
దొల్లి సీతారాములు విహరించుచుందు రని పెద్దలవలన
వినినార మని విన్నవించి దానికిం ద్రోవపెట్టుచుం జనఁ
జన నుధ్యమార్గంబున. 108

సీ. కను మాయఁ జని సీతఁ జెనకుకాకాసురుఁ
గనుమాయఁగాఁ బాటికొనినచోటు
తలకెక్కు వలపు నాఁ దగులు శూర్పణఖము
క్కును జెవుల్ రాపాడుకొనినచోటు
నపరివేషం బైనచంద్రబింబము వోలె
గుడి వ్రాసి జానకి నిడినచోటు
కుహనా మృగ నిశాటు గహనాధిదేవత
కనురక్తి బలి యిచ్చినట్టిచోటు

గీ. గనుఁగొని విభుండు రామలక్ష్మణులు ధర్మ
సాధువులు విష్ణుమూర్తులు సంచరించి

నార లీపుణ్య మగునరణ్యానిఁ జూడఁ
గలిగె నని సంతసిలుచు నావలఁ జనంగ. 109

గీ. అరిది తపోవనములు పరసు లనఁగి పెనఁగి
మొనసి శాఖోపశాఖ లై యింపు మీఱి
ప్రబలి తామరతంప రై పరిఢవిల్లి
యెదుటఁ గన నయ్యె వాననాపదము లగుచు. 110

క. ఆతావు లవుడు గంధవ
తీతలనాథుండు సన్నుతించుచు బలసం
ఘాతము దిగు మని మెల్లన
నాతలి కటు పాదచారి యై చని చెంతన్. 111

సీ. మరుమావులరవం బసురుమావు లరు దైన
తానిక్రొన్ననపట్లు గ్రీవఁ దనరఁ
బ్రాహ్మణికపునిగ్గుఁ బ్రామాణికపుశిలా
పట్టభంగంబులు పరిఢవిల్లఁ
గన దంటుజాత కోకనదంబులఁ జరించు
రాయంచ జక్కవ రవము లెనఁగ
నాకాశరుచిఁ గేరు నాకాశగంగతో
నీకాశ మై వారి నిండి తొలఁక

గీ. మొలక తెమ్మెరకూనలు మెలఁయ నోలయ
దేవనిర్మిత మైనట్టి దిగ్గియఁ గని
దిగ్గి యగణిత విభవముల్ దేజరిలఁగ
రాజు మంత్రులుఁ దాను హర్షంబుతోడ. 112

వ. ఇవ్విధంబున నయ్యువనీవిభుం డమ్మహానీయస్థలశృంగారంబున
కత్యంతసంతుష్టాంతరంగుం డై యచ్చట విశ్రమించి తత్త్ర

ద్విశేషంబు లప్పటప్పటికిం గనుచు వనవిహారంబు సలుపు
చున్న యెడ. 113

క. సారంగధరుఁడు లీలా
సారంగధరుండు సాధుసంస్తుత్యనయా
చారుండు ధర్మమర్మవి
చారుం డపు డుబుసు పోక నమ్మదలీలన్. 114

గీ. పారువంబులఁ బట్టెడి వారిఁ జీరి
యుద్దవడి రమ్మనిన భృత్యు లొకనిఁ బట్టి
పసుగు రక్తాక్షి బడిబడిఁ బాఱు తెంచి
పులుఁగులను దెమ్మనుచు వారిఁ బిలువ నవుడు. 115

చ. జిలుఁగగునాభినామములు చెంపలగందము లోరపాగలున్
వలిపపుసాలు వింతవలెవాటులు లాఁగులు రావిరేకులుం
గలిగినగుజ్జురూపములఁ గంబడిచింపులు నీలిపాఁగ లీఁ
కలుఁ దగు పారువంపుఁబుటికల్ గొనివచ్చి కుమారుసన్నిధిన్.

క. మేలైన లకోరీలో
డ్డీలుం బదతీలు పల్లటీ ల్పకుక్కవలున్
జీలుం బకదార్లును గూ
కీలు ననెడుపేరులం దగిన పార్వములన్. 117

మ. వినయుం బేర్పడ ముంగలన్ నిలువ నావిర్భూతకౌతూహలం
బున నారాజకుమారమన్మథుఁడు సొంపుల్ మీఱ మాధుర్యధు
ర్యనవీనస్వనగుంభనంబు మొదలౌ నానావినోదంబు లె
ల్లను వారిన్ విని వారివారి మనవు ల్పాటించి పాలించుచున్.

క. పారావతరత్నం బని
పేరిడి బలుబిరుదు వేసి పెంచినదానిన్

గూరిచి తననరిరాజకు
మారులతోఁ బందె మొడ్డి మాత్సర్యమునన్. 119

క. క్రేవ వల యొడ్డి యొంటిం
బావురమున్ దిగిచి వడి నభంబున కెగయం
గా వైచి వ్రాలకుండఁగఁ
జే విసరుచు బెదరు పుట్టఁ జేసినయంతన్. 120

లయగ్రాహి.

పేరెములు వాఱుచు సవారునిహుటాహుటిని
గేరడము లాడుచు మహారయముతో న
య్యారె యన మీఱి గరుదారవముచేఁ జదలు
బూరటిల మాకొలమువారిఁ గనమా యా
రౌర యిది వింత గద రోరి యని యెంతయు న
సూరుఁడు పయిం దిరిగి సారెకును జూడన్
దూర మొగిఁ బాఱుచుఁ జొకార మయి యున్నలువ
వారువముచందమునఁ బారువము మించెన్. 121

సీ. అభ్రమాతంగంబు హస్తంబులో జిక్కి
కదలెడుపుండరీకం బనంగ
హరివిధుల్ వాఱఁ గందఁ బెరుగునంబరకేశు
తలవాఁకఁ దేలెడునెల యనంగ
మిన్నేటిదరులందు మేఁత లాడుచునున్న
యుదుటు రాయంచ లేఁగొదమ యనఁగ
వడిఁ బోవుచో జాజి పడునభోమణి తేరి
తెల్లనిచిన్నారిజిల్లి యనఁగ

గీ. ఱెక్క లార్చుచు లకుముకిపక్కిరీతిఁ
దెలుపుచు ధరణి నే నైనఁ దెలుపుఁ గనినఁ
బెట్ట యని గమకించి చూపెట్టుకొనుచు
నుండెఁ బౌరువ మప్పు డయ్యువజనంబు. 122

సీ. కంటికిఁ జే యోరగా నిల్పి కన్గొని
యున్నన్న యెంతద వ్వనెడువారు
వలిపచేల మునుంగు వైచి వేమఱు నూచి
హా కంటిఁ గంటి నే ననెడువారు
మెడలపై హస్తంబు లిడి తప్ప కీక్షించి
యోరార మిక్కిలి ఫొడ వనెడివారు
పల్లెంపునీటిలో పలినీడ పరికించి
కనిపింప దేచాయ ననెడువారు

గీ. గొబ్బుగొబ్బునఁ దల లెత్తి కొంద ఱందుఁ
జూడఁ జూడంగఁ బాగలు వీడి పడిన
నవ్వినోదము గని నవ్వినట్టివారు
నైరి యొడ్డిన యొడ్డనివారు మెఱయ. 123

క. మినుకు మిను కనెడి మింటఁ
బౌనపాన నల తెల్లమబ్బుపొంతన దిగువా
టున నదె కలదో లేదో
యనుమాత్రము గాఁగఁ గంటివా నృపతనయా. 124

గీ. అనినఁ జెలికాండ్రవలు కతఁ డాలకించి
కించి దుపహాసమున విలోకించి గంటిఁ
గంటి నా నాను నే ముందుఁ గంటి ననుచు
ననుచు మదిఁ దాని మరలింతు ననుచుఁ దలఁచి. 125

ఉ. పెట్టను బట్టి తెక్కు వెలుపించి కనంబడునట్లుగాఁగ న
ట్టిట్టొక రెండుమూఁడులు పయిఁ సురటింబలెఁ జేతఁద్రిప్పుచుఁ
బిట్టుగఁ గేక వేసి వినఁ బిల్చిన వెండి గరంగి ముద్ద యై
న ట్టిరుతెక్కలుఁ ముడిఁచి యుబ్బురపుంబలునిబ్బరంబునన్.

సీ. సౌధ కేతన పటాంచల వాత ధూత ని
ర్గత గాంగ డిండీర ఖండ మనఁగ
సితమాని పూర్వావసిత భూ పునర్దిదృ
క్షాగ తేంద్రాగ లతాంత మనఁగ
నవహార సంఘట్టన గ్రస్త పతయాళు
గగనలక్ష్మీ మౌక్తికం బనంగ
మధ్యంది నానంతమణి లూన మందేహ
నంత్యక్త బిరు దైక శంఖ మనఁగఁ
గీ. బంకరుహాసంభవ కళత్ర పత్త్రి పుత్త్రి
సురకులధురీణ కంఖాణ కరి కృపాణ
రమ్య ధావళ్య జైత్ర పారావతంబు
రాఁ దొడఁగెఁ జుక్క దెగి వడ్డ క్రమము దోఁప. 127

గీ. అంతలోనని చిత్రాంగి యది మొఱంగి
క్రీడ సలుపుచు బంగారుమేడమీఁద
ములకపన్నెలు చిలుకురాచిలుకఁ బట్టి
చిలుకపలుకుల నటు చూపి పిలిచె నంత. 128

మ. కని చిల్కం దనపెంటిగాఁ దలఁచి యాకైలాటపుంబుల్లు గ్ర
క్కున మిన్నందినమేడమీఁదికిఁ దళుక్కుంగాంతితో జాతి వి
చ్చినతెక్కల్ పయిఁడందె మ్రోఁతలు దగఁ జిత్రాంగి

రత్నాంగినం, దనుఁ గారింపఁగ వచ్చినట్టివిధియో నా వచ్చి
వ్రాలెఁ దమిన్. 129

చ. కిలఁకుల నిట్లు వ్రాల వల కేలను మెల్లనఁ బట్టి దువ్వి యా
నళినదళాక్షి పక్షి యనునామము దీనికి చెల్లుఁ బిల్చియుం
బిలువక మున్న వచ్చె నిఱుప్రేమ దొలంకఁగ నింక దీనిచేఁ
గలుగునిజంబుగాఁ దనకుఁ గాంక్షలుదీఱ సుఖంబుచెందఁగన్.

గీ. సందియము లేదొకింతయు నిందు కిపుడు
వచ్చు సారంగధరుఁ డిందు వచ్చునపుడె
తగులు నాచేత ననుచు సంతసము నొంది
మేడ దిగి వచ్చి యప్పు డామెఱుఁగుఁబోఁడి. 131

శా. బంగారాన మెఱుంగు వెట్టినగతిం బైపై గుబాళించు లేఁ
జెంగల్వం గడుఁ దావి గట్టినటులన్ జిన్నారిజాబిల్లిమీఁ
దం గన్పట్టు సుధారసం బిడుక్రియన్ దన్మోహనాంగంబునన్
సింగారించె వధూటికామణి మణిశ్రేణీపరిష్కారముల్. 132

వ. ఇవ్విధంబున బహువిధాభరణభూషిత యై యయ్యెడ. 133

సీ. రవిక గట్టి తగఁ గర్ణమహనీయవిభవంబు
తాటంకములమీఁదితగులు గల్గి
యచలాయతనితంబ మతిశయిల్లి చెలంగెఁ
గాంచి వజ్రప్రభాకలనఁ దనరి
కృశమై కవును పేదఱికము వాయక యొప్పెఁ
బ్రణుతింపఁ దగు నీవి పరిఢవిల్లి
యలరారె మిన్నంది యరుణకరంబులు
ఘనకంకణములతో ననఁగి పెనఁగి

గీ. ఆకార యద్భుతశృంగార మభినుతింపఁ
దరమె యానన కలుక్కుమంగనవుబొమ్మ
కలికియా పైనరత్నమో కాక యల్ల
మోహినియొ నాఁగఁ జిత్రాంగి మురు వెసంగి. 134

క. ప్రియ మై రమణీయ మణీ
మయ మై యతిచిత్రభిత్తిమంజిమ నయ మై
నయ మొనచిలుకపలుకుల
నయగారమునం జెలంగిన యగారమునన్. 135

క. వెయ్యాళులు తనయుడిగవు
టొయ్యారులు గొలువఁ జెలువ మొలుకఁగఁ గొలువై
గయ్యాళి చిలుక తేజీ
వయ్యాళి పిసాళి తూలిపతె నున్నంతన్. 136

మ. సరసాగ్రేసర వాసవప్రభుతనూజస్థూలలక్ష్మీపురం
దరజిద్భోగధురంధరా భరతశాస్త్రప్రౌఢమార్గైకలా
స్వరసోత్పాదనకోవిదా శ్రవణభూషాదివ్యరత్నప్రభా
తరణిశ్రీకరగల్లభా విభవభృత్తంజాపురీవల్లభా. 137

క. తరుణీమన్మథ యాశ్రిత
భరణగుణాభరణశౌర్య బహురాజ్యధురం
ధర సత్యాదిమచక్రే
శ్వర యభినవభోజరాజవరబిరుదాంకా. 138

తోటకము.—

అతులాగమశాస్త్రనిరస్తసురే
జ్య తులాధికవిద్వదహస్తశత

క్రతులాభ శుభోదయ కారణర
త్నతులాపురుషాదికదానచణా. 139

గద్యము. ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధ ప్రసిద్ధవాగ్వై
భవ; చేమకూర లక్ష్మణామాత్యతనూభవ సదారాధిత
బుధసమాజ వేంకటరాజప్రణీతం బైన సారంగధరచరిత్రం
బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ ర స్తు.

సారంగధరచరిత్రము

ద్వితీయాశ్వాసము.

జానకీమనోహర
పూజాంచిత హృత్సరోజ షోషాఖ్యలది
గ్రాజ సకలార్థిజనని
ర్వ్యాజకృపా యచ్యుతేంద్రరఘునాథనృపా. 1

వ. అవధరింపుము. 2

క. ఆరీతిఁ బారువము పో
సారంగధరుండు తోడిజననాథసుతుల్
సారెకుఁ గేకలు వేయఁగఁ
గారాకూర మయి మనసు కళవళపడఁగన్. 3

ఉ. వెంగ లిడంగ గెంటి యటఁ వెంటెని గానక దేలిపోయి చి
త్రాంగి విచిత్రరత్న భవనాంగణసీమను దేల వ్రాలె నా
బంగరుముద్దుఁబావురము బావురె యంతిపురంబులోని కే
భంగుల నన్న్యుల న్వెదకఁ బంపఁగరా దిఁక నేమి సేయుదున్.

గీ. తామనము సేయఁ దగ దింక దీమసమున
నేరువరి నైననేఁ బోక తీర దనుచుఁ

జోవ మతిమంతుసుతుఁడు సుబుద్ధి దీర్ఘ
దర్శి గావున సారంగధరున కనియె. 5

ఉ. మన్నన చేసి మీరు బహుమానముతో నను నేలినారు నేఁ
గన్నది దెల్పకుండిన నఘం బగుఁ గా దని వెగ్గలింప కీ
విన్నప మాలకింపుము వివేకివి గాని మఱొండు గావు నీ
కెన్నఁడు లేసిరోజ యిది యే మటుఁ బోయిన హాని
యయ్యెడున్. 6

ఉ. రా జొకఁ డూర లేఁడు చెలి ప్రాయఁపుబిత్తరి నీవు రూపరే
ఖాజితమన్మథుండ వటు కావునఁ బోఁ దగదయ్య నీకు నో
రాజకుమార యొక్కఁడివరా కిటు నూడఁ గదయ్య భామినీ
రాజులచిత్తము ల్దెలియ రా దెటుబో యెటువచ్చునో కదా. 7

క. వలపు నట వావులా నహి
యలనత్యము సున్న తలఁపు లభ్రచ్ఛాయల్
తలఁ దడవి బాస చేసిన
జలజాక్షుల నమ్మరాదు సారంగధరా. 8

గీ. వయసువాఁడును మిగుల బాగయినవాఁడు
నన్నిట నొయారి యై యుండునట్టివాఁడు
దైవగతి నొంటిపాటునఁ దగిలెనేని
రోజ చెడి పైకొనదె యెట్టియువిద యైన. 9

వ. అది యటుండ నిమ్ము. 10

ఉ. ఇంతులచూపు నాటుకొను టెం తరుదే మగవారిచిత్త
ముల్, గాంతలకన్నుసన్నన మెలంగుఁ గదా మరునంబ
కంబు లా, ద్యంతము లెంచి చూడ జవరాండ్రయెడాట

ములందు శక్యమే, యెంతటివాని కైనఁ జలియింపక
బిగ్గ మనంబు నిల్పఁగన్. 11

ఆ. నిజము భీష్మునంతటిజితేంద్రియున కైన
నాశ పుట్టు మది నిరాశ పుట్ట
దితరు లనఁగ నెంత యేకాంత మై యున్న
ధనముపట్ల యువతిజనముపట్ల. 12

క. వినమే తొల్లిటి తపసుల
వనితలకున్ లోను గానివారలు గలరే
మన మనఁగ నెంత గరఁగక
మన మనఁగా నెంత కలికి మటుమాయలకున్. 13

చ. గుఱుతుగ స్త్రీలకున్ మగలకున్ మది నిల్కడ లెందు లేవు నీ
వెఱుఁగనినీతియుం గలదె యేటికిఁ ద త్తఱపాటు మీఁదటె
త్తెఱుఁగవు నీవివేక మిపు డెక్కడఁ బోయె విచారహీనతన్
గఱటితనంబునన్ బదరి కార్యము సేసిన మెత్తురే జనుల్. 14

చ. నృపతికుమార లోకమున నీసరి చక్కనివారు లేరు నీ
విపు డటు పోయినప్పుడె పయింబడి ని న్వలవంతఁ బట్టు వ
చ్చపలమృగాక్షి నీ వది పొసంగక వచ్చితి వేని రాజుతోఁ
గపటముగాఁగఁ జెప్పి నినుఁ గల్లరిఁ జేయుఁ జుమీ నిజంబుగన్.

క. తల గలిగినఁ గుళ్లాయిలు
గల వేవగ నైన నీవు గలిగినఁ దాదృ
క్కులరవము లెన్ని యైనన్
గలిగెడుఁ బోకు మని యడ్డఁ గా ర్వేయంగన్. 16

క. కోపమునఁ జూచి యవు డా
భూపాలకుమారుఁ డను సుబుద్ధికి నానా
పాపా ష్మూరక వలవని
పాపము గట్టిదవు చాలుఁ బదివే ల్వచ్చెన్. 17

చ. అరమర లేక నీ వహరహంబును మచ్చికఁ గూడి మాడిమున్
బెరిఁగిన మందమేలమున భీతిల కంటివి గాక యిట్టు లొం
డొరు లని పోవ నోవుదు రఁటోయి ప్రధానికుమార నేఁడు ని
ష్ఠురతర ఘోరపాతకపుసుద్దులు నీవలనన్ వినంబడెన్. 18

ఉ. ఎక్కడిసుద్దు లయ్యె యివి యెవ్వరి కైననుఁ జెల్లుఁ గా కిలం
దక్కినయోజ లావిమలతామరసాక్షికిఁ గల్గ నేర్చునే
యక్కట తప్పి దారి యటు లైనను నా హృదయాంబుజాత
మా, దిక్కునఁ జిక్కునే పరసతీవిముఖం బని నీ వెఱుంగవే.

క. ఆదేవి యొక్కటియు మఱి
యీ దేవియు నొక్కటియని యిద్దఱు నాకున్
గాదిలితల్లులు గారే
భేదంబులు గలవె తల్లిబిడ్డల కెందున్. 20

క. ఆమె యఁట నన్ను బలిమిన్
గామించు నఁట యొడఁబడక క్రమ్మఱి నే రా
సామికి వెగటుగ నను నఁట
యామాటకె యాజ్ఞ వెట్టు నఁట విభుఁ డహహా. 21

ఉ. ఆయమ పాతకం బని భయంపడ కూరక యేల నావ
యిన్, మాయలు పన్ని భూవరుమనంబుఁ గలంగఁగఁ జే
యుఁ జేసెఁ బో, యాయన యేల పుత్త్రుఁ డని యాత్మఁ

దలంపక నొంచు నాయె న్నా,-లే యిది పట్టిశంక వని లే దిటు
వంటివె నీతిమార్గముల్. 22

క. నామదిలో నరి పో దిది
యేమి యవశ్యంబు పోదు నిప్పుడ దత్తుం
నాముద్దుం బాపురము నని
భూమీవరసుతుండు గడచి పో నతం డనియెన్. 23

ఆ. ఈ సుబుద్ధిమాట లెంతలే యని పోయె
దీసు బుద్ధి నిడుం జుమీ లతాంగి
నిలు వరాకు మాని తలపోసి చూడుమా
నిలువ రాకు మనుచు నలుగ నేల. 24

గీ. నిన్నుం జూచిన నెటువంటి నెలంత కైన
మనసు గరంగక యుండునా మనుజనాథ
యల్లచిత్రాంగి తల్లి నా కనియె దకట
వారకాంతల కెంతైన వావి గలదె. 25

క. ఏకాంత నైనం బురుషుం
డేకాంతమునందుం జేరె నేనియు నతనిం
లోకాపవాద మంటదె
చీకాకుగ ధైర్య మెడలం జేయుండ మరుండున్. 26

క. వేగ నరేంద్రుండు రాకే
బాగా యిటు చనంగ వాండిపలుమొన సోంకం
భోగంబున నిను మెదువదె
భోగిని మైనవుడు చేరం బోరాదు సుమీ. 27

ఆ. ఉగ్రశాసనుండు నిగ్రహింపక రాజు
తనయుం డనుచుం దప్పు తాళి వీండుడు

తండ్రి సేయునాజ్ఞ తాళెద నంటివా
నింద నిజము గాఁగ నిలుచు నీకు. 28

గీ. చదువుకొంటివి నీతిశాస్త్రంబు లెల్ల
నీ వెఱుంగనిమేరలు లేవు జగతి
నైనఁ దెలిపితి నీమున నయ్య యింక
ధాత వ్రాసినవ్రాఁతకుఁ దప్పు గలదె. 29

క. ఈ రాసుతుసమ్ముఖమునఁ
జేరి యెవరు బుద్ధిమతులు చెప్పెడివారల్
లేరైరె రాయని పెద్దలు
దూరుదు రటు గాన నళుకుతో ననవలసెన్. 30

క. నావలనఁ గొదువ లే దిఁక
దేవరకును విన్నవించితిని మీఁది కృత్యం
బీవిధముఁ దెలుపకున్న ధ
రావరసుత మీ రెఱుంగరా సర్వజ్ఞుల్. 31

క. అనిన నగి యెందుఁ గలదే
మన నెఱుఁగనికలయు నొడలు మఱచినసినముఁ
కని దేలా మనసునకుఁ
మననే తార్కాణ మని కుమారుఁడు వేగన్. 32

క. వల దన్న మాన కరిగెఁ
జలమునఁ దనపాలివిధి వెనఁ గొనిపోవఁ
దొలుజన్మంబునఁ జేసిన
కొలయును బుణ్యంబు కట్టి కుడువక యున్నే. 33

క. చనుచో వాకిటిపెద్దలు
గని దిగ్గున లేచి రాజుగా రిట లేరే

యని కొదుకుచు నన లేకుం
డిన నే మాయె నని మందటిలఁ బల్కె తగఁ. 34

సీ. సికపువ్వుటుత్తుఁదావికి వెంటఁ బడు తేంట్ల
ఝంకృతి మాగధ స్తవము గాఁగ
గడిఁది రాయకుమార గండపెండేరంపు
రవళి కంచుకిలోక రవము గాఁగ
తల చుట్టి వచ్చుదృగ్ధాళధళ్యప్రభ
లిరువంక వేయుచామరలు గాఁగ
నలుదెస ల్మిఱుమిట్లు గొలుపు దేహచ్ఛాయ
తలఁగఁ ద్రోయఁగ రానిబలము గాఁగ

గీ. రాజసంబునఁ గక్ష్యాంతరములు గడచి
యరిగె నపుడు జగన్మోహనాంగవిజిత
రాజరాజకుమారసారంగధరుఁడు
రాజరాజకుమారసారంగధరుఁడు. 35

గీ. అంత నొకకాంత యరుదెంచి యతనిఁ గాంచి
నరగఁ జని యమ్మ సారంగధరుఁడు వచ్చు
చున్నవాఁ డని దెలుప నయ్యుత్పలాక్షి
కోర్కె లీడేఱె నని మెచ్చుకొనుచు నపుడు. 36

ఉ. కంతుఁడో శాక యారజనికాంతుఁడో లేక జయంతుఁడో
యితం, డెంతవిలాస మెంతకళ యెంతయొయార మటంచు
విస్మయా, క్రాంతమనంబుతో సపులక స్తని యై కనుఱెప్ప
వేయక, కాంత మహాభిలాషఁ దటకాపడి చూచెఁ
గుమారశేఖరుఁ. 37

చ. ఉరుకుచ డెంద మెంతమృదువో మఱి తియ్యనితుంటవింటనే
విరవిరఁ బోవునారిఁ గొని పెన్నఱిగొజ్జఁగతూపుచేత న
చ్చెరువుగఁ బొంచి కంటికి దిసింపనివాఁ డవు డేసి యార్చెఁ
బో, సురసుర స్రుక్క మెత్త నగుచోటన గుద్దలి వాఁడి
యౌనాఁ గదా. 38

క. ఇంతంత గానితమి న
కాంతామణి యట్టు లతని గనుఁగొని మణిపీ
ఠాంతరము డిగ్గి యతఁడ
ల్లంతట రా హర్షమగ్న యై తనలోనన్. 39

క. సారంగనయన తనమన
సారంగను గౌఁగిలించి యులరఁగ నపు డా
సారంగధరునిఁ గూర్చఁడె
సారంగధరుం డటంచు సారెం గలఁగున్. 40

ఆ. ఔర వీనిమోహనాకార రేఖ వే
మాఱు మారు హరికుమారు మాఱు
వెల్లదమ్మితొగల వీనికన్దోయితీ
రేవు మావు బావు రేవు మావు. 41

సీ. చక్కఁగా సోగ యై ముక్కు కోటేరు పె
ట్టినరీతి సంపెంగమొక్క దగడ
లచ్చియున్నకుఁ దమ్ములకును వాదులు పెట్టి
కళకళ నగుమోము కళల నీన
కండము ల్దిరిగి బల్గొండలు దాపించి
నటువలె నిగుబుజా లతికయిల్లఁ

గట్టిఁ దీసినలీలఁ గనుపట్టునెమ్మేని
మిసమిస లొల్కెడు మిఱుమిట్లు గొనఁగ

గీ. వడుగులబెడంగు వంచల నాన గొల్పఁ
జెలఁగి యమ్మక్క యొక్క యొచ్చెమ్ము లేక
నిలువునీరునఁ బండిన ట్లలరినాఁడు
వేయుఁ గన్నులు వలయుఁ బో వీనిఁ జూడ. 42

ఉ. తీరుగ మల్చివేసినగతిన్ దొడ లున్నవి యొమ్ములోనివి
స్తారము చెప్పరాదు బలుదట్టు వదల్పును బాలు గాఱు
నా, రార మొగమ్ముచక్కఁదన మన్నియ యుండఁగ నిమ్ము
వీని యొయ్యార మెలత సేయు వహవా యనుచున్ దల
యూఁచు సారెకున్. 43

క. ఇవ్విధమున నే నీతని
జవ్వన మిపు డపహరింతు నరగ నని మనం
బువ్విళ్లూరఁగ వెనుకన్
బువ్విలుదొర కలువతూపు మొన దీడంగన్. 44

ఉ. చక్కనివారిలో మిగులఁ జక్కనివాఁ డిటువంటివాని నే
నెక్కడఁ జూచి కాన జగతీశ్వర చిత్తరువందు వ్రాయ రా
దిక్కమనీయరూప మొకయింతయుభాగ్యముగాదెయొచ్చెము
ల్దక్కనకూర్మి నా కితఁడు దక్కినఁ దక్కినమాట లేటికిన్. 45

చ. వలపు దువాళి సేయఁ బికవాణి కదంబపుఁగమ్మవాసనల్
కులుకుఁ బయోధరంపుమెఱుఁగుల్ హృదయంబున నాటు
నంబకం, బులబెడిదంపువాఁడితనమ్మున్ గనిపింపఁగ జాఱు
పైఁటతో, సొలపుఁ బిసాళి వాలుఁదెలిచూపులతో దమ
కంబుతోడుతన్. 46

సీ. రూకంత గాని లే దే కైవడి సమంబు
వచ్చు బంగారు మైహెచ్చుజిగికి
గోరంత గాని లే దేరీతిఁ బ్రతి వచ్చు
యావరక్తిమ మించు మోవిరుచికి
నిసుమంత గాని లే దెటువలె నెన వచ్చు
సైకతంబు విశాలజఘనమునకుఁ
గంటిలోఁ బడినంత గాని లే దెటు లీడు
వచ్చు కాటుక కప్పువాల్కురులకు
గీ. ననుచు నఖిలాంగశృంగార మభినుతించు
గతిఁ దులాకోటి మణికోటి కాంచిదామ
కింకిణీగణ కంకణాకీర్ణ కలిత
లారవమ్ములు గులుక నొయ్యార మొలుక. 47
గీ. ఇంద్రనందనుఁ గాంచి మోహించి వచ్చు
నుర్వశి తెఱంగు దోఁప నయ్యుర్వసితప
మోదకచ పాకశాసని యొఱపు నెరపు
నక్కుమారునిఁ గని చేర నరుగుదేర. 48
గీ. అపుడు మంజీరకలకలం బాలకించి
వలదు వల దన్న గతి దోఁపఁ బలికి పెనఁగు
నంచగమిఁ గాళ్ళఁ ద్రోచి యేతెంచె శకున
మడ్డగించినపని సేయ నగునె యొందు. 49
క. తనుఁ గన్నవారి నామడఁ
ఁను మన్నది తేటపడఁగఁ గడువేడుకతోఁ
బినతల్లికి నెదురుగ వే
చని యపు డిం పెనయ వినయసంభ్రమపరుఁ డై. 50

ఆ. రాజు లేనివేళ రాఁ జెల్ల దిందు నా
వలనఁ దప్పు గలదు లలన నైఁపు
మనుచు మనుచు వేఁడుకొనురీతి మ్రొక్కు సా
రంగధరున కనుఁ గురంగనయన. 51

క. వసుధేశుఁడు నీవును నా
క్కసమం బని మదిఁ దలంపఁగా నాకు నసూ
యనమాంబకుండ వయ్యాన్
బొసఁగున తొడిఁబడఁ బ్రాణానుమున్ ఘటియింపన్. 52

గీ. అని సుశీలయుబలె నా గయాళిజంత
చేయి చూపి ముందఱగ విచ్చేయు మనుచు
నయ్యనఘుఁ దోడుకొని యేఁగె నతివినయము
ధూర్తలక్షణ మని మదిఁ దోఁప నపుడు. 53

క. గంబూర గులికి యనురా
గం బూర మనంబు చల్లఁగాఁ బన్నీటన్
బింబోష్ఠి యతనిపాదా
బ్జంబులు గడిగించెఁ గూర్మి సకియలచేతన్. 54

చ. జనవరసూనుఁ డందులకుఁ జాలఁ బ్రియంబు వొలంక నన్నిలం
తను గని నీ కుమారుఁడఁ గదా యిటు తక్కిన వారికి న్వలెన్
జననిరొ నాకు నింతయుపచారము సేయఁగ నేటి కమ్మ నేఁ
డనవుడు నాకు మారుఁడవె యాటను జేయుదు నంచు నేర్పునన్.

క. ఏర్చినబలుమానికములు
నేర్చినయొక జాళువాపసిఁడిగద్దియపైఁ

కూర్చుండఁబెట్టి వినయము
కూర్చి నృపాలసుతుఁ గూర్చి కూర్మి పొసంగన్. 56

గీ. తలిరుఁగెమ్మోవిఁ జిఱునవ్వు మొలక లెత్త
నలరుకమ్మనివాసనల్ గులకరింపఁ
గెలనఁ దియ్యని తేనెలు చిలుకుచుండఁ
గలికిలతకూన యాకొమ్మ పలికె నపుడు. 57

ఉ. నీసుగుణత్వమున్ జెలువు నేర్పును నెచ్చెలులెల్లఁ జెప్పఁగా
వీనరవోనిమోహమున వీనులవిందుగ విందు నవ్వరే
ఖానుమకాండ నేఁడు పొడగంటిని గన్నులపండువయ్యె నేఁ
జేసినభాగ్య మెవ్వరును జేయ రయారె ఫలించెఁ గోరికల్. 58

ఉ. చందురునిన్ జయంతుని వసంతునిఁ గంతుని నాదిగా జనుల్
కొందఱు మోహనాంగు లనుకో విని పోవుటెకాక చూడ లే
దెందును వారిరూప మదియెట్టిదయో యిదె నిన్నుఁగంటి నా
నందము గాఁగ నేఁడు సుదినంబుగ నావదనంబు రంజిలెన్. 59

ఉ. తొల్లి మనంబులోఁ గలుగుతుందుదు కెల్లను బాసెఁ గామినీ
హల్లకబాణ మెంతవని కైన నిధానము నీవు గల్గ నే
నల్లవిభుండు రాఁ డని మహాపరితాపము నొంది యేల చిం
తిల్లఁగ వెన్నఁ బెట్టుకొని నేతికి నేటికి నంగలార్పఁగన్. 60

క. ననుఁ జూడరాఁ డదేమో
యని నిను దూరికొనుచుండు ననయము నాపై
నెనరు గలందుకు గుఱుతిదె
కనిపించెను మనము వేడుకలు గనఁ గల్గెన్. 61

ఉ. నాయుపరంజిమేడ రొయికనాఁడును జూడవుగా యగోచరం
బా యురుమంజిముత్తియపుటన్నవసోరణగండ్లయంద మా

చాయల కెంపుటొవరుల చందము నా చలువ ల్దొలంకు రే
రాయల రా యరంగులనరాగము నామణికుడ్యభాగముల్.

ఉ. అందు వినోదమార్గములు నందు విశేషము లందు హర్మ్య
లిం, పొందఁగఁ జూచి మానికపు టొవరిలో సొగసు ల్న
టింపఁగా, గందము వక్కలాకులును గైకొని వేడ్క నొ
కింతసేపు నీ, వందుల విశ్రమించి చనుమా చనుమాన
ముతోడ నావుడున్. 63

చ. వెడనగ వంకురింపఁ బృథివీవరసూనుఁడు వల్కె నవ్వా డ
వ్వడఁతుకతోడ నా కివుడు ప్రాణపదం బగుపావురంబు పైఁ
గడుఁ బొడవేఁగి పెంటిఁ బొడగానక యిచ్చట వ్రాలె దానివెం
బడిఁ బడి రాజు లేనియెడ మాపినతల్లివి నీవు గావునన్.

చ. రవి శశి రశ్మికిఁ జొరఁగరాని భయానక మైన నీమణీ
భవనము వచ్చి సొచ్చి పదపంకజము ల్గని మ్రొక్కఁగంటి నీ
దవుకరుణావిశేషమున నన్నియు నున్నవి యేటి కమ్మ పా
రువము నొసంగు పోయెద సరోరుహలోచన యన్న
నవ్వుచున్. 65

క. పోయెదు గా కివు డే మని
యాయనచెయివట్టి వట్టియాసల నవు డా
గాయకపుజంత చెంతం
బాయకఁ దోడుకొని మేడపయికిం జనియెన్. 66

ఉ. పాయని మోహతాపమున భామిని యుండఁగ నందు
మీఁద నేఁ, డీయెడ హాని వచ్చు నని యెంచక నూరక
పిట్టరేఁపుచే, నీయన కన్నుఁ గాన కివు డిచ్చట వచ్చెను

యమ్మచెల్ల యే, మో యిది కారణం బనుచు నూహలు
సేయుచుఁ బ్రోడచేడియల్. 67

ఆ. తత్తఱింపఁ దొణఁగి యిత్తఱి నిది యేమొ
నూటి గాదు తలఁపఁ బాటి గాదు
తగదు మాను మన్నఁ బగవార మగుదు మి
క్కటికిమనము పులినకటికి మనము. 68

క. అటు గనుక నీమొ చెప్పిన
యటువలె నియ్యకొని లియ్య మై యుండంగా
నటుమీఁద దైవ గతి యని
యటు నిటు నడయాడుచుండి రా చెలు లంతన్. 69

సీ. నిశ్రేణి శోణమణిశ్రేణి కాంతులఁ
చరణాబ్జరాగంబు శిరము దన్న
జాతరూప కవాట జాత రూప స్ఫూర్తి
నంగవల్లీచ్ఛాయ యవలఁ ద్రోయ
జాల మౌక్తిక వజ్ర జాల మంజుద్యుతిఁ
గనుదోయి జిగి నౌరగంటఁ జూడ
నస్తంభ నీలమయ స్తంభ రుచితోడ
నెఱికొప్పుఁగప్పుడా లొరసికొనఁగ

గీ. నవ్విలాసిని యతిమనోహరము లైన
చవికె లరఁగులు పాకలు చప్పరములు
నాది యైన విశేషమ్ము లన్నియతని
కచ్చరించుచు మేడపై కేఁగునపుడు. 70

గీ. చంద్రకాంత వితర్దికా సాంద్ర కాంతి
యింద్రనీల మయస్తంభ రుంద్రదీప్తి

రెండుఁ బెనఁగొని యురు దొనరించె మదికి
గంగ యమునయుఁ గూడినభంగి మెఱసి. 71

ఉ. నాయక మైనకెంపుగమి నాటినచోటులు సాంధ్యరాగముల్
జేయఁగ నింద్రనీలములచెక్కడపుంబనిచక్కి యంధకా
రాయితమై వెలుంగ మగరా లమరించినపట్లు వెన్నెలల్
గాయఁగ మువ్వెలుంగులకుఁ గందువయో యన మించె
నందులన్. 72

చ. పరిమళపేటు లారజపుఁబల్కులచిల్కలుఁ బారువంపుఁ బం
జరములుఁ దూఁగుటుయ్యెలలుఁ జప్పరమంచము లించు తా
విపూ, సరము లు ధూపవాసనలసంభ్రమముల్ గల కేళి
రత్నము, దిరములు నక్కుమారుని మణిమయవేదిక నిల్పి
చెంగటన్. 73

ఉ. ఏకడఁ జూచినన్ రతుల కేఁకట తీరఁగ వ్రాసినట్టి కో
కోకకళారహస్యములు గోవ్యము లౌచపుసీతిబంధముల్
నాకపురీ విలాస కలనా గణికామణి కాముకాది నా
నాకృతుల్ విచిత్రగతు లచ్చట నచ్చపలాక్షి చూపుచున్.

ఉ. ఈ విటు లెస్స చూచితె మహీ న్నిజజాణవు వల్లవీకుచే
ష్టావిరతానురాగయుతుఁ డై తగ నెయ్యపుటాలమందలో
నావగ లెల్ల నక్కలికి యారసి గైకొని యున్కి నో వయో
హావకళాభిరామ జలజాంబక కేళివినోదవైఖరిన్. 75

క. ఒకఁ డూరు పూనఁ జెలి యం
దుకె జం కెనయంగఁ జూడఁ దా మఱి కటిసీ
మకుఁ బెనఁగుడు 'గ్రామో నా
స్తి కుత స్సీమా' యటంట సిద్ధం బయ్యెన్. 76

క. అనుచు విటీవిటసంఘము
కనఁబడ గోపాలుఁ జూపి కడు నేర్పుగ నా
డిన సరసవాక్యములు విని
వినములు చేసికొనఁ దెలియ వినుమని పల్కెన్. 77

ఉ. అల్లన గాధిరాజసుతుఁ డర్మిలి మేనక ము ద్దొనర్ప రా
గిల్లి కుచంబు లాన గమకించుట గంటివె రాకుమార యా
నల్ల నగాధిరాజసుతుఁ డర్మిలి మేనక ము ద్దొనర్ప రా
గిల్లి కుచంబు లాన గమకించుట బాల్యము గాదె మానినీ.

మ. వలునొక్కుల్ని గుడన్ గళ ల్వెలయఁగాఁ బైపైఁ జెమర్పన్
సము, తక్కలికల్ పెంపు దగం బెనంగి యలసత్వం బొప్ప
నం దీక విం, తలు గా నుండుటఁ గంటివా రతివినోదప్రౌఢి
రాచూలి యాఁ, దలిగుంబోఁడిరో కంటి వా రతివినోద
ప్రౌఢిజె ల్లాఁ గదా. 79

ఉ. నిక్కఁగఁ జూడు చిత్ర మిది నెమ్మది వేడుక నోలలాడు న
మ్మక్కలగుట్టు బట్టబయ లై గనిపింపఁగ శౌరి పొన్నపై
నెక్కి రమించు చుక్క యవునేమగువా యిది చిత్రమాట తా
నిక్కము కృష్ణలీల గద నీ విపు డెన్నినమార్గ మంతయున్.

క. అని యిటు లతఁ డాకామిని
యనువాక్యము లెల్ల వేఱె యర్థముగా నే
ర్పున విఱిచి మాట లాడిన
మన నేమియు విఱుగ కపుడు మదవతి కణఁకన్. 81

క. పసిఁడికదంబము మంజుల
వసనకదంబము ననర్ఘ వరమణిభూషా

విసరంబులు విరినెత్తా
విసరంబులు దిగిచి వలపు వెలి విసరంగన్. 82

క. ఓయి నెఱజాణ తలకొనఁ
జేయుము విరు లివె జవాది చెయిఁ బట్టుము వా
లాయము మెడఁ జేర్పు కలవము
కో యని యింగాని మరుఁడు కో యని యార్చెన్. 83

గీ. మంచిమే లైన దిదిగోఁ గొ మ్మంచుఁ గప్పు
రంబు సగపాలు నించి వీడెం బొసంగి
పూనుమీ మెయి భోగంబు భూషణంబు
లెసఁగ నీ వని యాడఁగ యొసఁగ రాఁగ. 84

మ. అవి చే నంటి చెనంటిఁ జూచి యతఁ డిట్లన్ దల్లిదండ్రుల్
మనల్, బు విరాజిల్లఁగఁ గూడఁ బెట్టినధనంబుల్ లోకమం
దున్ గోమా, కృపిగా కెవ్వరి నమ్మ కావలయు వేళన్ వచ్చి
కొంపోను నేఁ, డివి నీపెట్టియ నాదుదాఁపురముగా నిం
దుండ ని మ్మన్నియున్. 85

క. అని ప్రియము గడల్కొనఁ బ
ల్కిన నంతయు హావభావలీలాగతులన్
దనచతురోక్తులచే నా
యన మది మేకొలుప లేక వ్యాకులమతి యై. 86

ఉ. ఆతరళాక్షి డెందమున నారట మొందుచు నేమి సేయుదున్
రాతికిఁ దోడు వోయినది రానుతుఁ డెందము మెత్తగాదు దా
దాతికి వచ్చి యుండ నిఁకఁ దాళిమి చెల్లునె మారుఁ డంటినా
ఘాతకుఁ డోర్వ రాదు సముఖంబున నేటికి రాయబారముల్.

మ. అని యూహించుచు లజ్జఁ బో విడిచి యేకాంతంబుగా నద్దె
న, ల్లనుచుఁ బైఁట దొలంగ నీవి వదలఁ గామాంధకారం
బు నె, మ్మనముఁ గప్పినఁ గన్ను గాన కపు డామత్తేభ
గంభీరగా, మిని యత్యంతనిరంకుశోద్ధతిని బల్మిఁ బట్టఁగాఁ
జూచినఁ. 88

క. గడగడ పాపభయంబున
వడఁకుచు నిది కోటిగొడవ వచ్చె నటంచుఁ
పడి లేచి యతఁడు తల్లీ
తడ వాయెను వచ్చి పోయెదను నే ననుచుఁ. 89

క. ని న్నిదః రెదు రే నూడఁగ
నిన్నాళ్ళకు సెలవు గాఁగ నిట వచ్చితి విం
క న్నీవు తిరిగి పోయెద
వన్నఁ నేఁ బోవ నిత్తునా నవమదనా. 90

మ. అతిమోహంబున నించుతల్లి నిట నీ కాసించియున్నా ననా
రతసౌఖ్యోన్నతిఁ జెందఁ గోరి సుకుమారా రాసుతా యా
త్మజా, కృతి న న్వేడుకఁ దేల్పుమీ తలఁపఁగా నేనీశికో
రాక్షి న, మ్మతి సారంగధరుండ వయ్యు నలయింపఁ జెల్లునే
నావుడుఁ. 91

మ. అతిమోహంబున నించుతల్లి నిట నీ కాసించి యున్నాననా
రతసౌఖ్యోన్నతిఁ జెందఁ గోరి సుకుమారా రా సుతా యా
త్మజా, కృతి నన్ వేడుకఁ దేల్పు మంటివి ధరిత్రిఁ సత్య
వాణీ సర,స్వతి యనావాక్య ము దేల తప్పు నిజమే వాక్రుచ్చి
నా వియ్యెడఁ. 92

మ. అని పోఁ గుచ్చెలు పీడ లేసదుము జవ్వాదిన్ జగన్మోహన
స్తనగుచ్ఛంబులమీఁద హారములు నృత్యం బాడ లోఁ
దాల్మి యూ, డనిబాడన్ బులకాంకురంబు లొనఁగూడం
గట్టివాయింతి వే, చని యవ్వాకిటి కడ్డమై నిలిచి కాం
తున్ బట్టఁగాఁ బోయినన్. 93

ఉ. అంటకుమీ లతాంగి నను నంటిన నేమి మనోహరాంగ నే
నంటు పడంగ లే దనుచు నంటెదఁ గాని యు టంట గాదు న
న్నంటఁగఁ జెల్లునే జనకు నంటినపిమ్మట నంటి వైన నీ
యంటున నంటు గామి నెటు లంటును గెంటక మేనఁ బ్రాణ
ముల్. 94

క. మే లాఱడి పెట్టంగా
మేలా నిలు పోవ శేఁ జుమీ చల మేలా
మేలావరసుత తాముస
మేలా రమియింపు మనుచు మీఁదఁ బడినన్. 95

గీ. హా మహాదేవ యని చెవు లంటి కేల
వడిఁ గడకుఁ బోవ నవ్వు దవ్వనిత రణిత
మణిగణోజ్జ్వలకంకణక్వణన మొలయఁ
బట్టుదుప్పటి చేఁ జుట్టి పట్టుకొనియె. 96

క. పట్టి చలపట్టి యూ రా
పట్టిని గూర్చుండఁ బెట్టి పకపక నగి యూ
కట్టిఁడి యుగుమురునకు ననుఁ
గట్టిడి యొప్పించి యొందుఁ గదలెద వింకన్. 97

సీ. చూపుకన్నెతీకంబు వావ మే నది మెచ్చి
గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చికొనఁగ వలదె

చెవులలో నమృతంబుఁ జిలుక నో రది మెచ్చి
తీయవాతెఱ విందు చేయవలదె
బుగబుగ వాసనల్ నిగుడంగఁ గమ్మావి
యది మెచ్చి మోము ముద్దాడ వలదె
యుల్లంబుఁ గలఁపఁగా నొయ్యార మది మెచ్చి
పొసఁగ దానికి నీవి యొసఁగ వలదె

గీ. రమ్ము సారంగధర వేగిరమ్ము మాని
కలరవమ్ముల నణకించుగళరవమ్ము
నాదు మొలనూలి గంటల నాదు వినక
చంట నీయుర మానక చంట దగునె. 98

మ. అనినం గాలినశూలము ల్చెవులలో నంటించినట్లైన నా
నినపెందిమ్మున సొమ్మసిల్లి మగుడన్ వే తేరి యమ్మంత్రినం
దనువాక్యమ్ములు నిక్క మయ్యె నని విన్నంబోయి కన్నీళ్లుగా
ఱ నునుంజెక్కుల వాతెఱం దడుపుచున్ రాచూలి లో
జాలిగన్. 99

గీ. పులుకు పులుకునఁ జూచి యక్కలికితోడఁ
బలుకుపలుకున దైన్యంబు దొలఁకఁ బలికె
ననుఁ బెనువ నోపుకినతల్లి వనుచు నమ్మి
చెల్లఁబో యిటు వచ్చిన దెల్లఁ గలిగె. 100

చ. మదిఁ దలఁపన్ వినం దగనిమాటలు నోరెటు లాడెఁ జె
ప్పఁగా, నెదిరి మనంబులోఁ దెఱుఁగ కేమిటి కీవలవంతఁ
దల్లడిం, చైదు మది వావిఁ బో విడిచి చెల్ల రె తల్లియ దైవ
మంచుఁ గో, విదు లన వింటు నాకు వినవే పరభామలు
దోడఁబుట్టువుల్. 101

మ. వల దమ్మా యిటువంటి కానివని యోవామాక్షి యీ వెఱ్ఱి
బు, ద్ధులు నీ కేల ఘటిల్లె నమ్మ తెగువన్ దుర్భావ లిట్లాడి
యీ, కొల నా కేటికిఁ గట్ట దమ్మ మఱి లోకుల్ విన్న నే
మందు ర, మ్మ లఘుత్వంబుగఁ జూతురమ్మ తగ దమ్మా ధర్మ
మూహింపుమా. 102

క. తమతల్లి పురంధ్రీ జా
త మతల్లి గదా దదీయ తనుజుఁడ నఁట హా
రమణీ యోతఱి నైనను
రమణీయ తరగుణంబు రా నేర్చునొకో. 103

గీ. ఈతలఁపు నుజ్జగింపు భూమీశునాన
యింకఁ బదివేలు నేల నా హృదయ శుద్ధి
యెఱు లెఱుంగరు మదనారి యొకఁడె గాక
యనుచుఁ దర్జనిఁ జూపి యయ్యనఘుఁ డనిన. 104

శా. ఆనీలాలక లేఁతన వ్వొలయ నిట్లన్ గ్రమ్మఱన్ నిన్ జగం
బౌ నౌ మే లన నీవ తెల్పుకొన నేలా నీగుణంబుల్ సతీ
నూనగ్రామణి వాడు నీహృదయ మిచ్చోఁ గంటి నేదేవతం
గా నే నిపనఁతల్లిఁ గాను విభుభోగస్త్రీని భావింపఁగన్. 105

క. భావజుని బారిఁ బడుచో
వావిఁ దలఁప నేల ధర్మవర్తన మేలా
నీ వింత యేల పెనఁగెదు
నే విడ నాకన్ను లాన నినుఁ గూడ కిఁకన్. 106

గీ. తక్కునుడువులు నుడువుము పెక్కు లేల
యొకగడియమాత్ర మిటు గూడి యున్నఁ జాలు

ననుచుఁ గదియంగఁ దలుపు మూయంగఁ దివురు
నాకలికితోడ ధీరత నాతఁ డనియె. 107

చ. వడి నరపాలుభోగసతి వావులు నాకుఁ బ నేమి యంటివం
గడమున కెల్ల సా ద్దనిసఁ గా దటు నే వలచిన్న నాఁడ వే
ర్పడితి న టన్నఁ బోవున స్వభావము తల్లివి నాకు నేక్రియం
బడఁతుక నీవు నాపి చెడ నుందు మహిం గల దమ్మ
యెందులన్. 108

క. వల దిటువలెఁ గక్కుఱితి
పలుకులు పలుకంగ నింత పదరం దగునే
తలపోసి చూడు లెస్సఁగ
నెలఁతా రత్నాంగి యొకటి నీ వాక్కుటియే. 109

క. కాయములుఁ గోమిరె తిమిరపుఁ
బ్రాయములుఁ దలంప నస్థిరంబులు వీనిన్
స్థాయిగ నమ్మి యకృత్యము
నేయఁగఁ బూనెదవు మీఁది సిలుఁ గెఱుఁగవుగా. 110

ఆ. ఇవుడు ధైర్య మూని యిసుమంత పువ్వకో
దండధరునిబాధ తాళ లేవు
పాప మెంచి మీఁదఁ బటుగార్లఁ బట్టించు
దండధరునిబాధ తాళఁ గలవె. 111

మ. ఖరభానుప్రియసూనుఁ డిప్పుడు నినుం గాఁచునే కా విభుం
డఱచేలోపలిసిమ్మపంటివలె నత్యాసక్తి మన్నింప సౌ
ఖ్యరసైకస్థితి నుండి కావరమునన్ గన్గాన కాపత్పరం
పర రాఁ ద్రుళ్లెద వేలదో విధిఁ దరింపన్ నీతరంబే మహిన్.

చ. అనవుడు నవ్వి శాలతరళాక్షి కటాక్షములందు నంకురిం
చినకినుకన్ బటాబటులు సేయక నవ్వుమునుంగు వైచి యి
ట్లను నతనిం గనుంగొని యనంగునిశాము వెలుంగుసానఁ దీ
రినకఱవాఁడితూపుఁగిక్కురించిన యోర మిటారి చూపునన్.

ఉ. ఎన్నఁడు నేర్చినాఁడవుర యీ మటుమాయపుమాట లీవు నా
కిన్ని దలంప నేమిటికి నిప్పుడు దోసము పెద్ద చేసి యా
దున్నవయాళి కానిఁ గడు దొడ్డఁగఁ జెప్పి భయంబు నూపి చ
క్క న్నను ముద్దు వెట్టి యిఱుకంగఁ దలంచెదు మాను
మావగల్. 114

గీ. నినుఁ గలయుభర్త కోపగాఁ డనఁగ నేల
కోల బుజమున నిడి తున్నఁ దోలువాఁడు
అవ్వ యన నేల గా నౌనౌ రడ్డి యౌనౌ
నాఁటి కిపు డేమి రారాదె నేఁటి కలఁప. 115

క. ఇక్కల్ల దెలిసి విభుఁ డిం
కొక్కప్పుడు నేయుచేఁత కొప్పితిఁ బని లే
దెక్కడితగ వెక్కడికోల
యెక్కడివా వేల కొమ్మ లెవ్వరి సొమ్ముల్. 116

గీ. వలచి పట్టినఁ దాలిమి వదల కిప్పు
డెన్ని చెప్పెదు తగవు లీ వేకతమున
మొనసి యూరకె రతిరంగమునకు రాని
సుద్దు లివి యేల చాలింపు సుగుణి వాదు. 117

క. వలవదుగా రతి మరునకు
వలవదు గా రంభ యక్షవరసూనునకున్

వలవ దురాశలఁ బెట్టఁగ
వలవదు రా వట్టిజోలి వార్తలు విడుమీ. 118

సీ. దారువనస్త్రీలఁ దగిలెఁ గాని యదేమి
నీవలె ముక్కంటి నేరఁ డయ్యె
గారాబుఁగూఁతునే గవిసెఁ గాని యదేమి
నీవలెఁ బరమేష్ఠి నేరఁ డయ్యె
నలయహల్యాకాంత నంటెఁ గాని యదేమి
నీవలె జంభారి నేరఁ డయ్యె
గురునియిల్లాలితోఁ గూడెఁ గాని యదేమి
నీవలె నుడురాజు నేరఁ డయ్యె
గీ. వారికంటెను హెచ్చైనవాఁడవౌర
నీకుఁ గలబుద్ధి వారికి లేకపోయె
నీవు నాఁటికి లేక పోయితివి గాక
చేరి వారలరోజులు చెఱుప లేవె. 119

ఉ. నావుడు నిట్లనున్ సుజననాయకుఁ డీ వెడమాట లేల త
ల్లీ వినవమ్మ యీజగము లెల్ల సృజింప భరింప నోంపఁ జా
ల్దేవత లెట్లు వర్తిలిన తెన్నవుఁ గాకివి చెల్ల వేరికిన్
నీ విభుఁ డెన్నరంభ రతి నీవలెఁ బుత్త్రిలఁ బల్కఁ బట్టిరే.

క. మన నేరవు పతిమాతి గాఁ
గన నేరవు సుదతి తగవు గాదన్న నహో
యన నేర వెంత సెప్పిన
విన నేరవు చాలుఁ జాలు విడు పోవలయున్. 121

క. అని పల్కునతని తాల్మికి
మనమున నెఱి వెఱిగి చాల మఱియును గలఁ బో

సినవెనుక నుట్లకడఁ జూ
చినగతి నను నతివ యూన చెడ్డది గాదే. 122

క. ఆ వైనఁ గరఁగు నే నివు
డీ యాడినమాటలకు నొకింతఁ గరఁగ వే
మోయి యిది నీకు మంచిదొ
కో యాఁడుది యునురు మన్నఁ గొఱ గాఁదు సుమీ. 123

చ. కలికి పిసాళి వాలుఁ దెలిగన్నులపై నిడనేల కెంపు నా
పలుచని మోవి కెంజివురుపై నిడరా నెఱజాణ నాయెదః
నిలువఁగ నేల గోళ్లు బలునిబ్బర పబ్బుర పుబ్బు గబ్బి గు
బ్బలపయి నిల్పరా సుగుణ పైపయి రేఁపకు కోపతాపముల్.

ఉ. వే దన మించునీవిరహవేదన తాళఁగఁ జాలఁ గంతునిః
సా దన రాదుగా తనదుసాదన చూపఁ దొడంగె గాడ్పుదా
నీఁ దన వచ్చునే మొదల నీ దనలాకృతి వేఁడి నూపుచుః
జో దనఁ జెల్లునా కడకుఁ జో దనయుంబు శుకంబు ప్రేలుచున్.

సీ. లతకూన యని తగు ల్మతిఁ దలంపఁడు గదా
వేఁడితావులఁ జల్లి వేఁచుఁ గాని
జలజగంధి యటంచు సంభ్రమింపఁడు గదా
చుఱుకుసోఁకుల మీఁద నుడియుఁ గాని
చిలుకలకొలికి యం చలమి పైకొనఁడు గా
చిగురుటాకుఁగటారిఁ జిమ్ముఁ గాని
కలువకంటి యటంచు నలరఁ జేయఁడు గదా
యుడుకువెన్నెల గాయఁ దొడఁగుఁ గాని

గీ. మధుఁడు సారంగధరుఁడు మన్మథుఁడు విధుఁడు
వసులపాతర లై వీరు నుసుల నీయ

రెటుల నిటు దాళఁ గల దని యెఱుఁగ వైతి
కట్టకటా నీకు దయ లేదు గా యొకింత. 126

గీ. దిమ్మరి గదా సదాగతి తెలిసి చూడ
మెఱియుఁడు గదా యనంగుఁ డేతటి మఱి మడి
యుఁడు గదా యల్లజైవాతృకుఁడు దలంప
నిట్టిచెడుగులచే బాధ కిట్టు లోర్తు. 127

క. రారావు లేల నేనెదు
రారా ననుఁ జలువ కలువరారా మేడన్
రా రా యని తలిరాకుజి
రా రాయని కేళి నేలరా రాకొమరా. 128

మ. పరిరంభం బొనరింపరా కరుణ నాపై నింపరా యాలకిం
పర యేరా యధరామృతం బొసఁగి నన్ మన్నింపరాయంచు
దై, న్యరవం బుప్పతిల న్నిలంత వలవంతం గుల్కులం
జిల్కుపాం, డర గండ చ్యుత బాష్పధార కొనగోటన్
మీటుచున్ బల్కఁగన్. 129

చ. విని విన నొల్ల కావలికి వేఱ పరాకుగఁ జూచి చూడఁ డే
మన నెటు వచ్చునో యని భయంబున నోరు మెదల్పఁ డ
వ్వ్యధం, బున నది యూడ వేసికొని పోదు నటంచు నుపా
యు మెంచు న, మ్మనుజవరాగ్రగణ్య సుకుమారుఁడు లోభి
యుఁ బోలె నమ్యోడన్. 130

క. ఇట్టట్టు చూచి యాచెలిఁ
బట్టిన వలరాచ గబ్బి బలుభూతంబున్
నెట్టుకొని వీడఁ జేయఁగ
గట్టిగ మాటలవశంబు గా దని వేగన్. 131

గీ. అప్పుడు గురుభామ చిత్రాంగి యలమి బలిమి
నొడిసి పట్టిన పైకోక విడిచి చనియెఁ
దా నవీనశోభానిధి యై నెగడిన
యట్టి సారంగధరుఁ డయ్యె నబ్బురంబు. 132

గీ. సాము సేసినగతి దట్టిచల్లడముల
తో వెడలె స్త్రీకి లోఁగాక దేవుఁ డనఁగ
నీరు పైకొని పచ్చిన నేరికైన
కోక యనుబుద్ధి గల్గునే లోకమునను. 133

క. వేగ పులిచేతఁ దడఁబడి
యేఁగెడుగతి పట్టు లేఁగ నెంతయు మఱి యా
లోఁ గామిని తన కాంతుఁడు
లోఁగామిని వంత జింతిలుచు నిట్టనియెన్. 134

క. ఎటువంటి సుగుణి వయ్యో
యిటువంటిది రసికముద్ర యేఁగెదు పైదు
ప్పటి విడిచి నేర్పు చెలి నేఁ
చుటె మఱి నీయంగ మెల్లఁ జూపితివి గదా. 135

క. ఆరోపింతును నాపై
నేరము విపరీతముగను నీపై రారా
యూరకె యీఁకైన రాజకు
మారక నామాట వినుట మంచిది సుమ్మీ. 136

శా. ఔనా పోయెదవా ననుం గలఁచి యేలా యింక నీతోడ
నెం, తే నేమింపఁగ నాడఁ జిక్కె నిదిగో నీయంగమచ్చం
బు నా, చే నీలోనన గాజు రావలెఁ గదా చెక్కింతు నీ

కీలుకీల్, గానీ యిందుల కేమి తాళు మని కేలఁ బొ
మ్ము తాటించుచున్. 137

క. సారెఁ బగ చాటి పలుకం
గా రిచ్చలు విఱిగి పోవఁ గా ళ్లాడక యా
భూరమణసుతుఁడు సద్గుణ
హారుం డటు నిలిచి యిట్టు లనుఁ బటుబుద్ధిన్. 138

క. తల్లీ నాపై నీకుం
జెల్లుని కోపంబు మదన శిత శర పాళీ
హల్లీసక నిహతి వ్యథఁ
దల్లడపడి పట్టిదూఱు తగవా పూనన్. 139

మ. ఇవు డీ వాడుభయంకరోక్తులకుఁ గా నే లోఁగి దుర్వృత్తిన
ల్పపుసౌఖ్యం బగునీమనోరథము దేర్పం బూనినఁ లోకమం
దవకీర్తిం బడి మీఁదఁ డ్రెళ్లి యమబాధఁ నిక్కముం జెంది
హీ, నవుయోనిం దుదిఁ బుట్టఁగా వలయుఁ గాంతా పెక్కువే
లేం డ్లిలఁ. 140

గీ. అట్లగుటకంటె నీకు వినవమ్మ యొకటి
జగతిలోఁ గీర్తి వెలయఁగాఁ దెగువ మీఱి
నీకు రాజున కింపు నంధిల్లుచేఁత
కియ్యకొని యుండ నటుమీఁద నీశ్వరాజ్ఞ. 141

ఉ. కావక రాజు చిత్తము వకావక లై తెగఁ జూచునట్టు లా
హా విపరీత మైనపలు కాడెద నంటివి మున్ 'వినాశకా
లే విపరీతబుద్ధి' యని లెస్స బయల్పడఁ జెప్పినారె కా
నీవిధి యాడుమీ యనఁగ నీవిధి నాడదు సుమ్ము భామినీ.

క. నీ కపటోక్తులె పట్టి మ
హీకాంతుం డలిగెనేని యీధారుణి య
య్యాకాశవాణి యెఱుఁగరె
నీ కాకోల తోడుతోడనే సిద్ధించున్. 143

గీ. అని పలికి పోయి వచ్చెద ననుచుఁ జక్కఁ
దననగరి కేఁగి యువరాజు తగినరీతి
దొరల భృత్యుల సఖుల నందఱను బనిచి
తుందుడుకు డెందమునఁ జాల నందడింప. 144

సీ. పట్టు వాఱు మటంచుఁ బారావతంబును
వెకలినై నే నేల విడువఁ బోతి
విడువమా యిన్నాళ్లు విడిచిన నది పోయి
యేటికిఁ జిత్రాంగియింట వ్రాలె
వ్రాలిన నది యట్టె పఱదఁ బోని మ్మని
యూరక యేమిటి కుండ నైతిఁ
జనవుమై నుండక పినతల్లి యని పోవఁ
జెడుగుణం బామెకుఁ బొడమ నేల
గీ. పొడమెఁ బో యిది బుద్ధి గా దుడుగు మనిన
మాన కిటువలెఁ జెల్లునే మచ్చరింపఁ
గారణం బన్నిటికి నల్లపారువము క
దా యదెక్కడఁ దాఁపుర మాయెఁ దనకు. 145

క. మాయ నెటు లైన మీఁదట
నాయమబాధలను బడుట యది నిశ్చయమే
మాయ నెటు లైన మీఁదట
నాయమబాధలను బడుట యది తప్పెఁ గదా. 146

గీ. అని ప్రమోదించు నును రను నలతఁ గుందుఁ
గుడిచి కూర్చుండి తన చేసికొనిన నేర
మికి వగచుఁ బాన్పుపై వ్రాలు మిన్ను విఱిగి
పైఁ బడినరీతి నివ్వెరపాటు నొందు. 147

క. మదవతికిఁ గోక చేవడి
నది మొదలుగఁ గుట్టు పాఱి యడలుఁ గుమారుం
డెదలోనఁ జీర చిక్కిన
యది మొదలుగ బిడ్డకుట్టు లను కేర్పడఁగఁ. 148

గీ. అంతఁ జిత్రాంగి మదనబాణాగ్ని వేఁగి
హస్తగత మైనసొమ్ము పో నాడుకొన్న
కరణిఁ బరితాప మంది యేకరణి నైనఁ
జెలుతు సారంగధరు నింక సిద్ధ మనుచు. 149

సీ. పాయని యపకీర్తి ప్రాపించుఁ దన కన్న
పోలిక నల్లనిమైల గట్టి
తల చూపఁ బాసె నందఱిలోనఁ దన కన్న
కై నడి వానెనకట్టు కట్టి
తనుఁ ద్రోయుదురు గదా ఘనకూపమున నిట్టు
లనుభాతి మూలయింటను వసించి
తనదేహ మిటులఁ జిందఱ లౌ ననెడురీతిఁ
గులుకుగుబ్బలు వాఁడిగోళ్ల వ్రచ్చి

గీ. యెంతపాపాత్మురా లని యింక మీఁద
బ్రహ్మ నిజఫాలఫలకాక్షరములు గట్టి
పెట్టునట్టులఁ గస్తూరిపట్టు వెట్టి
పాటపాటలు వోవు విన్ననై సొంపు దఱిఁగి. 150

క. రక్తి గల చెలుంగ యెడ నా
సక్తియు నూక్తియును లేక జాలి విరాళిన్
ముక్తాహార మనోహర
ముక్తాహార యయి క్రోధమున సౌధమునన్. 151

గీ. జంట యిటు లల్గి యుండ నా జంత నచట
సరసిచెంత బిసాగ్రంబు సరసి కొంత
మగని కందిచ్చు కోకి ప్రేమ గని తనదు
దుండియెడం దగు లెంచి యం దుండి యపుడు. 152

ఉ. కేలుం జొక్కాటపుం దలిరు కేశమదాళులు కొనుదీంగె లే
నూలును జన్నుమొగ్గలు గనుం దెలిదమ్ములు మోవి తేనియుం
జా లగునవ్వుం దేటయు భుజాబిసము ల్గని యవ్విలాపసాం
చాలుండు ప్రేమం బద్మిని నిజప్రియం గా మదిలోం దలం
చుచున్. 153

చ. దళ మగుతమ్మిపూంగొలని తావి సెకల్ గదియంగ ముంగలన్
జిలుకలు గోయిలల్ చెవులు చిందఱవందఱ సేయ నూరెలన్
మలయసమీరముల్ వెనుకమర్లున నుల్కి పడం బయింబడన్
గళవళ మంది చుట్టుకొనెం గంతునిమందియటంచు నాత్మలో

ఉ. అక్కట యేమి సేయుదు రయంబున నిప్పుడె పోదు నంటి
నా, మిక్కిలి దూరదేశము సమీపమె మాళవభూమిమం
డలం, బెక్కడ దండకావన మి దెక్కడం జిక్కనిముద్దు
గుమ్మ నా, చక్కెరబొమ్మం జూడ కిట సైంపంగం జాల
వియోగవేదనన్. 155

వ. అని యత్యంతసంతాపంబున నాందోళించుచు. 156

క. రాజిత విభ్రమ లవ కల
నా జిత సుర మానవాంగనన్ జిత్రాంగిన్
తేజవ్వని మదిలో నిడి
రా జవ్వనిలోపలన్ విరాళిం గ్రాఁగెన్. 157

గీ. అట పరావనిభృన్మాళిఘటితపాదుఁ
డైన చక్రేశ్వరుండు సహస్రకరుఁడు
రామవిశిఖాగ్ని తేజఃస్ఫురణ హరింప
వ్రాలె నన వ్రాలెఁ జరమాంబురాశిలోన. 158

మ. తమి మం దేహులతోడఁ బోరి యినుఁ డంతన్ వీఁగి తన్
జేర న,స్తమహీభృన్మణి వెన్క వేసికొని మిత్త్రప్రేమ
రక్తప్రవాహముగాఁ బోరె ననంగఁ జిక్కి యులదైత్యశ్రేణి
కాన్పింపకుం, డ మొగు ల్వాయులు వన్నె నాఁ దనరెఁ బా
డన్ సంజ కెంజీఁకటుల్. 159

ఉ. ద్రోహమె నీతిగాఁ దలఁచి దుర్మదుఁడై కనుఁ గాన కా
త్మప, త్నిహరణం బొనర్చె నని దేవగురుండు శపింపఁగాఁ
జమీ, యాహరిణాంకుఁ డిట్లు తమము రామె సటంచును
జారచోరు లు, త్సాహము మీఱఁగా నవుడు తారకముల్
నెరసెన్ నభంబునన్. 160

గీ. నల్ల ప్రజపై నరగ దండు వెళ్లఁ దలఁచి
రాజు వేయించు వెలిగుడారం బనంగఁ
దోఁచెఁ బాండిమ ప్రాచిఁ దోడ్తోన యందుఁ
గువలయదళమ్ము లప్పుడు గూచి యయ్యో. 161

క. కలువలు కిలకిల నవ్వెన్
దొలిమల నెలఱేటి యువలి తుహినాంశుకరం

బులు గని యువు జేటావలి
గిలిగింత లటంట వానికిఁ సరి దాఁకెన్. 162

సీ. కరము లొయ్యనఁ జాఁచి యిరులనెఱుల్ చక్కఁ
గాఁ దీర్చి తెల్వి నంఘటిలఁ గూర్చి
కడు నయనచకోరికల ముద్దు గావించి
చనుజక్కవల గోళ్ల నెనయు నాని
కళలు రంజిల్లంగఁ దోలునాఁడు తనుఁగూడి
యిటుఁ బొద్దు గ్రుంకునప్పటికి రేపు
వడి వచ్చి విలుఁపొందు నీ కడల నేఁటికిఁ జాలు
నని యేఁగుటను జేసి యవ్విధమునఁ
గీ. దామరల నిక్కువమ్ముగఁ దనకు ముదము
లతిశయిల్లంగ వే వచ్చి యవుడె నిల్చె
దమివిటుఁడు తూర్పుదిక్కు లేఁ గొమిరెవయసు
బిత్తరిముఖంబునను బొట్టు వెట్టినట్లు. 163
గీ. రిక్క లెనయంగ నుదయభూభృత్తటమునఁ
దెలివిఁ బొదల మృగాంకమండలముఁ జూచి
వేగ వి ల్లెత్తి వచ్చనివింటిజోయ
యట విరహిజాలములను వేఁటాడఁ దలఁచె. 164

వ. అప్పు డల్ల హల్లకహితాభిజన జనవల్లభ శల్లజాం డా
యల్ల కోసల దండవ్యామాప మానసుం డగును నిబిడ
రస కుసుమ కిసలయ విసర వీతల చూతలతికా నికాయ
నికాయ్యంబున నిశాకాంత కాంతమణి వేదికా నితాంత
కాంతి లతాంత శయ్యాంతరంబున మేను నేర్చి పరిచార
కుల నందఱం బనిచి యేకాంతంబున నొక్కరుండ

చిత్రాంగీ లతాంగీ దిదృక్షానదృక్షాతిజాగరూకయూక్షా
క్షుం డై యుపరిప్రదేశ ప్రసూన వితాన నిర్గళ దనర్గళ
మరందోదకబిందు ధూళి పాళికలు చందన చర్చలుగా
మరు ద్ధోధూయమాన ప్రాంశు శారద భూరుహ దళవ్రజం
బులు వ్యజనంబులుగాఁ దన్నిహానం బయుత్న శిశిరకృత్యం
బులు ఘటియించుచుండ నిమ్మ కెరువు వేసినచందంబున
నందు నంతకంతకుఁ బరితాపం బగ్గలం బై యావల నీ
వలం బొరలం దొడంగె. 165

క. మధుమానం బఁట శుకపిక
మధుపాది మనోజబల సమన్విత వన మే
యధివాసం బఁట యాపై
విధుఁ డుదయించె నఁట విరహి వేఁగుట యరుదే. 166

ఉ. వెట్టగ మందమారుతము వీవఁగఁ దోడన వ్రాలెఁ బై విరుల్
మిట్టిపడంగ వీఁడె దవిలెం బథికుం డడకొత్తులోనిపోఁ
కట్టుల నంచు గాలి గలయవ్వాడె తూరుపుపాఱఁ బట్టుకో
న్నట్టిప్రకార మేర్పడ ననంగుఁడు నించినతూపులో యనన్. 167

చ. వెనుకొని యంతలో మరుఁడు వెంద్రుకపట్టెడుతూపులేర్చి బో
రునవలయించువిల్లుగొని త్రొక్కనిచోటులు ద్రొక్కువాజిపైఁ
బనుపడ నెక్కి నీళ్ళపయిఁ బాఱెడులీలఁ జెలంగు మంచి తి
య్యనిపద నై నవాళ్ళలిపి యట్టిటుచేసె నృపాలుడెందమున్.

వ. అత్తఱిఁ దత్తఱిల్లి చిట్టాడిన గుట్టున నెట్టనం దెట్టిగిలంబడి
మట్టు మాటినట్టిమరు కరాళి తేజీల శిశిరక రాళి చకోర
కానిల రమాసూనుల నుద్దేశించి వసుధేశుండు సప్రలాప
విప్రలాపంబుల నిట్లనియె. 169

సీ. ఓచందమామ నిన్ జూచినయపుడె మా
చిత్రాంగి మొఱక మింత చేసికొనును
రాచిల్కలార మీరాశ గన్నపుడె మా
మదిరాక్షి నోరార మాటలాడు
నెలదేటులార మి మ్మీక్షించినపుడె మా
గజయాన తల గ్రుచ్చి కౌఁగిలించుఁ
దమిఁ జకోరములార మిముఁ గాంచినపుడె మా
కలకంఠి కన్నులఁ గప్పుకొనును
గీ. దయ గలిగి కూర్పుచుట్టంబు లయితిరేని
యటకు మీ రేఁగి తా విరహార్తి వేఁగఁ
దెలిపి మాపద్మగంధిఁ దోడ్తెచ్చి నన్నుఁ
గూర్పఁగదరయ్య మిము వేఁడుకొనదఁగాక. 170

గీ. తనదుపై రైనయిరులు చిందఱలు సేయు
దనుచు నినుఁ బట్టఁ జూచుఁగా యాతమంబు
రాజ నీపేరివాఁడ గోత్రపతి వీవు
వల దనక మారుతోఁ గూడి కలఁప నేల. 171

మ. నను నీగోత్రజు నింత యేఁచుటకుఁ గా న్యాయంబె నీ కబ్జచ
య్యనఁ దోఁబుట్టువు లైనయబ్జముల నీ వయ్యో పగల్
మీఱఁగా, ననయుంబుల్ గఱిగందఁ జేయుదువు నీ కట్లాగ
మె ల్లేని రాజునకుం దమ్ములమీఁదఁ బ్రేమ గలదా సాం
పారఁగా నెందులన్. 172

గీ. పాము తనరఁ గా మనియెదు పలుకు నిజము
గా మెలంగినరావాలువు గఱచి నిన్ను

నేమి సేయక పోయె న దేమి యకట
దోషాధీశుండ వీ వౌటనో మృగాంక. 173

చ. సకలుఁడు కాలకూటసహజన్మ సుధాకరుఁ డండ్రు నిక్క మా
నౌఁగా యిది యంచు నోసితమయూఖ నినుం దెలియంగఁ
గోరి యూ, రక యటు చేరినంతఁ దలప్రాణము దోఁకకు
వచ్చె లెక్క నే, యక దిగ మ్రింగె నేని యకటా యులరా
హాలువు మన్కి గాంచునే. 174

ఉ. ఆవిమలాత్ముఁ డౌ మధునిశాటమహాబలభేది యైనలో
కావనుపట్టి వై మధునిశాట మహాబలులందుఁ గూడి లో
కావళి నేఁప నీవు విరహార్తులమీఁద న చూపుశౌర్యముఁ
భావజ యీహాళాహాళియు భర్గునిముందఱఁ జూప వైతిగా.

సీ. కరమండలాగ్రైకకలన భాన్వద్విజా
వలిఁ బాఱఁ దోలినతులువ వీవు
నెమ్మి నెక్కుడు గాఁగ నమ్మి యుండెడు మేటి
గురుని కెగ్గొనరించుకుమతి వీవు
మిత్త్రుండు పడినంత మెఱసి ధామంబు ముం
దుగ నాక్రమించిన ద్రోహి వీవు
తమ్ముల మిగులఁ బాదమ్ములఁ గారించి
యుల వింటఁ గనిపించుఖలుఁడ వీవు

గీ. కటకట వియోగలోకంబు కటకటపడ
ననలశరముల నేఁచకు మనిన నీవు
మానుదువె నీగుణంబు లౌ నౌను మేన
మామపోలిక యిది గద మాకుమార. 176

ఉ. ఏం ఖరవృత్తిఁ జూపఁ దగవే విరహార్తులపై ధురంధర
శృంఖళరేక్షుచాపములు పూనిటు లేటికి సాము సేసెద
ల్కం ఖల మా శరీర మని కాన కనంగ యదేమొ 'శరీర
మాద్యం ఖలు ధర్మసాధన' మ టన్నది విన్నది లేదొ
యెన్నఁడున్. 177

గీ. మలయపవమానబాలకుల్ మందులు గద
యమృతకరుఁడవు గద నీవు కమలవైరి
యకట యిటు లయ్యెఁ బెంపు సేయంగఁ దగున
యంగజవ్యాధులను మాన్పకం గరంబు. 178

క. వ్రతమా యిటు లేఁచ మధు
వ్రతమా నీ కుచితమా విరాళిం బడునా
రుత మాలింప వదేమొ చా
రుతమామోదయుతమా చిఱుతమారుతమా. 179

పంచచామరము.

జొహారు మీకుఁ జల్లగాఁగఁ జూడుఁ డోసమీరకం
జహారులాల మంటమారి శంబరారిఁ గూడి నన్
నొహారు సేఁయు నేల సారెకున్ జలంబునం భుజం
గహారుపాద మాన మీరు కాఁక లింకఁ జేసినన్. 180

చ. పలుమఱు పచ్చరాచలువబండల వ్రాలుచుఁ బారిజాతమం
జులలవలీనికుంజముల సోలుచు విన్నదిఁ దేలుచున్ సురల్
నెలకొని కంటికిన్ నిదుర లేక చరించుచు నుండు పెల్ల నీ
కళలు భుజింపఁగా నయినకాఁకకుఁ గాక సుమీ సుధాకరా.

చ. గరళపుముద్ద దిన్న కటికంఠుఁడు నీకళ దాల్పఁగా నిశా
కర జడగట్టి మీఁద హిమగాంగజలంబుల నందు నించి మే

నోరయుఁగ నుండఁ జేసె నటు లుండియుఁ దా నగ మర్త్య
హాసుధా, కరుఁడవె యైన నిట్టె వెడలఁ గ్రాయుఁగ నేమిటి
కల్ల రావాలువున్. 182

చ. చిడిముడిపాటునన్ జెఱకుసింగిణిఁ బూని మధుప్రియత్వ
మే, ర్పడ వడిలావు లున్నవారిపైని జివ్వుకున్న నెక్కి యు
క్కునన్, వెడలెదు చంద్రుఁ జూచి తమి నేఁ డిదె గోవధ
మాచరింతు వ్రాఁ, వడరఁగ నీవు వచ్చితుర కాదువు పాం
థులకున్ మనోభవా. 183

వ. అని యనేకప్రకారంబుల నవ్విశ్వంభరాజంభారి యుపాలం
భం బొనరించి మందరగిరియునుం బోలె వనరాశిమధ్యం
బున మరున్నిశాచరకరభ్రమితుం డై లోభియునుం
బోలె నతనుదుష్టమార్గణగణక్షుభితుం డై పద్మాకరంబు
నుంబోలె మధుపరాజిత్రసుమనఃపాళి యై విరాళిం దూలి
యున్న సమయంబున. 184

చ. ఇనుఁ డుదయాద్రి నండగొని యిప్పుడె సంజను మ్రుచ్చి
లంబడన్, బనిచి రయంబ తా వెనుకఁ బ్రాఙ్ముఖపార్శ్వము
లేర్చి దాడి దా, నొనరిచె నోటమిం బయట నుండక పొ
మ్మని వేగుఁ దెల్ప వ, చ్చినగతి వేగుచుక్క పొడిచెన్ జని
రాజును బశ్చిమాద్రికిన్. 185

మ. ఇనుఁ డన్రాముఁడు ప్రేమ సారసవనం బీడేర్పఁగాఁ జొచ్చి
యిం, చినసంధ్యారుచి రక్తధారలు ప్రవర్తింపంగ వింటం
గరం, బను వంక న్నిగిడించుచో సమయువాయువ్యాస్త్ర
ముద్వృత్తి న, క్కాన మారీచనిశాచరుం డన మృగాం
కుం డంబురాశిం బడెన్. 186

గీ. ద్విజకులమ్ములకూఁతలు దెసల నెగసె
నింకె సద్గుణతేజముల్ పంకజాత
మటు విజృంభించెఁ గువలయం బట్టిటు వడె
నట్టు లగుఁ గా యరాజకం బైనయెడల. 187

చ. కొలఁదిగఁ జక్రకైరవ చకోర సరోజదళంబులన్ జలం
బలవడఁ గూర్పఁ బిప్పఁ గలయట్టియునుం దలచందమామ క
ర్తృలఁ గర మిచ్చి పుచ్చుకొనుమిత్రులఁ బు చీఁకటు లెల్లనీరుగా
నలఁచువిభావసుండుగననయ్యెఁ బతంగుఁడు ప్రాఙ్ముఖంబునన్.

వ. అయ్యెడం గాలోచితకృత్యంబుల నిర్వర్తించి సమస్తచమూ
సమూహ సమేతుం డై నరపాలపురుహూతుండు గదలి
నిజరాజధానిఁ జేరం జనుదెంచి నగరు ప్రవేశించుసమ
యంబున. 189

సీ. శృంగారము లెసంగ బంగారుపుమెఱుంగుఁ
బోండ్లు కురుఁజులపై గొండ్లి సలుపఁ
బుణ్యాంగణములందుఁ బుణ్యాంగనల్ క్రమ
గా సారె ముత్యాలసేసఁ జల్లఁ
జెలరేఁగి మణిసౌధముల మూఁగి యవరోధ
కామినుల్ సోరణగండ్లఁ జూడ
వాద్యఘోషణముల హృద్యభాషణముల
వందిమాగధులు చెల్వొంది పొగడ

గీ. గడలపోఁజులరొద లిరుగడలఁ జెలఁగ
దొరల నందఱ మన్ననల్ దొరల ననిచి
వడి నిగుడఁ జేఁ గొల్వు చావడిని డిగ్గి
యరిగె నత్తఱి మహిభర్త యరిగె లెత్త. 190

గీ. అటుల నంతఃపురంబున కరిగి విభుఁడు
కొలువుసింగారము సడల్చి కొండఱ నుడి
గంపుఁగుంభ స్తనుల జలకంబుఁ బట్టుఁ
డనుచు నానతి యీ నంత నతిరయమున. 191

సీ. రమణి నిల్పె మనోహరమణిపీఠి యొకర్తు
తల యంటె నీలకుంతల యొకర్తు
అటకలి యిడె లెస్స యట కలికి యొకర్తు
జలజగంధి యొకర్తు జలక మార్చెఁ
దడి యొత్తె నొక్కపుత్తడిబొమ్మ నృపతికిఁ
జెలు వొచలువ లిచ్చెఁ జెలువ యొకతె
సికఁ జుట్టె విరు లొక్కసికతామయునితంబ
వెలఁదికస్తూరి నొక్కవెలఁది యలఁదె
గీ. ధూప మొనరించె నొక్కవిధూప మాస్య
తిలక మొనఁగూర్చె భామినీతిలక మొకతె
మించుఁదొడవులు దొడిగెను మించుఁబోణి
భోజనము పెట్టె నొక్కయంభోజనయన. 192

క. ఈరీతి శిరముమజ్జన
మారోగణ మయి మణీమయపుఁబాదుక లొ
య్యారముగ మెట్టి యుడిగపు
నీరజముఖకేలు పట్టి నృపుఁ డింపెసఁగన్. 193

క. పోగలగు వెండితేకుల
లాగునఁ దెలనాకు మడిచి లలన యొసంగన్
బాగాలు వేసికొని తన
బాగా లున్నట్టిమేడపజ్జకు నేఁగెన్. 194

గీ. వేఁగుచోఁ దోఁటిచందాన నించు కైన
మెలఁగుచెలికత్తియలయలబలము లేక
ప్రాణవల్లభపొలకువ గాన రాక
విన్ననై యున్న యాసౌధవీథిఁ జూచి. 195

క. వాలికమెఱుంగుఁజూపు ని
వాళిగ నొసరించి యెపుడు వడిఁ జేయును దా
నాలింగన మేమో యిపు
డాలిం గన మనుచు నృపతి వ్యాకులమతి యై. 196

క. అరుదెంచి యలిగి యుండెడి
యరు దెంచి మదిన్ ఖితాకుఁ డై తహతహతోఁ
దరియంగ నరిగి కాంతో
దరియంగం బవుడు గాంచి దయ దయివాఱన్. 197

గీ. హంసతూలికాతల్ప మం తల్పమే ల
తాంగి కడఁ ద్రోచి నేలఁ బడంగ నేల
వెలగఱవ్రునేయు వెలచేలములు గలుగఁగ
నూన మగుమైల నిమ్మేన నూన నేల. 198

ఉ. కప్పురపువిడెంబు కుతుకంబునఁ జేయవ దేల వాసనల్
చిప్పిలుకుంకుమంబు మయి లేప మొనర్పవ దేమి చీఁకటుల్
గప్పెడుకీలుకొప్పు లొప్పుగా నవరింప వ దేటి కిప్పు డో
యొప్పులకుప్ప నీ వలిగియుండెడికారణ మేమి తెల్పవే. 199

సీ. ఇం పైననీపాట కెన గా దటంచునో
యెలనాగ వీణ వాయింప వేల
నీరీతి మాటలు నేర దటంచునో
కలకంఠి చిలుకతోఁ బలుక వేల

తళుకొత్తు నీదుచెక్కులఁ బోల వంచునో
శుకవాణి యద్దముల్ చూడ వేల
యొరయునీపాలిండ్ల కుద్ది రా వంచునో
యలివేణి పూబంతు లంట వేల
గీ. కడు నొయారంబు లై నసీనడలకరణి
నడువఁగ నెఱుంగ వంచునో నంటుతోడ
నంచబోదల నడపించి పెంచ వేల
మోద ముప్పొంగి చిత్రాంగి మోహనాంగి. 200

ఆ. పోతుటేఁగ కైనఁ బాలయొంగ రాదు నా
యానఁ జేసి సుందయాన నిన్ను
నెవ్వ రెగ్గు సేసి రెఱఁగింపవే మది
నళుక వలదు నీకు నలుక వలదు. 201

సీ. తరుణి మహాప్రసాదం బని నీమాట
మంతురుల్ శిరసా వహింతు రెపుడు
రమణి నాబాంధవరాజహంసాళి నీ
యడుగుల కేవేళ మడుఁగు లొత్తు
నండజవరయాన యువని నీపేరు చె
ప్పినఁ బాఱుపా మైనఁ బెగడి నిలుచుఁ
గమలపాణి యొకింత గడిసి నిన్నొకనాఁడు
వట నిక్క చూడ బ్రహ్మాయును వెఱచు
గీ. నింత చన విచ్చి యరమర యింత లేక
నిన్ను నత్యాదరమున మన్నింప లేదె
మగువ నే నన కున్న నీమన సెఱుఁగదె
నీకు నేమిటఁ గొదవ వయ్యె నేఁడు చెపుమ. 202

క. వలపు మదిఁ దెలియ కూరకె
యలిగితొ నినుఁ దక్క వేఱె యతివలపొందుల్
కల నైన నెఱుఁగ దీనికి
తలిరువిల్తుండె సాక్షి తామరసాక్షీ. 203

సీ. తరుణి నీనూఁగారుసరి యొండు లేదని
    దగ్గఱి పాముఁ బట్టంగవచ్చు
వనిత నీముఖకాంతి కెన యొండు లేదని
    గెంటక ద్విజరాజు నంటవచ్చు
నింతి నీకౌనుతో నీ డెందు లేదని
    యెదురుగా హరికిఁ జే యెత్తవచ్చు
నువిద నీకనుదోయిసవ తెందు లేదని
    ధాత్రిఁ దమ్ముల వైచి దాఁటవచ్చు
గీ. నతివ నీకనుబొమల కప్రతి యటంచు
నెట్టిధర్మంబుపై నాన యిడఁగ వచ్చు
నిచ్చకము గాదు నమ్ము నేఁ డిది నిజమ్ము
భద్రగజయాన వలరాజుపాద మాన. 204

గీ. ఉప్ప నైన నట్టిచక్కెరలప్ప లీడె
చేఁదువగ గలయమృతంపుఁజెలమ యెనయె
పుల్ల నుండెడి తేనెకరుల్లు నరియె
వనిత కడుఁ దియ్య నౌనీదువాతెఱకును. 205

క. మతినమ్మోహ మొనర్చుట
నతిమధురిమ సారెఁ బలుక నలరించుట నో
లతకూన నీదుమోవికిఁ
బ్రతి బింబమె కాక లేదు ప్రతిబింబ మిలన్. 206

సీ. అతివ నీమోవి ముద్దాడఁ గల్గినఁ జాలు
దివ్యామృతంబు సిద్ధించినటుల
తొయ్యలి నీపైఁటఁ దియ్యఁ గల్గినఁ జాలు
దుర్గాధిపత్యంబు దొరకినటుల
ముదిత నీమొలనూలు ముట్టఁ గల్గినఁ జాలు
భూలోక మంతయు నేలినటుల
యలివేణి నీనీవి యంటఁ గల్గినఁ జాలు
వలమూలధనము నా కబ్బినటుల
గీ. ఇంతమాత్రము నేయవే యిందువదన
తాళఁ జాల మనోజాగ్నిఁ దలిరుఁబోణి
మనవి చేకొను మిఁక నైన మందయాన
యేల దయఁ జూడవే నన్ను లోలనయన. 207

క. కుటిలాలక నీగుబ్బలు
బటువులయి మొగాని కెగయు బంగరునిగ్గుల్
పొటమరిలుఁ బుట్టచెండ్లో
నటుగా దే నింత పట్టి యాడుదునఁటవే. 208

గీ. మదవతీమణి రాలతో మాట లాడుఁ
గదవె నీవక్రుపమొఱుంగు గబ్బి కులుకు
టిఱుకు సిబ్బపు గుబ్బ పాలిండ్లు దెలియ
నీవు మా టాడ కుండెడి దేమి చెపుమ. 209

శా. ఏమే పల్కవు మోహనాంగి యిటు లేలే యల్క చిత్రాంగి
ని, న్నే మంటిం గలకంఠి నావలనఁ ద ప్పేమే రమాయారీ
యయో, నామీఁదం దయ లే దఁటే చెలి నను న్మన్నిం

వనే కోమలీ, నీమాటల్ జవదాఁట కుందుఁ గదవే నీకేః
వత్త్రిఋణా. 210

క. ఇంతీ మదనునిపట్టపు
దంతీ యౌనపరి మిటారి తండములో మే
ల్బంతీ యేమే రతిపూ
బంతీ దయఁ జూచి నన్ను బ్రతికింపఁగదే. 211

వ. అని బహుప్రకారంబులఁ బ్రార్థించి. 212

క. ఏ మనిన వినని యగ్గజ
గామినియలు కార్పఁ దరము గామిని నృపతి
గ్రామణి సాఁగిలి మ్రొక్కెను
గాముకులకు నెగ్గు సిగ్గుఁ గలవే యెందుః. 213

క. ఆ నతిఁ గైకొని యాతని
యానతి మీఱనిది వోలె నత్తఱిఁ జిత్తం
బూనినకపటము నెఱపం
బూనినదై యాఁగయాళి బూమెలు మెఱయున్. 214

క. ఒడలు పసివాళ్లు వాడఁ
వెడయూర్పు నిగిడ్చి మెల్లన కరాంబుజ ము
య్యెడ నూఁది లేచి బడిబడి
బుడిబుడి యేడుపు లెసంగ భూవరుతోఁ డసె. 215

గీ. నిబ్బరిక మేది విను మేదినీవరేణ్య
నీ వరణ్యమునకు వేఁట పోవఁ బ్రొద్దు
గడవ లే కెందుఁ జేతఁ జిల్కఁ గొని దాని
చేత నే నటు లుబుసుగాఁ జెలఁగునంత. 216

క. నూరెల ముదికౌముదిసిం
గారము గారమయి పాముకిన్వలె మెఱుఁగుల్
వాఱు చెలువారు నొకతెలి
పారువ మిట వ్రాలె వెఱఁగువడి పడిఁ జూడన్. 217

ఉ. రింగులవల్లెవాటు నవరించి మెయిన్ మృగనాభి నించి వే
భంగులనీటు వెట్టి యులపార్వముఁ బట్టునెవంబు వెట్టి సా
రంగధరుండు నేమము దొలంగుమదిం జనుదేరఁ గొంకు మీ
అం గడ కేఁ దొలంగి వడి రాఁ గని రాగనిమగ్నచిత్తుఁ డై.

ఉ. ఎక్కడ నేర్చెనో నలువ యీచెలువన్ సృజియింపఁ జూడ మీ
చక్కని మేను నీ మెఱుఁగుఁజన్గవ యీనగుముద్దుమోము నీ
చెక్కులకాంతు లీపిఱుఁదుచెల్వము నీనునుఁగౌనుతీరు నీ
చొక్కపుఁగొప్పు నీతళుకుఁజూపులు నీకలహంసయానముల్.

గీ. అని పయఃస్యయవిస్మయాయత్తుఁ డగుచుఁ
జిత్తజవికార దుర్వారచిత్తుఁ డగుచు
మరులునను జేరి నముఁ జేరి నుత్తుఁ డగుచు
ని ట్లనియె మానవయుహీనవృత్తుఁ డగుచు. 220

క. వనిత గజనిమ్మపండ్లను
ఘనముగ నో రూరఁ జెప్పఁగా విందుము నీ
చనుగుబ్బల యొయ్యారము
విన్నప్పుడె వానిపులుసు విఱుగుం జుమ్మీ. 221

క. తళతళ మనువజ్రంబుల
తలతల మనునీదురదనతతిఁ బోలదె కా
యలచుక్కలనిగనిగ యొ
పాలఁతీ నీకాలిగోరుఁ బోలదు సుమ్మీ. 222

క. నీ కలికితనమునకు బి
బ్బోకశ్రీకిన్ వయోవిభూతికిఁ దలఁపన్
నీకున్ ఱేనికిఁ దగునే
నాకు న్నీకు దగుఁ గాక నాళీకముఖీ. 223

క. నెమ్మేను గంధవహము మొ
గమ్ము కళానిధి యనంగకలితము నడు మా
కెమ్మోవి మధువు నాఁ గద
కొమ్మా యెటు లోర్తు నేలుకొమ్మా నన్నున్. 224

సీ. నెఱిగొప్పు గొనగోర నివిరి చూచెద నన్నఁ
జెలి నీ వది ఘనంబు చేసికొనెదు
గట్టిచన్గవ చేత ముట్టి చూచెద నన్నఁ
జెలి యది యొకకొండఁ జేసికొనెదు
పసిగౌను పిడికిటఁ బట్టి చూచెద నన్నఁ
జెలి యది గగనంబు చేసికొనెదు
మించుమే నటు కౌఁగిలించి చూచెద నన్నఁ
జెలి యది బంగారు చేసికొనెదు

గీ. తెప్ప లెత్తిటు చూడవే యొప్పులాడి
యెంత దయలేనిదానవే యేణనయన
యానపడువారి నెఱుఁగవే యలరుఁబోణి
చాటు కేఁగెద వేటికే జలజగంధి. 225

గీ. అనుచు నాకేలు పట్టినయప్పు డధిప
యేమి చెప్పుదు నానిగు లీశ్వరుండ
యెఱుఁగు నాసిగ్గుఁ గాచువా రెవరు లేక
మిట్టి మీఁ నై వడి చెనంటి నిట్టు లంటి. 226

శా. ఓరీ నాపతి లేనిచో భయము లే కొక్కింత శుద్ధాంత మె
య్యారం జేర్పడఁ జొచ్చి నన్నుఁ గని కామాంధుండ వై
ప్రేలె దీ, వారాజన్యునిసొమ్ము ప్రాయమును నాప్రాణంబుఁ బో
మ్మూరకే, యీరీతిఁ బినతల్లిఁ బట్టిన ఖలుం డెవ్వాఁడు గలండే
మహిన్. 227

క. అనినం గామవికారము
నను బలిమిం గౌఁగిలించి నఖముల వ్రచ్చెన్
జనుఁగవ 'ముంజేకంకణ
మున కద్దం బేల' చూడుము మహీపాలా. 228

వ. అని రయంబున నాఖండల భుజాగ్ర మండలాగ్ర ధారానవ
విదారిత ధరాధరావరణధారాధరంబునుం బోనివయ్యెద
చెఱంగు మఱుంగువాయం దిగిచి యయ్యెడ. 229

క. కుమ్మెలు దాఁకినబంగరు
బొమ్మరములమెమ్మెఁ గడకుఁ బొమ్మనురేఖా
సమ్మిళిత స్తనకుంభత
టమ్ము దిటమ్ముగను జూపి డగ్గుత్తికతోన్. 230

ఉ. ఇం తపకీర్తి గాఁగ ఘటియింతువె ప్రాణ మదెంత యీ
విధం, బంతయు నీకుఁ దెల్పుటకు నై యిట నుండితి నీ
చుపట్టి న, న్నింతట నుండి బట్టి రమియించిన యప్పుడె
మామ వైతి నీ, కింతటనుండి కోడలఁ జుమీ నను ముట్ట
కు రాజశేఖరా. 231

గీ. కలికి రత్నాంగి నీకులాంగన రమించు
మించుమేడకు నరుగు మమ్మెఱుఁగుఁబోఁడి

పోఁడిమిగ నిన్ను రతిఁ దేల్చి పొందఁ జాలుఁ
జాలు నాతోడి గొడవ నీ కేల యధిప. 232

చ. అని యపు డంతఁ బోక మఱి యాయనృతోదరి రాజు
చేత నుం, డిన వెడిదంపుఁజాయల పిడెం బొర వెళ్ల జీరిన
దూసి గొ, బ్బున మెడమీఁదఁ బెట్టుకొనఁ బోవ నహా
యని సంభ్రమించి మిం, చినతమిఁ బట్టి యింతపని
నేయుదువా మదిరాక్షి నీ వనఁ. 233

క. ఔఁ దల ధరణీపాలక
రోఁ దలవం పాయె విప్రు డండఱిలో నె
చ్చోఁ దలపెట్టక నెన రి
చ్చోఁ దలపెట్ట కటు విడువు చూతువు నన్నున్. 234

క. అని మరుబాములఁ బడ లే
నని కైదువు దుస్సి దాఁటునాయితముబలెఁ
వెనఁగునలయుఱియుచేసురి
యు నులిమి బలిమి విడిపించి యును నసురత్రిన్. 235

క. నిను మానము గొను హీనుని
ననుమానము మాని నూనుఁ దనుమోహముచే
తను మాడక తునుమాడుదు
వినుమా యణుమాత్రమధ్య వెత వీడ్కొనుమా. 236

వ. అని బరవసంబుగాఁ బలికి యక్కలికి నూఱడించి మేర
డించినకోపాటోపంబున నచ్చోటు వాసి మాటవాసి
గలరాజమహేంద్రవాసి యుగ్రాకారుం డై మండుచు సభా
మండపంబున కేతెంచి బ్రద్దలవారి నలుగడలం బంచి
యాప్తామాత్యబంధుజనంబులం దగిన వారల రావించి

యథోచితాసనంబుల నుండ నియమించి కొండొక సేపు చింతించి కొంత సంకోచించి చెప్పక దీర దని నిశ్చయించి చిత్రాంగి తన కెఱింగించిన తెఱంగును జెయ్యూలకరణియుం దనకన్నవరణియు నామూలాగ్రంబుగాఁ దెల్పి యింక నెయ్యది కర్జం బనిన సభ్యులందఱు డెందంబుల విస్మయంబును సంశయంబును బాపభయంబును బెనఁగొన ముందు వెనుక దెలియక బహిర్లిఖిత చిత్రాకారంబుల ప్రకారంబున నిశ్చేష్టితులై హారీ యనక హారా యనక నూరకున్నయెడ నందు నయార్ణవుం డను మంత్రిపుంగవుం డిట్లనియె. 237

గీ. ఘోర మగుపాతకం బిది నోర నుడువ
రాదె కా మదిఁ దలఁపంగ రా దొకరికి
నిట్టి యన్యాయ మేజాతి నెన్నఁ డైనఁ
దొంటికతలందుఁ జెప్పఁగా వింట గలదె! 238

మ. తనసీటుల్ మెఱయన్ రయం బడరఁ దొల్తన్ రాణివాసం
బులోఁ, జనులే నేరమి యాఁ గదా సవతి యీర్ష్యం
బట్టి చంపింప నే, ర్పున నీకై వడి మాయ వన్నినది పోపా
ప్మంటిమా యామె నీ, కనుమానంబు దొలంగఁ దెల్పెఁ
గద యూహాపోహ లిం కేటికిన్. 239

మ. అలఘుప్రాభవ యింక నీకొలము రాజ్యం బేమి గా
నున్నదో, తొలఁగెన్ గీర్తి భవత్ప్రతాపబలముల్ దూరీ
కృతం బయ్యె న, ఖ్ఖలకాంతారకుఠారకుం దనయుఁ
దన్ గూర్మిన్ గృపన్ జూచి భూ, స్థలిలో వెల్వడఁ గొట్ట
నట్టయిన నాజ్ఞల్ ఇబ్బు దాఁకున్ బయిన్. 240

క. జననిం దొడరినపాపా
త్ముని గొబ్బునఁ బట్టి తెచ్చి తునిమింపఁ దగున్
వని లేదిఁక సంకోచము
మనుజాధిప కార్య మనుచు మతిమంతుఁ డనున్. 241

గీ. అధిప యిది శాస్త్రమతముగా దరసి చూడ
ధనము వోయిన ఘనమనస్తాప మయిన
నొకటి తనయింట దుశ్శీల మొదవిన నది
బయలు సేయంగఁ దగ దనునయము గలదు. 242

చ. చనవున నొక్క వేళ రభసంబు మెయిన్ బినతల్లులిండ్లకున్
దనయులు ప్రేమతోఁ జనుట తప్పగునే తమచేయుతప్పు లె
ల్లను మగవారిపై నిడి చలంబున బొంకొనరింతు రెందు జ
వ్వనులమనోగతుల్ దెలియువా రిల నెంతటివారు గావలెన్.

క. మనమున నిడు టొక్కటి వెలి
నను టొక్కటి సేయు టొకటి యంతయుఁ గపటం
బె నిజంబు లే దొకింతయు
నన్నృతోదరి యనుట సార్థ మతివకుఁ జెల్లున్. 244

మ. అనిశక్రౌర్యము కల్కిచూపులనె కా దత్యంతకాఠిన్య మం
గనపాలిండ్లనె కాదు చాపలము స్త్రీకందోయినే గాదు త
గ్గనికౌటిల్యము కోటిముంగురులనే కా దెల్ల నుల్లంబునం
దును వేఁటాడుచు నుండు నిక్క మిది యెందు న్నమ్మరా
దింతులన్. 245

క. జనకు నయిన సోదరు నై
నను సుతు నైన నొకపరిఁ గనం దరుణులకున్

దను పెక్కును లజ్జావద
మని హారితో ద్రుపదపుత్రి యనెఁ గద తొలుతన్. 246

ఉ. ఓనృప నాకుఁ జూడ నలయుగ్మలి నీసుతునిన్ మనోహరా
నూనవిలాసుఁ జూచి నిలుపోవకఁ బట్టిన లోను గాఁడి నెం
తే నగు లూని వానిఁ బొలియింపఁగ మాయలు పన్ని
నిట్లు కోం, దేనకు ధర్మరాజులను నిక్కముగా మిముఁ
జెప్ప నేటికిన్. 247

చ. పొలఁతుక మీకుఁ గానఁబడఁ బొందుగఁ దెల్పినదే నిజం
బుగాఁ, దలఁచెద రీ ర దెంతయును దబ్బర సూ. 'మగ
వాఁడు బొంకెనా, యల దడి గట్టినట్లు లగు నాఁడుది
బొంకిన గోడ వెట్టిన, ట్లలవడు' నన్నమాట వినరా వన
రాశిపరీతభూభుజా. 248

గీ. ఇలఁ జెలువు మాయ మాఁకుఁడు గలదు గాక
నోరు మాయంగ మాకుఁ దెందులనుఁ గలదె
కొయురు లనుట కేమి సారంగధరునిమీఁద
నాకు సంశయ మొదవ దో నరవరేణ్య. 249

క. ఏతన్మాత్రుఁడె చేతో
జాతారికృపాకటాక్షజాతుఁడు సుగుణా
న్వితుఁడు తెలియక యాడెద
రాతని కటువంటిగుణములా నరనాథా. 250

క. చెలిమాటలకై తొడిఁబడి
ఖలుఁ డని సుతుఁ దునిమి తేని కైకకొలఁకుఁ గా
నలకు రఘురాము ననిచిన
యలదశరథుమాడ్కిఁ బిదప నడలుదువు సుమీ. 251

వ. అని పలికిన మొగంబులు దెలివొందె కొలువువా రెల్ల
మతిమంతుం గొనియాడిరి నృపాలుం డిట్లు నానాప్రకారం
బుల మంత్రుల నొరసి యడుగ వార లాడునుడువులకు
నుబ్బూఁతలూఁగునుల్లంబునఁ గార్యనిశ్చయం బిద్ది యన
నేరక యపారమోహసాగరంబున మునింగి తనలోన. 252

క. ఇటు చూచినఁ జెలిప్పెఁ ద
ప్పటు చూచిన సుతునినేర మవుఁ గా దనఁగా
నెటువలె వచ్చునొ మీఁదట
నటమటమో లేక నిజమొ యది యెఱుఁగముగా. 253

ఆ. అల్లనీళ్లలోనిము ల్లయినది యిది
యిట్టు లనుచు నిశ్చయింప రాదు
కప్పి పుచ్చ రాదు ఖండించి యాడరా
దేమి సేయువాఁడ నింక ననుచు. 254

క. వ్రాలినతెప్పలు వెతఁ గై
వ్రాలినహృదయాంబుజంబు వసుమతిమీఁదన్
వ్రాలినచూపులు మొగమున
వ్రేలంగను ముక్కుమీఁదివ్రేలుం దనరన్. 255

క. ఉన్నంత నృపాలున కని
మె న్నీతిజ్ఞుఁ డనుమంత్రి యీ మతిమంతుం
డన్నినప్రకారముననే
యన్నులు చపలాతిచంచలాత్మలు సుమ్మీ. 256

క. తనకల్ల తెలుపదే కద
మన కల్లలితాంగి బుద్ధిమంతు నొకని నే

ర్పన మెల్లన రాకొమరుని
మన మెల్లను దెలిసి చూడ మన మంపఁ దగున్. 257

వ. అనిన మతిమంతుం డందుకొని యవ్విభున కిట్లనియె. 258

చ. మిగుల దృఢంబు చేసి కద మీ రడుగం దగ వేడఁ జెల్లు ని
మ్మగువని యందు నిక్క మగుమాటకు నిం దడిగింపుఁ దూర
కే, బెగడుకుమారు నాఁడిని బెట్టఁగఁ జెల్లుని వింట లేద
'యిం, ట గెలిచి రచ్చ గెల్వు' మనునానుడి నానుడి నానుఁడీ
చవిన్. 259

క. మదిరాక్షుల నమ్మకు నయ
విదుఁడవు గద వేగిరంబు వెరవరిఁ జెలుచున్
బదరకుమీ లెన్న పదిం
బదిగ విచారించి సేయ మంచిది సుమ్మీ. 260

క. అనవుడు జనపతి యడుగం
బనిపిన నే మాయె దోసమా ని వ్వనినం
తన నోరు పొక్కదు గదా
యనిపి యటుం దెలిసి చూతి మని కడు వేగన్. 261

క. నడిసన్న పెద్దవారలఁ
గడఁకన్ దగువారిఁ బిలిచి కల్ల గలిగిన్
నుడువులవలనని కానం
బడుఁ గద తెలియుఁ డని పెట్టి పంపిన వారల్. 262

సీ. కల నైనఁ బరకాంతఁ దలయెత్తి చూడఁడు
పడుచువారలఁ గూడి నడువఁ బోఁడు
మిగుల నిబ్బరికాఁడు మొగమోట గలవాఁడు
పలికి బొంకఁడు బహుభాషి గాఁడు

నేర్చినవారిని నేరనివారినిఁ
దనవారిఁగాఁ జూచువినయపరుఁడు
కినిసి యెవ్వరిని నొచ్చెడుమాటఁ బలుకఁడు
కపట మెఱుంగఁడు గర్వి గాఁడు
గీ. మేరమానిసి సా దుపకారి గోల
నిర్మలుం డట్టివానికి నింద మోవ
జేసెఁగా విధి కటకటా దోసకారి
దయ్యమున కేడ సఖ్యంబు దలఁచి చూడ. 263
గీ. అనుచుఁ దమలోనఁ గడు నొచ్చుకొనుచుఁ బనుల
సోగ సొగసును గలనృపసూనునగరి
కేఁగి యువరాజునకుఁ దమ్ము నెఱుక సేయుఁ
డనిన నవసరములవారు నపుడె పిలువ. 264
క. చని గని మ్రొక్కిన మితపరి
జనయుతుఁ డగు రాజసుతుఁడు సవినయమతి యై
తనగద్దెసరస నుచితా
సనయుక్తులఁ జేసి యనుఁ బ్రసన్నాననుఁ డై. 265
ఉ. వచ్చినకార్య మేమి జనవల్లభుఁ డంపఁగ నన్నుఁ బిల్వఁగా
వచ్చితిరో తగుల్గలుగువారలకై మనవుల్ ఘటింపఁగా
వచ్చితిరో వచింపుఁ డని వారల సారెకు వెల్లదమ్ములన్
మెచ్చనికన్నులన్ బెదరుమేకొననిష్ఠుగమూఁచిపల్కినన్. 266
ఉ. భూరమణుండు మీకడకుఁ బొమ్మన వచ్చితిమయ్య యెయ్యెడన్
మీరలు రాజకంటె నినుమిక్కిలి మా కనురక్తిమై మమున్

గౌరవలీలఁ బ్రోతు రటు గావున నొక్కటి విన్నవింతు మో
భూరివివేక వీరి నటు పొ మ్మనుఁడా యని యేకతంబునన్. 267

క. ఒకయించుక మదిఁ గొంకుచు
ముకుళితహస్తు లయి వినయమున రాజకుమా
రక వెఱచి చెప్పుదుము వెఱ
వక చెప్పుదుమో యటంచు వారలు పల్కన్. 268

క. ఇది యేమో యని వెదవడి
యదవద యై గుండె భగ్గు మని తల్లడపా
టొదవఁగఁ బలుకుల దీనత
గదురఁగ నది యేమి దెల్పఁగదరయ్య యనన్. 269

సీ. అవనీతలేశుఁ డల్లవనీతలమునకు
మొన్న వేఁటాడంగఁ జన్నపిదప
నంగజాలలు గా దనంగఁ జాలఁ జలమ్ము
మీఱి మొక్కలమున మీఱ లలుకఁ
బారువమ్మును బట్టఁ బాఱునెపమ్మున
రాణివాసముఁ జొచ్చి క్షోణిపతికి
బ్రాణవదం బైనయేణాక్షిఁ జిత్రాంగిఁ
గనుఁగొని మోహంబు పెనఁగొనంగ

గీ. దమకమునఁ బట్టినా రని తమ కడలుచు
నావడంతుక దెల్పినఁ గోపగించి
మమ్ము నిది యంతయును నిక్కువమ్ముగాఁగ
నడిగి రమ్మని నిప్పు డప్పుడమిఱేఁడు. 270

చ. అనిన నమశ్శివాయ యని యక్కట యొక్కడనుండి సంభవిం
చెను వినరానిపాప మిది చెల్లరె మాయలు పన్ని యీవిధం

బున నలయించి నావయిని బూన్చను నేరమి యింతరోఁ
తయుఁ, వినవలసెం గదా యిపుడు వీనుల కే మనువాఁడ
దీనికిఁ. 271

క. ఆయమ్మ యాగ్రహం బెడఁ
బాయక నామీఁద విన్నపముచేసిన భూ
నాయకుఁ డిది యేఁ గా దన
కీయెడ నామీఁద నాగ్రహింపం దగునే. 272

గీ. తల్లి నామీఁద నట లేనితప్పు మోపె
నఁట యల యనుంగుఁదండ్రి దా నదియె నిశ్చ
యంబు నేసె నఁట యిఁకఁ గా దన్నఁ బోన
యేరి నన నేల కల్లరి నేన యగుదు. 273

క. నాపాలిటిదైవముగా
భూపాలుఁ దలంతు నేను బోరపొచ్చెము లే
కీవట్లం జిత్తాంగిని
నాపినతల్లిని దలంతు నాతల్లివలెఁ. 274

క. ఇది యిటువలెఁ గా కెన్నఁడు
నెదలోఁ గొండొకవిచార మేనెఱుఁగను కా
మదనారియె సాక్షి యిఁకం
బదివేలును నేల పనికిమాలినమాటల్. 275

ఉ. ఏ నిఁక నేమి సెప్పిన మహీపతి బొంకుగ నెంచు నెందు 'రా
జానుమతంబు ధర్మ' మని యింద్రుగదా బుధులైననేమి 'మె
ద్దీని నటన్నఁ గొట్టమున నేర్పడఁ గట్టు' మటన్న చందమే
కానఁగనయ్యె నొక్కయుపకారము సేయుఁడు మీరలీయెడఁ.

క. మీమది శంకాతంకం
బేమియు లేక సభవార లెల్ల వినంగా
నామాటలుగాఁ గొన్ని మ
హీమండలవిభునితోడ నెఱిఁగింపఁ దగున్. 277

క. మండలపతి తప్పొప్పులు
రెండు విచారించి తగినరీతి స్త్రీకిన్
దండన సేయఁగఁ దగు ను
ద్దండము సేయంగ శుభము దలకొన దెందున్. 278

గీ. మీర లన్నిట నడిచిన్నవారు దెలుప
వలదొకో నన్ను నడిచిన్నవానిఁగా నొ
నర్చుటకు దైవసన్నిధానమునఁ బెట్టి
నిజము సేయించి పిదప మన్నింపు మనుఁడు. 279

గీ. అనఘమతులార నన్నుఁ జిత్రాంగియెదుట
నునిచి తారకాణింపంగఁ గనఁగ నట్టి
కల్ల నావల్ల గోరంత గలిగె నేని
యాజ్ఞ కే నర్హుఁడను జుమీ యని యనుండు. 280

క. కాదే విను డొక్కటి యిం
కాదేవిని గలది గలిగినట్టు దెలుపు నీ
పైదే నేరము జాణఁగిన
గా దని యడుగు మనుఁ డామెఁ గట్టిగఁ దెలుపన్. 281

క. అటుమీఁదట జగదీశ్వర
ఘటనం బెటు లుండె నటులఁ గా కుండదుగా
యి టనుం డని వారికి నా
దటఁ దాంబూలంబు లిడి యతం డపు డనిపెన్. 282

శా. దాక్షిణ్యాకరమూర్తి షోడశమహాదానాదిధర్మక్రియా
దక్షా యాశ్రితదీనరక్షణకళాధౌరంధరీసత్కృపా
వీక్షా శాశ్వతకీర్తివైభవరమాభృచ్చోళసింహాసనా
ధ్యక్షా దుర్మదరాట్కిరీటదలనైకాక్షేయకాక్షేయకా. 283

క. యాచనకవినుత వనితా
నేచనకతనూవిలాస శృంగారకళా
సూచనకమ్రకవిత్వా
లోచనకందళితహర్షలోలువహృదయా. 284

స్రగ్విణి.

దుగ్ధవారాశివిద్యోతికీర్తి సుధా
ఘుగ్ధురీణామనాగోభగవర్తి దయా
దృగ్ధుతాశేషధాత్రీమరున్నిఃస్వతా
స్నిగ్ధసారస్వతస్నిగ్ధసారస్వతా. 285

గద్యము. ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధప్రసిద్ధవాగ్వైభవ చేమకూర లక్ష్మణామాత్యతనూభవ సదారాధిత బుధసమాజ వేంకటరాజప్రణీతంబైన సారంగధరచరిత్రం బనుమహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

సారంగధరచరిత్రము

తృతీయాశ్వాసము.

ధుర్యశౌర్యధైర్య
ష్ఠాధరమూర్ధన్య యాదిగర్భేశ్వర వి
ద్యాధిక వితరణదీక్షా
రాధానుత యచ్యుతేంద్రరఘునాథనృపా. 1

వ. అవధరింపు మివ్విధంబున నవ్వసుంధరావరకుమారుం డగు సారంగధరుండు మంత్రిపుంగవుల ననిచి యనివార్యధైర్యధురంధరుం డై యుండె నంత. 2

చ. అనిపినఁ బోయి వారు నతులై కవిసీతిని నీతి దోఁపని
ట్లని రవధారు ధారుణీ నయంబున నేలెడిసామియానతిం
బనిచిన నక్కుమారుఁ గని మామదిలో ననుమానమెల్లఁ బో
వను విశదంబుగా నడిగి వచ్చితి మయ్య యనేకభంగులన్. 3

క. ఆధన్యుఁడు గాఁ డన్యుఁ డ
సాధారణుఁ డతఁడు దైవసన్నిధి నతనిన్
శోధన చేసినఁగాక య
శోధన యొం డొకటి దలఁపఁ జొప్పడ దింకన్. 4

క. మనవి గల దొకటి చిత్తం
గిని యీమాఱు బెదరించి కినుకన్ జీవం
కని తప్పిది గట్టిగఁ జెవు
మన నృపుతోఁ దానఁ దెలుపు మని యతఁ డనియెన్. 5

వ. అన విని మంచిదే యని నృపాగ్రణి వారల నెల్ల వెంటఁ దో
డ్కొని వెస రాణివాసమునకుం జనినం గని నాతి సెజ్జ ది
గ్గన దిగి జాళువాపసిఁడికంబము చెంగట నిల్చి ముగ్ధవా
ద్పున వసివాళ్లు వాడుమొగముం గదియంగ మునుంగు
దాల్చుచున్. 6

క. కొనగోరఁ దీసి కాటుక
కనునీరు చుటుక్కు మనఁగఁ గడ మీటుచు వం
చినతల యెత్తక యుండెడు
నన్నృతోదరి కనిరి రాజనుమతి వారల్. 7

మ. వనజాతేక్షణ కేళికాకలరవవ్యాజంబునన్ వచ్చి ని
న్నను సారంగధరుండు నీయతులసౌందర్యంబు వీక్షించి మో
హానిమగ్నుం డయి బల్మిఁ బట్టె నని మీ రన్నారటం చెల్లరు
న్వినఁగాఁ బల్కకుమారునిం దెలిసి రండీ యంచు రాజంపినన్.

వ. మేము మానృపాలుకడకుం జని తద్వృత్తాంతం బంతయు
నెఱింగించి. 9

శా. ఏరా యోరి వివేకహీనమతి ద్రోహీ నందనుం డంచు ని
న్నా రా నమ్మిన దంతయుం గలిగె నెం తైన న్నగర్లోనికిం
బోరో రారో కొమాళ్లు వావివరుసల్ బుద్ధిన్ విచారింపకే
గారాబుంబినతల్లిఁ బట్టితివి యోగ్యంబే నిన్నుఁ జూడఁగన్.

క. అని యనుఁ డని యినుఁ డాగ్రహ
మున నంగారకునిచందమున మండుచు నుం
డిన వాఁ డని గట్టిగఁ జెపు
మని మే మెంతయును దూఱ నతఁ డిట్లనియెన్. 11

మ. అమరంగాఁ దనమీఁది నేర మిపు డావా నాపయిం జూపెఁ
దం, డ్రిమనం బి ట్లిడ నేనెనే యయినఁ గానీ గట్టిగాఁ
దెల్ప నా, యమనే యిం కొకమాఱు మీ రడుగుఁడీ య
న్నాఁడు గాఁగాను దో, నను ను మ్మిందు నిరావనిందలు
గడించం దెల్పు నిక్కంబుగన్. 12

చ. అనవుడు రాజదిక్కు మొగ మై యలుకన్ గలకంఠి కంచు గీ
సినగతిఁ బేరెలుంగునను జిట్టుడుకుం గనునీరు సోన మై
చినుకఁగ నేడ్చి యే లగడుచేసెదు రచ్చలఁ బెట్టి యింత యో
వనధిగభీర నాకు నరివారలలోఁ దలవంపు లయ్యెడున్. 13

క. మానముకన్నను హెచ్చా
ప్రాణ మని తెగింపఁ బల్కెఁ బ ట్టిటు నేయం
బూనితి నగుఁ బాటులు నా
కా నీకే సిగ్గు గలుగ దఁట నా కేలా. 14

క. కందోయి చల్లగా నిటు
గం దోయిన్నృపాల లెన్నగా నిఁక నొకమా
ఱందఱముందఱ నీ వని
చిందఱవందఱ యయి గుట్టు చిట్టాడంగన్. 15

క. కయ్యానకుఁ గాల్ ద్రవ్వుచు
గయ్యాళితనంబు మీఱఁగా దగ్గఱి యా

తొయ్యలి యూఁచక యూఁచక
పయ్యెద గొంగును బటాన బయలుగఁ జేసెన్. 16

ఉ. ఆపగిదిం ద్రపారహిత యై కుచరేఖలు చూపనందఱున్
హా పరమేశ్వరా యనుచు నాదల వంచిరి జంత యింతయున్
నావయిఁదప్పుయానిదియు నాదియొ యాతనిచేఁతయా నో కా
దో పరికింపుఁడా యనుచు ముప్పటిముందఱఁబెట్టి వెండియున్.

క. కొడుకువయి నీకుఁ గడుఁ బ్రే
ముడి గావునఁ 'గతకుఁ గాళ్లు ముంతకుఁ జెవు' లీ
వడిగెదవు రాజ నీ కి
క్కడియభిమానమని పలుకఁ గాంతుం దలఁకన్. 18

క. ఇది మాయాపట మనఁ గూ
డదు గద యిఁక సంశయం బెడలఁ జూచితిరే
కద పదపదఁ డని యానయు
విదులం దోడుకొని వచ్చి విభుఁ డలనభలోన్. 19

క. మాతృరిరంసాయుతుఁ డగు
పాతకి దండన మొనర్పఁ బరిమాణం జే
రీతిం జెపుఁ డని సద్బుధ
జాతములం గూర్చి యడుగ జననాథునితోన్. 20

క. విజ్ఞాపనం బొనర్చిరి
విజ్ఞానేశ్వరము చూచి విద్వజ్జను ల
య్యజ్ఞనికరచరణాదుల
కాజ్ఞ నిశావేళఁ జేయ నర్హం బనుచున్. 21

ఉ. ఆతఱి వారిమాట విని యట్లనె నిర్దయవృత్తి నమ్మహీ
నేత తలారులం బిలిచి నేఁడు సుతుం గొనిపోయి కాళ్లనుం

చేతులుఁ గోసి రండనుచుఁ జేముడుటుంగరమిచ్చెఁ గోపమే
చూతురుగాని బిడ్డఁ డని చూడరుగా ధరణీతలాధిపుల్. 22

ఆ. పట్టి నట్టు లాజ్ఞ వెట్టఁ గట్టడి సేసి
నరగ లోని కరిగి శయ్య నొరిగి
యినుఁడు దుఃఖవార్ధి మునిఁగి యుండఁగ నల్ల
యినూఁడు నంత వార్ధి మునుఁగుచుండె. 23

గీ. స్వామినుకుమానికమ్ములు భార మైనఁ
దరణి శరనిధి మునుఁగఁగా నరగఁ దిగిచి
వేయఁ బోల్ పై వసుతతి నారాయణుండు
శా కది కృపీటజాతాప్తిఁ గాంచ నేమి. 24

చ. గగనపయోధి దాఁటి రవిగంధవహాత్మభవుండు రేయియ
న్నగరికుమారియంతికమున న్ప్రభనంబున నిల్చి వచ్చు సో
యుగమున రామచంద్రుఁ డని యాయపరాంబుధిలంకఁ జొ
చ్చి పెల్లుగఁ దరికొల్పునగ్నిశిఖలో యన సంధిలె సాంధ్య
రాగముల్. 25

గీ. లోకములకంట నలమ వేలాకృశాంగి
మిహిరకరరస మూనినమిన్ను పెంచుఁ
గదియ సాంధ్యవిభాదీవకలిక యుడుఁగఁ
బడినకాటుక యనఁ దమఃపటలి నెఱసె. 26

క. చవుదంతి వియన్నదిలో
నవగాహ మొనర్చి చల్లునలవమధులా నా
దివి యాఁచుక్కలచేఁ దగ
దివియలవారిఁ గొని యవుడు తెగువఁ దలారుల్. 27

సీ. రాగి దేరెడుచొకారపునీలిచల్లడం
బులడంబు చీఁకట్ల బలము సేయఁ
గోఱమీసములపైఁ గోపాగ్రరసములు
చిందు ద్రొక్కఁగ మొగాల్ జేవుఱింప
మృత్యుదంష్ట్రి లనంగ మేలైనలోవంక
కత్తు లున్నతభుజాగ్రముల మెఱయ
నళుకుమానుసులగుండెలు గుభు ల్లన ఘల్లు
రను మ్రోఁతగురులు వేటాడుచుండ

ఆ. వీఁక వెట్టి యీల వెట్టుచు బడిబడిఁ
బాఱుతెంచి చుట్టువాఱుకొనిరి
దివ్యరత్ననికర దేదీప్యమాన మై
యతిశయిల్లు రాజసుతుని యిల్లు. 28

వ. అప్పు డందులఁ గ్రందుకొనుసందడిఁ గొందల మంది పరి
జనంబు లేడ్చుచు లోపలికిం బాఱి యబ్బారి యొఱంగిం
చిన నిప్పు ద్రొక్కినచందంబున మిట్టిపడి తొట్టిలం బడిన
పులుఁగువిధంబున నిట్టట్టు తరలి పోఁగూడక యావ్రావి
నవానిగతి నారటించుచు మిన్ను విఱిగి పైఁబడిన కైవడి
ఱిచ్చవడి రాకుమారుఁ డాత్మగతంబున. 29

మ. జననీ నావయి లేనిదోన మిటు లీర్ష్యం దండ్రితోఁ జెప్పి యా
యనకుం గోపము వెంచి త్రుంపు మన నావాఁ యెట్లు
నోరాడ నై,నను జో దా పదసద్వివేకగుణమూల ధర్మంబులం
బోకార్చి యా, మ్మనుజాధీశుఁడు నట్లు సేయఁ దగునే మత్తు
ల్లదా భూపతుల్. 30

క. ఈలాగున ధర్మము ని
ర్మూలంబై పోవు టెఱుఁగ మునుపే యెట కేఁ
బోలే నైతి నయో విధి
యేలా పో నిచ్చుఁ బ్రాప్తి యిటు లుండంగన్. 31

క. కెరలిపడి జనని దూఱుట
ధరణీపతి సనుట వెత్తితిన మీఁక నేలా
పరితాప మొంద నాకుం
గలకంఠుఁడె దిక్కు గాక కలరే యితరుల్. 32

క. అని నిర్విచారుఁడై యా
మనుజేశకుమారుఁ డనుపమానగభీరుం
డనవద్యశుభాకారుం
డనిమిషగిరిధీరుఁ డున్నయంతఁ దలారుల్. 33

క. రాసుతుఁ డని తోడెఁబడఁ దెగి
గాసిని బెట్టి కడియూసఁ గాచుక మన మీ
మోసాల నున్న నెక్కడ
మోసా లౌనో యటంచు ముంచినభీతిన్. 34

క. క్రిక్కిఱిసి నగరిలోనికిఁ
జక్కన మురదురన చొచ్చి చనుచో నేమిం
జెక్కు నెమర్పక యుండెడు
నక్కొమరునిఁ గాంచి వార లతిదుఃఖితులై. 35

ఉ. కానకుఁ గొంచుఁబో యిపుడు గాళ్లను జేతులు గోయఁ
దంచు లో, నూనినకిన్క రాజు ముదుటుంగర మిచ్చెను
మాకు బుద్ధి యే, మానతి యిందు మీ రనిన నట్లనె

నేయుఁడు గొంక నేల రాజాన యతిక్రమింపఁ దగునా యని
యాదృఢచిత్తుఁ డాడినన్. 36

ఉ. ఏమొడఁ గోపగించి ధరణీశుఁడు గొల్చినవారి నేక్రియం
జేయుఁ డ టన్నఁగా దనక చేయవలెం గద యన్న నట్టిటుల్
రాయిడి చేసి కర్కశపురజ్జువుల న్నవమోహనైకరే
ఖాయుతదేహునిన్ విఱిచి కట్టి రయో పెడచేతు లంటఁగన్.

క. చిందె నట హారములు దెగి
క్రొందెలిముత్యములు పెన్నెఱు ల్విడి విరుల్
జిందెను మును సింగారము
చిందుచు నున్నాఁ డటంట సిద్ధము గాఁగన్. 38

గీ. ఇట్టు లారాచపట్టిని బట్టి చాల
గొట్టు సేయుచు నడురేయిఁ గొంచుఁ బోయి
నఱకుదు మటంచు నవ్వా డానగరికడన
యుంచి వా రంత నంతగా నుండి రంత. 39

గీ. అదురుగడ గాఁగ నవ్విధం బందుఁ దెలిసి
బెగడి యేడ్చుచుఁ జేతులు పిసికికొనుచుఁ
జెమ్మరించుచు నోయమ్మ చెల్ల యేమిః
సేయుదుమొ యంచు రత్నాంగిచెలులు మిగుల. 40

క. తల వీడఁ బాఱి తమిగా
దిలియేలికసానితోఁ దదీయవిధంబుల్
దెలియఁగఁ జెప్పిన హా యని
నిలిచిన నిలువునన యొరగి నేలం బడియెన్. 41

గీ. నోరఁ దడి లేక యప్పు డానీరజాక్షి
కంటఁ బుట్టెడుకన్నీరు గాఱఁ బొరలి

పొరలి యేడ్చుచునుండ నట్లోటు కేల
కస్తిపడె దమ్మ యని యెత్తి కుస్తరింప. 42

క. అవ్వాడు దెలిసియు మదిలో
ముప్పిరిగొనుపుత్రిమోహమున నకియలు తేఁ
గవ్వెకొని వెంట రాఁగా
నప్పావనచరిత మహీతలాధిపుకడకున్. 43

మ. జిలుగుంబయ్యెదకొంగు జాఱి వెనుకన్ జీరాడ ముత్యాలపే
రులు వక్షోజతటిం బుటం బెగయుచుం ద్రోపాడఁ జన్నుల్ కటి
స్థలిపై వేసలి మొగ్గ వ్రాలి నడుగుల్ చండింప నేత్రాంబుజం
బులు గన్నీట వసంతమాడ నరిగెం బూఁబోఁడి ఖేదంబునన్.

క. అరుగునెడ నంతిపురమున
నరవిరిపాన్పుపయి నొరగి యావల ధరణీ
శ్వరుఁడును నీవల నొకయం
తరువునఁ జిత్రాంగి చెలులుఁ దా నుండంగన్. 45

గీ. అనఘచారిత్ర యెవ్వ రే మన నొకింత
గరలని సుశీల నంవన్న గేస్తురాలు
అత్తరుణిఁ జూచి యపుడు నో రెత్తి పలికెఁ
దాళవచ్చునె పుత్రివాత్సల్య మచట. 46

సీ. మగనికూరిమి గల్గి జగములో మిక్కిలి
వన్నె కెక్కినయట్టివారు లేరె
యిల భోగభామినుల్ కులభామినులకంటె
మీరఁగా నడచినవారు లేరె

సవతిపట్లను నీసు సవరింప కేవట్ల
గారాబమునఁ బెంచువారు లేరె
నెనరుతోఁ బినతల్లి యని కొమాళ్లింటికి
వచ్చిన దయఁ జూచువారు లేరె
గీ. తగునె యక్కట బుధనుతోదారగుణవి
రాజి సన్మార్గవర్తనఁ దేజరిల్లు
పరమసాధువు సారంగధరునిమీఁద
నొకటికిఁ బదాఱు గల్పించి యో లతాంగి. 47

చ. పడుచుఁదనాన వచ్చి నినుఁ బట్టి పెనంగె నటంచు లేని యా
గడములు గొన్ని యంగమునఁ గానఁబడఁగ సవరించి యీసు
చేఁ, దొడిఁబడఁ బోయి ప్రాణవిభుతో నెఱిఁగించి తెగించి
వాని నో, పఱఁతుక యాజ్ఞ సేయు మని పంచితి వెంతటి
కెత్తుకొంటివే. 48

చ. పొలఁతుక లెస్స యున్న నొకపూఁటయుఁ జూడఁగఁ జాల
వీవు మా, యల కొడిగట్టితెంతటిగయాళివి బేరజపుఁ బిచా
రముల్, దెలియనివాసపైఁ గలవి లేనివి చాల ఘటించి తం
డ్రిబి, డ్డల కెడ సేయఁ జూచి తకటా మది నీ కిది యెంత
దోసమే. 49

చ. కఱకుఁదనంబుతోడఁ గనుగందని యాత్మఁ దలంప వైతి వి
త్తెఱఁగు వినం గలుక్కు మనదే పగవారిమనంబు వెన్కముం
దఱలను బిడ్డఁ బాప మమతం గని పెంచినదాన వైనఁగా
యెఱుఁగుదు గొడ్డురాల కిల నెక్కడిమోహము లెంచి
చూడఁగన్. 50

క. పినతల్లని పెనువఁగ నో
పినతల్లని గాన వచ్చి పిలిచిన నయ్యో
కనికరము లేక వానిం
గని కరము నిరాపనింద గట్టం దగునే. 51

చ. కటికిమనంబుతో నిటులఁ గల్లలు చెప్పిన నాతఁ డైనఁ దాఁ
గటకట యిట్టివాఁ డవుచు గాఁ డని రెండును నిశ్చయింపకే
యెటువలె నాజ్ఞవెట్టు మనెనే తరళాక్షి కుమారుఁ డంచు న
క్కటికము లేదె ఱాఁ జెవులె కన్నులు రాజులకుం
దలంపఁగన్. 52

ఉ. ఏనడినన్న మానిసివొ యేమి యెఱుంగవు పాఱుపట్టివే
వేసర కిన్ని నేరిచితివే మటుమాయలసీలి కాన యో
మూసినము త్తెమై వెలుఁగు ముద్దుఁగుమారునిమీఁద నెట్టుగాఁ
జేసితి వింత మచ్చరము చెల్లు నటే మఱి యీఁడు దానికిన్.

క. అని తా నాడినమాటలు
విని తాళఁగ లేక బిగువు వెలయఁగ నపు డ
వ్వనితామణి యిట్లనియెన్
జనితామర్షమునఁ జూపు జంకెనఁ జూపన్. 54

చ. జలరుహనేత్ర నన్నిపుడు సారెకు దూఱుచుఁ గేరి నిక్కు
చున్, నిలుగుచు విఱ్ఱవీఁగుచును నిక్కము గాఁగను నాతఁ
డేమియున్, దెలియఁడు సాదుబిడ్డఁ డని నేరుపుమాటలఁ
దేల నాడి గా, దిలిసుతుచేఁతఁ జక్కటులు దిద్దెద వెంతటి
నంగనాచివే. 55

ఉ. వేదులు వల్కిన న్నదర వ్రేయఁగఁ జూచెద విందు నంతయుం
జేదలు లేరు నీవు కదుఁ బెద్దఱికా ల్పచరించి యూరకే

వాదులు చేసి డేల చెలువా యవుఁ గా దనువారు లేరఁటే
సాదువిసాళి నీదుతనుజాతుఁడు వాఁ డలపిన్న పావఁడే. 56

ఉ. ఎంతకు లేఁడు బాలుఁ డనియే పచరించెద వింతె కాక నా
చెంతకుఁ జేరి నీకొడుకు చేసినచేఁతఁ దలంప నైతి వో
కాంత నిజంబె యేరికిని గాశికిఁ బోయినసుద్దులే ప్రకా
శింతురు గాని యానడుమఁ జేసినదోసము లెంచరే కదా.

ఉ. ఏల బజారులంతు లివి యెవ్వరు మెత్తురు నోరిలోపలన్
ప్రేలిడినప్పుడుం గఱవ నేరఁడు నీసుతుఁ డడ్డపావ గాఁ
డేలలితాంగి నీ సనక యే రిఁక నందురె యాయెఁ బొమ్ము చా
ల్బాలును వ్రేళ్లనందులను జాఱెడువారలు లేరి యెవ్వరున్.

క. నూనుఁ డసి చాల నెంజలి
యానెదు గా తల్లి దోన మన కిటు బలిమిన్
బోనీక పట్టి పెనఁగిన
వానిన్ మఱి యేమి సేయ వలయుం జెపుమా. 59

వ. అని పలికినచిత్రాంగిపలుకులు చెవులకు ములుకులపోలికఁ
గీల్కొన నచ్చిలుకలకొలికి యులికిపడి యాచెంత నున్న
మహీకాంతునిఁ గని యి ట్లనియె. 60

క. మతకరిమాటలు చెవి నిడి
గతకల్మషుఁ బుణ్యచరితుఁ గారణజన్మున్
సుతుఁ దునుమఁ దగునె ముద్దుల
రతనమ్ము నయో యి దేదొరతనమ్ము నృపా. 61

చ. పెనఁగినఁ బోవ నీక పసిబిడ్డఁడు వాఁ డఁట యమ్మచెల్లగా
దనఁ దను నంట వచ్చె నఁట తక్కినమాట లిఁ కేల చూచి
యున్, వినియు నెఱుంగ మయ్య యివి వింతలు చెప్పెడివారు

చెప్పినన్, వినియెడువారి కైనను వివేకము దా వలదా యొ
కింతయున్. 62

మ. తొలుతన్ రాజులు భోగకామినులయందున్ మోహితుల్
గారొ యిం, పౌలయున్ వారి కపారమైనధనమీరో యందు
కే మిట్లు పు, త్రుల దండింపఁగ నిచ్చు వారి విన మెందున్
నేఁడు చిత్రాంగి మం,దులు నీకుం దల కెక్కె నాఁ బరవశా
త్ముల్ గారె కామాతురుల్. 63

ఉ. అక్కట చూడఁ జాల కటు లాకుటిలాలక మాయ వన్ని దు
ర్వాక్కులు దెల్ప వాని కిటువంటిగుణంబుల నేనెఱుంగ నా
యొక్కడిమాట పొమ్మనక యీ వది నిక్కము చేసి బిడ్డ న
య్యొక్కని నేఁడు చంపఁగ నయో దయమాలి తెగింపఁ
జెల్లునే. 64

క. ధరణీపతు లే యొకటియుఁ
బరికింపక యిట్టు లదయభావమున ఘటిం
తురె యౌఁ గద 'రాజ్యాన్తే
నరకం ధ్రువ మ'నిరి తొంటినయమార్గవిదుల్. 65

చ. చలమునఁ జెప్పుమాటలు నిజం బని కానక కన్నవట్టి ని
ర్మలు వధియించె నింతదయమాలినవాఁ డని లోకులాడరే
వలపున స్త్రీలబుద్ధి వినువా రొక రేఁ గద తేరినట్టివా
రలు గలరా వివేకము కరం బిటు లయ్యె నిదేల వల్లభా.

ఉ. ఇచ్చక మాడ నిట్టి వెలయింతుల నెందఱనే గడించుకో
వచ్చుఁ గుమారుఁ డిట్టిగుణవంతుఁడు గల్గఁ డెఱుంగఁ జెప్పి
తిన్, మచ్చర మేల యింక నయినన్ విడిపింపఁగ రాద

యంచు లో, హెచ్చిననెంజిలి న్నగువ యెమ్ములు చిల్లులు
వోవ నాడినన్. 67

గీ. మదిని ద్వేషంబు కోపంబు మల్లడిగొన
నిలువ కట రాగ మతనికన్నుల వసించెఁ
గటుమరలఁ జేరె నవు డనుకంపమహిమ
చనుని దుర్జనసంగతి సాధువులకు. 68

ఉ. ఏనటు వేఁటఁ బోవఁ గని యిందులకున్ వెలి కావగించియుం
తైనను లేక చేయ నగునా తగునా యన కింత నేనెనే
వానికిఁగా వహించుకొని వచ్చితివా యతివా కులోద్భవాఖం
డో నఁట బుద్ధి దా నెఱుఁగఁ డందమె యందమె యిట్టిచం
దముల్. 69

చ. అది మటుమాయలాఁడి యని యంటివిగా యొకనాఁడు
రానివాఁ, డమరుగడం దదీయనిలయంబున కేటికి వచ్చె
నైన నిం, పొదవినప్రేమచే నచట నుండఁగ వచ్చెను వాఁడు
పోవ ని, మ్మదియు నిజాంశుకంబు తగు లౌటకుఁ గారణ
మేమి దెల్పుమా. 70

క. జనపతి యా లని బిడ్డని
యనుఁగుంజుట్ట మని చూడ నగునే యొందున్
దునియలుగ నాజ్ఞ వెట్టక
నెనరున మఱి సేయరానినేరము సేయన్. 71

చ. అనిరొకయించు కైన నఁ దనకాస్పద మిా కతఁడాడఁజూచి మా
నిని యిటుఁ గూడ వానిపయి నేరమి యూరక మోపఁ జేసితో

జనవర నిక్కమౌ నవును నభ్యయు నీప్రియురాలె వాఁడె దు
ర్జనుఁడు వెమల్ల వందిరియు రాజులమాటలు నిక్కమౌఁ గదా.

చ. అడవుల కేఁగి యాకలమ్ము లైన భుజించెద మయ్య దీమసం
బెడలఁగ దూరదేశముల కేనియుఁ బోయెద మయ్య కోడలుం
గొడుకును నేను రాచసిరికూటము లప్పుడె వచ్చె మాకుఁ జా
ల్విడువుఁ డనంగదయ్య నవవిభ్రమమోహనకోమలాంగునిన్.

గీ. అని యువుడు నిల్పరాని మోహంబుకతనఁ
దనదుప్రాణేశ్వరుని పదద్వయముమీఁద
వేగ తా నడ్డపడి మైన వేఁడుకొనదఁ
గాక యని చేరఁ జనుదెంచుకడఁక యెఱిఁగి. 74

శా. నామీఁ దాన సుమీ మ తేమి యనిన న్మా తాడఁగా
వచ్చినన్, వామాక్షీ యతిఘోరపాతకునిఁ గావం జెల్లునా
వాని నీ, వేమేఁ జెప్పిన వింటుఁ గాని విన నే నీమాట హో
హో మ్మనన్, మోమో టించుక లేక యొంతకతివాత్మల్
రాజు లూహింపఁగన్. 75

గీ. అనిన గజయాన పతియాన కతిభయాన
క క్రియానల ధాయ్యానయక్రమగతి
యాన గజగజ వడఁకి కయాన తత్ప్రి
యాననము గని తాల్మి నయాన నవుడు. 76

క. మనసు నిలువఁ జాలక కడు
వునఁ బుట్టినదోసమునకుఁ బొగులుచు వేఁడం
జను దేర నానఁ బెట్టితి
వని లే దిఁక వాని వ్రాఁతఫల మిటు లుండెన్. 77

క. అని చాల ఖిన్నురాలై
మనమునఁ దిర వేయఁ బుత్త్రిమమతాంబుధి ని
ల్చినచోట నిలువనైఁవశ
వనితామణి నగరు వెడలి వచ్చుచు నంతన్. 78

ఆ. భామలార రండు నాముద్దుతనయుండు
వేఁడి వేఁడి యనుచు వేఁడి వేఁడి
వేఁడి వేఁడినీరు వెడఁదకాటుకకంటి
కొలుకులండ మాటి కొలుకుచుండ. 79

చ. వల దని మీార లైన నొకపాల్ దెలుపం గద రయ్య యాలి
మా, టలు విని యన్గుఁబట్టి నకటా తెగటార్చిరె యంచు నా
మె పెద్దలఁ గని పుత్త్రిమోహమున దైన్యపడం గడు రాజు
మొత్తగా, నలమొగసాలకు న్వార యఁటన్నది నిక్కము
గాఁగ నయ్యెడన్. 80

మ. తొలఁగం ద్రోయఁగ రాక మూఁకలయి వీథు ల్నిండియు
న్నమ్మల, క్కులు తన్నుం గని పైన పైన పడుచుం గన్నీళ్ళతో
వెంట రాఁ, జెలికత్తెల్ ముసు గల్గుమార్గము బయ ల్సే
యంగ రత్నాంగి గా, దిలిగారాబుఁ గుమారుఁ డున్నకడ
కేతెంచెన్ నితాంతవ్యథన్. 81

సీ. సుతుఁ డట్టివాఁడు గాఁ డతివమాటల కేమి
యని తాళఁ డాయె రా జనెడివారు
నవ్వరిమన మెవ్వఁ డెఱుఁగు నన్నము పున్న
మును దేవుఁడె యెఱుంగు ననెడివారు
విభుఁడు ధర్మాధర్మవిధము కానక చేసె
హా యెంతయన్యాయ మనెడివారు

స్వామి యయో పగవారికి నిటువంటి
యాపద రావల దనెడువారుఁ

గీ. కపట మెఱుఁగవు గోలవు కదర యన్న
యెట్టు వచ్చెర నీకు నేఁ డిట్టిపాటు
లనుచు సారంగధరుఁ జూచి యమ్మలక్క
లపుడు కన్నీళ్లు గలవార లయిరి పురిని. 82

సీ. ఉపకారమే కాని యపకార మెన్నఁ డ
లంచఁ డయో యెంతమంచివాఁడు
మనసు చూతె మటంచుఁ దను నే మనిన నవ్వుఁ
గాని కోప మొకింత లేనివాఁడు
మదిలోన నెవరి కెయ్యది యిష్ట మది యట్ల
నలరించునుచితజ్ఞుఁ డైనవాఁడు
భువిఁ గలఁడా యిఁకఁ బుట్టెను పెరిఁగెను
వారిలో మఱి యిటువంటివాఁడు

ఆ. పరమసాధు వనుచుఁ బలుమాఱు సారంగ
ధరునిగుణము లెల్లఁ దలఁచి తలఁచి
పౌరజనము లెల్లఁ బసిబిడ్డలాదిగా
వగచి కస్తిపడనివారు లేరు. 83

గీ. జిత్తులకుఁ డొంకి యగునింద్రజిత్తుచేత
నలయురగపాశబద్ధుఁ డై యలయునట్టి
రాముతోడన మిగుల గారాముతోడఁ
బెంచినకుమారుఁ గాంచి పెం పెంచి కనలి. 84

మ. అపు డమ్మానిని యెంత నేసితివె చిత్రాంగీ యటంచుఁ
జోకా, రపుఁగేల్దమ్ముల నగ్ర కుంతల తటీ రాకా నిశాకాల

క, క్ష్యవమాన్యంబున మోఁదికొంచు సుతుపై నుద్బాష్ప
మై వ్రాలె నం, దుపకంఠ క్షితి బద్ధ తర్ణక దిదృక్షోద్రిక్త
ధేనుక్రియన్. 85

ఉ. రంగ దపార మోహ జలరాశి మునింగి రహిం దొరంగి ర
త్నాంగి యొకింత సేపటికి హా సుకుమార కుమార నేఁడు చి
త్రాంగికి నప్పగించుకొంటికా నవమానములన్ భరించి వే
డ్కంగని నిన్నుఁ గూరిమి గడల్కొన గోమున నెత్తిపెంచుటల్.

సీ. బహుభూషణధురీణ బాహువల్లరులకా
కఱకుముప్పిరిత్రాళ్ల విఱిచికట్లు
మృగమద శ్రీగంధ మిళితదేహమునకా
గాటంపుఁగెంధూళి కప్పడములు
శిబికావతంస రాజిత పదాబ్జములకా
యీడువుతోట్రుపాటిల్లిదములు
జాతి చంపక దామ వీత కేశములకా
యట్టెఁగుజీరాడు నచ్చికములు
గీ. నెండకన్నను నీడకన్నెఱుఁగకున్న
పుట్టుభోగికి నయ్యెఁబో యిట్టి వెతలు
కడుపు దరికొనదా వీనిఁ గన్నయపుడె
యన్న యెటు లోర్తురా ననుఁ గన్నతండ్రి. 87

శా. నిన్నున్ సద్గుణవంతుఁ డంచు నెవుడు న్వేనోళ్ల మెత్తుఁగదా
యన్నా నేఁ డిది యేమి నేసితివి యేలా పుట్టె నీదూఱు నీ
కిన్నాళ్లే నిది చెల్లఁబో జననిగాదే యల్లచిత్రాంగి దా
నన్నుం జూచినకంటెఁ జూడ వలదా నామాఱుగా నాయమన్.

ఆ. పరులమర్మ మెత్తి పలుకనివా రన్య
భామినులకు నాసపడనివారుఁ
దలఁచి చూడఁ దేవతాసమాను లనంగ
వినవె నీతి యేల వేదు రైతి. 89

క. పొలియుటకు నేమి యెందున్
గల దందుకు వగవ మది జగన్మోహనకో
ములుఁడ వగునీకు నీవిధి
నలచతురాననుఁడు వ్రాయ నగునా యకటా. 90

క. నానావిభవములం దగ
నే నినుఁ జూతు నని యున్న నిట్లాయె నయో
తా నొకటిఁ దలఁప దైవము
తా నొక్కటి దలఁచు ననుట తథ్యం బయ్యెన్. 91

సీ. ఒకమంజువాణి పాయక మొగంబున వ్రేల
సొంపొంది సురసేవఁ జొక్కువాఁడు
వాసిగాఁ బంకజాతాననుం డనునుడి
వడివాఁడు రాజసప్రకృతివాఁడు
పాలుపా లనుచుండఁ బసిబిడ్డల హరించి
దండ్రికి ద్రోహంబు దలఁచువాఁడు
దా నదాసత్త్వవర్తనుఁడు నేఁత వికారి
తన మరాళగతి యేతఱిని విడఁడు

గీ. నలువ నలువగఁ జూడఁగాఁ దులువ గాఁడె
యతని ననఁ బనియేమి లోకాధిపత్య
మేచి యందఱిలోఁ దల యెత్తికొనెడు
నటులఁ జేసినయీశ్వరు ననుట గాదె. 92

మ. అని శోకించుచు నున్నతల్లిఁ గని యమ్మా నేను జిత్రాంగి న
ట్లని నీమూలముగనే దలంపుకు మరులొన్వటిల్లి యాయమ్మ న
న్నెనయన్ గోరిన నియ్యకోక కడకే నేతెంచితిఁ గాని పా
వని యేదోసము నేనెఱుంగను మనోవాక్కాయకర్మంబులన్.

ఉ. అమ్మరో పోలుపొం దెఱుఁగ కమ్మనుజేశ్వరుఁ డాలిమాట ని
క్కమ్మని కోయఁ బంచె నరగన్ సభవారు నుపేక్షసేసి నా
యమ్ము దలంప కిచ్చకమె యాడిరి యేమనవచ్చుఁ గన్న మా
పాప్మున నీకుఁ బోదుగను రాత్రిఁ దలంకుచువచ్చి తియ్యెడన్.

గీ. చెల్లఁబో నీకు సాధ్వీమతల్లి వైన
తల్లి కీదళ్లు వచ్చెఁగా దన్నుఁ గనుట
వల్ల నీ వల్లధారుణీవల్లభాజ్ఞ
మీఱి యీరీతి వచ్చుట మేరఁ టమ్మ. 95

చ. అడలకు మమ్మ నీవు కల నైనను రాజును దూఱకమ్మ యే
యెడల సపత్నితోఁ జెలిమి యించుకదప్పకుమమ్మ నాదునం
గడిఁ జరియించు నాదుచెలికాండ్రను నావలెఁ జూడవమ్మ యిం
పడరఁగ నన్నిఁక న్మఱవవమ్మ విచారము మాని మానినీ.

క. జననీ విచ్ఛేయుము నీ
వనుచున్ సాష్టాంగవినతుఁ డై తేవనిచో
ననుఁ గఱుదులపో వగుతన
యనుఁ గరుదులబిడ్డఁ జూచి యవనతకర యై. 97

క. తేవోయి యన్న రేపటి
దీవన నేకోదువ లేక దీర్ఘాయుఁడ వై
దేవునికృప వర్ధిల్లుము
నీ వని దీవించి మిగుల నగు లుప్పొంగన్. 98

ఉ. కందుఁ గదయ్య నీమురువు గన్నులపండువు గాఁగ నంటినం
గందుఁ గదయ్య నీతనువు కౌతుక మొప్పఁగ నీదుప్రావు నేఁ
గందుఁగదయ్య యంచు నినుఁగన్న సపత్ని సహింపదందుఁ బో
కందుఁ గదయ్య యేల వినవైతివి నావచనంబు పుత్త్రకా.

సీ. చంద్రోదయం బైన చందాన నీరాక
  గన్నులు చల్లగాఁ గాంతు నెపుడు
నినుఁ గొండఁ గాఁ జూచుకొని యేవిచారంబు
  లేక యుండుదు నాత్మ లేశ మైన
నిసుమంతదడ వైన నీవు రాకుండిన
  నది యేమొ రాఁ డని యెదురుచూతుఁ
దెలియఁ జూచినయెడ దృష్టి దాఁకునో యని
  వేడ్క దీఱఁగఁ జూడ వెఱతు నిన్ను
గీ. నెటువలెఁ దరింతు నీరూప మెచటఁ గందు
నీ విఁకను వత్తు వని యెందు నెదురుసూతు
మనసులో నిన్ను నేలాగు మఱవ నేర్తు
నీవు లేనిది యొక బ్రతు కే కుమార. 100

క. తనయాత్మకు వ్రేగాయెని
తనయా యిపు డెంత నేనె దైన మయా నిన్
తనయానిక నెటులఁ దరిం
తనయార్తిని నే నభాగ్య నగుజంత నయా. 101

సీ. జననవేళలు సూచి ఘనుఁ డౌ ననిరి గాని
  వెలయ లేఁ డని నాఁడె తెలుప రైరి
కరము రేఖలు సూచి ఘనుఁ డౌ ననిరి గాని
  ప్రబల లేఁ డని నాఁడె పలుక రైరి

గతిలక్షణము నూచి ఘనుఁ డో యనిరి గాని
    యీడేటిఁ డని నాఁడె యెంచరైరి
యనుపమాకృతిఁ జూచి ఘనుఁ డో యనిరి గాని
    కడతేటిఁ డని నాఁడె నుడువరైరి
గీ. కటకటా నమ్మఁ దగ లేదు గ్రహబలంబు
లేదు సాముద్రికము లేక లేదు చిన్న
లేదు ఘనగాత్రమహిమలు లేదు సుద్దు
లంచు రత్నాంగి సుతుఁ జూచి యులమటించు. 102

క. పలవించుఁ బల్లటించుఁ
బలపల కన్నీరు నించుఁ బసివాఁ డంచుఁ
విలపించుఁ బొలు పెంచుఁ
దలవరులకు నప్పగించుఁ దల యటు వంచుఁ. 103

చ. కనుఁగొని మూర్ఛిలుం దెలియు గాసిలు నోదలయాఁచు
నేఁటితో, నిను నెడఁబాసి పోవలనె యని యక్కునఁ
జేర్చుఁ బోదునా, యను నటుఁ గొంతపోవు నుసురంచు
వెసం జనుదెంచుఁ దొట్రుపా, టెనయు లతాంగి కన్నకడు
పేగతి నోరిచి యుండు నక్కటా. 104

క. ఇటువలెఁ బెక్కుదెఱంగుల
నట వనటఁ దొలంగి రాక యాటటపడఁగాఁ
దటుకున నిటు రా జెఱిఁగిన
నటమట మగుఁ గార్య మనుచు నాళీజనముల్. 105

ఉ. చేడియ రమ్ము వెన్నెలయఁ జీఁకటివంటివి నుమ్ము మేలునుఁ
గీడును గొంత కాలము సుఖంచినవార కృశింతు రాత్రిమై

నాడిక లొందువార సుఖ మందుదు రోడలు బండ్ల వచ్చుబం
డ్లోడల వచ్చు నీకు నిటు లూరక చింతిల నేల మానినీ. 106

వ. అని యూఱడిలం బలుకుచు నిరుగడలఁ జేతులు పట్టి తిగువం దిగువం బడియున్న మగువం దెగువఁ బ్రౌఢసఖీవారంబు బలాత్కారంబున నెట్టకేలకుఁ బట్టి తీసినఁ బట్టి నెడఁబాసి గాసి యగు నెగులునందనుం గనుంగొని పురజనంబులు పురపురం బొక్కుచుఁ బురస్కరింప సత్వరంబ ఖిన్నత్వ మొంది మందిరంబునకుం జని తనుజాసి గుణబృందంబుల డెందంబునం దలంచి నోరు గాయ వడఁగ నద్దేవి పరిదేవనంబు గావించుచుండె. నంత నాక్షణంబున నగరరక్షకు లక్షీణనిశితకౌక్షేయక ప్రకాండ ప్రచండభుజాదండులై దండధర కింకరుల ననుద్దండత గండు మెఱసి రసామండలాధిపకుమారుం గొని పోయి నిజళితనిషాణ రణ శబ్దగుణవారణాహ్వాన సంవిధాన సూచక మస్తకోపరిన్యస్త ప్రత్యాకుంచిత హస్తప్రశస్త్రాద భ్రివిభ్రిమ ధురంధర దిక్కూలంకష సింధుర ఘీంకార సంకులంబును నక్షుద్ర మాధురీధురీణ క్షౌద్రలిలిక్షు జిహ్వావల్లవాగ్ర చాప లాచ్ఛభల్ల ఖర నఖరభల్లముఖవిదళిత బహు నాకుకువార ముహుర్ముహు ర్బహిర్నిర్గళ త్సాసర్గళ కుండలి మండలీ గ్రసన వ్యసన సముల్లసద్ద్వనమయూర కేకాకుల వ్యాకులంబును ననేకోలూకముఖ త్రోటికోటి త్రుటిత కోటర నిద్రాణ కరటకు లోడ్డయన గరుత్పుటల పటపటార్భటికా విఘటిత నిద్రాతంద్రా విద్రావి కపి కంపిత శాఖిశాఖా సహస్ర పరిపతిత పరిణత ఫల రసప్రపూర పూరిత నానా లతాలవాలవలయంబును బ్రవృత్త సంవర్తసమయ సము

న్నిద్ర సముద్ర సలిల గాధావగాహ దుర్విషహ సర్వంసహా సముద్ధరణచణ శాంబరీకిటి విడంబనాడంబర లంపట ఘోరతర ఘోణానిఖాత క్ష్మాతలగర్భ నిర్భరబల స్తబ్ధరోమస్తోమాస్తోకనిర్ఘాతపాత స్ఫీతభీషణ ఘుర్ఘురనిర్ఘోషణా చంకంవ్యమానద్రుమపరంపరా భయంకరంబును దుర్ధర్షత రామర్షి ప్రపంచిత చపేటికా నిహాత బహుళ హరిణ గణ గళగళిత రుధిరధారార్ద్రిత చరణవిన్యాస దీపిత నిజపద్ధతి నివేదిత వ్యాఘ్రసమూహ దురవగాహంబును నై సత్త్రంబు గావున సకలద్విజాశ్రయం బై వనంబు గావునఁ బుండరీకనిలయం బై కాననంబు గావున సకలాగమరమణీయం బై కుంజరహిత స్థలంబు గాకుండియుఁ గుంజరహితస్థలం బై సుమనస్స్థానంబు గా కుండియు సుమనస్స్థానం బై పల్లవాగమ్యంబు గాకుండియుఁ బల్లవాగమ్యం బై యొప్పు నక్కాంతారంబు సొచ్చి యచ్చట సకాలసంధ్యారాగపదభ్రంకష చిటాచిటార్భటీ సట చ్ఛటులపావపావకోత్కీలలం బైన కుత్కీలంబునోలంబున నిల్పి తా మంతకు ముందుగ నృపసత్తముచేత మూఁడుత్తరములుఁ గొన్నవా రగుటం జేసి యానత్పురుషారాధ్యుని వధ్యశిలమీఁద నునిచి యయ్యెడ.

సీ. హిమశైలజాజానియెదురుకట్లకుఁ బోని
యలయించువిలుకాని చెలువువానిఁ
గళలు వెచ్చము గానికలువనెచ్చెలి కాని
మురువుఁ గిమ్మన నీనిమోమువానిఁ
గనటు లేనికడానిపసిఁడి నించుక యేని
నరకు సేయనిమేనిచాయవానిఁ

కలికితుమ్మెద యాని నలుఁగనివిరిఁ బోని
ములకప్రాయముఁ బూని యలరువానిఁ

గీ. కరకరనిశాని ముఖవిలోక ప్రవర్ధ
మాన మోహ పయోరాశి మగ్న యువతి
జన హృదయ సంగతాంగజ జ్వలన సామి
ధేని యగువానిఁ జెలుతుకతేనిఁ జూచి. 108

క. ఎటువలెఁ దునుమఁగ వచ్చున్
కటకట యీతలిరువంటికరపద మనుచున్
జొటజొట కన్నీ రొలుకఁగఁ
కటకటపడి విన్నఁదనము గడలుకొనంగన్. 109

ఉ. ఉన్నతలారులం గని ప్రియోక్తుల నాతఁడు మీరు నాకు నే
నెన్నఁడు మీకు నెగ్గు ఘటియించుట లేదుగదా నృపాలుఁడో
మిన్నక యాజ్ఞ వెట్టుఁ దన మీఱఁగ వచ్చునె మీకు నేటికీ
ఖిన్నత నొందఁ జేయఁ దగుకృత్యము సేయుఁ డటంచుఁ
బల్కినన్. 110

చ. తలఁపుము నీకు నిష్ట మగుదైవము నావుడుఁ దల్లిదండ్రులన్
దలఁతు నటన్న నిర్దయతఁ దామె తెగించిరి ధర్మదేవతన్
దలఁచెదనంటినా యనఘు దండ్యునిఁగా నొనరించెఁ దల్లిదం
డ్రులు నిఁక దైవముం దన కుదుప్రభు శేఖరుఁ డేతలంపఁగన్.

చ. అని హృదయాళుఁ డాయన దయాళునిఁ గాలుని నంహ
రించి మిం, చినఘునునిం గరంబు విలసిల్లఁగ దివ్యపదం బొ
సంగువే, ల్పును బరమేశు శంకరుని లోకశరణ్యుని భక్త
వత్సలుం, బెనఁగొనుభక్తి హృత్కమలవీథి దృఢంబుగ నిల్పి
యుండఁగన్. 112

గీ. ధర బహుళపక్షమునఁ గదా కరపదంబు
దఱుఁగవలయును సారంగధరున కరయ
గతబహుళపక్షమున నలకరపదంబు
దఱుఁగ వలసెను సారంగధరున కపుడు. 113

గీ. వాఁడికత్తుల నెత్తురు వఱద గాఁగ
హర మహాదేవ శివ యని యతఁడు వల్కఁ
దఱిగి తలవరు లావిపత్కరుఁడు గాని
రాసుతు విపత్కరుఁడుఁ గాఁగఁ జేసి రపుడు. 114

ఉ. లా వగు నట్టిదుర్దశయలంత సహింపఁగ లేక యశ్రుధా
రావళి గాఱ హా జనని హా జనకా యని బిట్టు గాఁగ వా
పోవుచు జొత్తుపావ యనఁ బొల్పగు దేహము రక్తసిక్తమై
భూవరసూతి కీలెడలుబొమ్మవిధంబున వ్రాలె భూస్థలిన్. 115

గీ. అతఁడు వడియెదురవస్థ కాత్మఁ బొగిలి
కొంతతడవు నికుంజంబుపొంతకుఁ జని
తాంతతనుఁ డై నయతనివృత్తాంత మెల్ల
నరసి పోదము గా కని యటఁ దొలంగ. 116

చ. తలవరు లేఁగ లేఁగఫులితండము నెత్తుటిగాలుకై హాళా
హాళిమెయి రాఁగ ఊఁగ లయినట్టివృకంబులు క్రొంబొదల్
రొదల్, చిలుకుచు నీఁగ సీఁగలును జీమలు దొంతరగాఁగఁ
బైపయిఁ, బిలపిల ముఱాఁగ మూఁగవలె వెగ్గలి వల్కఁగ
లేక వేదనన్. 117

క. సొమ్మసిలి కొంత తడసినఁ
గ్రమ్మఱఁ దెలివొంది లేచి కం దెఱచి సమీ

పమ్మున నెవ్వరిఁ గానక
నుమ్మలిక లెసంగ నసువు లూటాడంగన్. 118

చ. అలఁతి సహింపరాదు తెగటార్చురు రం డిపు డెందుఁ బోతిరో
తలవరులార మీ రయిన దగ్గఱ వచ్చి వధించి పోవరే
యలమట కోప నోమృగములార యహో దవకీలలార తీఁ
బొలియఁగఁ జేయరే వెతలఁబొందఁగ లేననిపోయె నేమఱన్.

గీ. కుపితమానసుఁడై వృథా కోయఁ బనిచె
నకట యిటువంటికుక్షిభుఁ డెందైనఁ గలఁడె
కాలుచే గోఁతఁ బడలేక కడకుఁ దొలఁగఁ
గాలు చే గోఁతఁ బడఁ జేసెఁ గా లకాంగి. 120

సీ. దొరలచిత్తంబు లీకరణిఁ బాటిల్లుఁ గా
యని తండ్రి యవివేకమునకు నడలుఁ
దరళలోచనల నెఱజాణ నమ్మరాదు గా
యని పినతల్లిమాయలకుఁ దలఁకు
నేమి చేసితి నేర మిటు నేయ దేవుని
కిని బాడి లేదు గా యని కలంగుఁ
దొలిమేన నెవరి కొంపలను బెట్టితినొకో
యనుభవింపక పోదె యనుచు వగచు

గీ. సచివసుతుమాట నిజ మని సారెఁ బొగడుఁ
గొంతసే పేడ్చుఁ జింతించుఁ గొంత ప్రొద్దు
శర్వ శంకర శశిధర శరణు నాకు
నీవె యనుచును నొడువు నొకింతతడవు. 121

గీ. ఇటువలె ననేక గతుల నారటము నొంద
గగనభారతి వానిపైఁ గరుణ వొడమి

యెడలకు కుమార నీ కిది గడవనేర
దెట్లనినఁ బూర్వవృత్తాంత మెల్ల వినుము. 122

క. ధరమై మోహానబింబా
ధరమై రిపుభయదహాయ మదావళవీరో
త్కరమై మహాసిఖురమా
కరమై కౌశాంబి యను నొకపురం బమరున్. 123

క. ఆనగర మేలురా జా
జ్ఞానయబలశాలి సత్యసంధుఁడు సుగుణాం
భోనిధి శ్రీహరిపదసే
వానందుఁడు ధవళచంద్రుఁ డనఁగాఁ బరఁగున్. 124

గీ. అతని కేవురు సతు లుందు రందులోన
భువనసుందరి యనియెడుభోగవతికి
మేలువాఁడు ధరాతల మేలువాఁడు
మేదినీంద్రులలో నెల్ల మేలువాఁడు. 125

పంచచామరము.

అమాత్యు లిద్ద ఱుండు రా ధరాధినాథుచెంగటన్
సుమంతుఁడున్ జయంతుఁడున్ వసుంధరాసురాగ్రణుల్
సమానశీలు రందులో వలంతి యంచు రాజు స
తుష్టమై సుమంతుమాట వించు గారవించు నెంతయున్. 126

గీ. అందుల కనూయఁ గటకట మంచు మిగుల
దుష్ట కపటవిచారవంతుఁడు జయంతుఁ
డంతకోపముఁ డపు రా సుమంతుఁ డనుచు
నంతకోపముతో నుండు నాత్మలోన. 127

క. అటు కొంతకాల మరిగిన
నట వాఁడు సుమంతునకు మహైశ్వర్యం బు
త్కటమై గడియ కుడుకుసీ
రటువలె హెచ్చిరిలి రాఁగ నతిమత్సరుఁ డై. 128

గీ. భువనసుందరియింట నెప్పుడు వసించు
గుట్టుగలదాని మిక్కిలి గట్టివాయి
దానిఁగాఁ గేశి యనుదాని దాసి నొకతెఁ
దనకడకు బిల్వఁ బంచి మంతనమునందు. 129

క. విలువల్ దెలుపం గూడని
వలువల్ మణిభూషణములు వలసినధనముల్
చలువల్ దొలఁకుకదంబము
ఖెలు నందఁగ నొసఁగె సంతసిలి కఱ దనియన్. 130

గీ. ఒసఁగి యయ్యోగ్ లికరాజ్ఞయుగ్ మాత్మ
హ స్తమునఁ బట్టి రాఁ దీసి కు స్తరించి
నీవలన నొక్కకార్యంబు గావలయును
జేసెదే యని మెఱక మింత నేసికొనుచు. 131

క. మతిమంతుఁ డన సుమంతునిఁ
బతి మన్నన సేయు నన్నుఁ బలుచగఁ జూచున్
సతతంబు దాన గర్వో
న్నతుఁడై యున్నాఁడు వాఁడు నీరజనేత్రా. 132

క. వాని కపాయము సేయం
గా నైనయుపాయ మొకటి గల దది నీచేఁ
గాని మఱి యెవరిచేతం
గానేరదు పరులు దెలియఁగా రాదు సుమీ. 133

గీ. కికురువెట్టి సుమంతుబాదుకలు గొంచుఁ
బోయి యెవ్వరుఁ గనకుండ భువనసుంద
రీవరారోహమంచము క్రింద నుంచి
మాయనములోనినగు లార్పుమా మృగాక్షి. 134

క. అనిన నది యొంత గల ద
ట్లన నేనెద సంచుఁ జని యటుం చానొకనాఁ
డును బెట్టుకొని తొలంగని
యును వైనసుమంతుపావ లది లాగించెన్. 135

క. ఆలాగునఁ గొనిపోయి నృ
పాలప్రియుపాన్పు క్రిందఁ బాదుక లిడి యా
లూలామాలవు నాలిగ
యాలి తనుం గానిదానియటువలె నుండెన్. 136

వ. తదనంతరంబ. 137

సీ. గమ్మన వాసించు కమ్మపువ్వుల సరా
    లొఱపుగా సిగఁ గొంత యొఱగఁ జుట్టి
కళలు దేఱెడునెమ్మొగమున సైకముగాఁగ
    మంచికస్తూరినామంబు దీర్చి
కట్టాణితెలిపాలకాయము త్రైవుటొంట్లు
    చెలు వీన వీనుల నలవరించి
పునుఁగు జవ్వాది కప్పురము గుబాళించు
    కలపంబు మేన జొబ్బిల నలంది

గీ. మిసిమిగంబెము కాంతి వెల్విసర వింత
వగబవంతిదుప్పటి వలెవాటు వైచి

చకచకల్ గలరత్నపాదుకలు దొడిగి
ధవళచంద్రుండు మోహంబు తెరువు సేయ. 138

చ. పరమవినీతి నాతి వెలిపావడచేఁ దడియొత్తి యొత్తిపై
పొర నడిమీనెయుం దిగిచి పొంకముగాఁ గొనగోరఁ ద్రుంచివే
మరు బొటవ్రేలఁ దీసి తగుమాత్రము సున్నము వెట్టిచుట్టియ
య్యెరుగడ నొక్కయాకుమడుపిచ్చిన నందివిడెంబు సేయుచున్.

చ. కలరవ శారికా శుక పిక స్వర సుస్వర భాస్వరోక్తి సం
కుల మకళంక నంకుమద కుంకుమ పంక కురంగనాభి గం
ధిల మాఖలస్థలస్థగిత దివ్యమణీగణ చాకచక్యమం
జులమును నైన యాభువనసుందరి కేళిగృహంబు చేరఁగన్.

గీ. ఒకతె పావడ లందీయ నొకతె కుంచె
వైవ నొకతె లామజ్జకవ్యజన మూన
నొకతె కైదండ యొసఁగ నిట్లుభయపార్శ్వ
ములఁ బలువు రూడిగము సేయఁ బోవునపుడు. 141

వ. అంత. 142

ఆ. ధవళ చంద్రకాంత నవ వేదినుండి యా
ధవళచంద్రకాంత తత్తఱమున
ధవునిరాక గాంచి దమి లేచి కుముదబాం
ధవు నిరాకరించు నవుమొగమున. 143

సీ. ఉమ్మెత్తపూవంటి యొఱపై నకుచ్చెళ్ల
చెఱఁగు మట్టెలమీఁదఁ జిందు ద్రొక్క
మెఱపైనవలరాజు మేడపై బంగారు
కుండలో యనఁ గులుక్కుగుబ్బ లొరయ

నెమ్మోము రేరాజు సమ్ముఖమ్మునఁ గ్రమ్మి
కమ్మపంజుల మెఱుం గెమ్మె నెఱప
భోగినీమణి గానఁ బొంగు సేయఁగ వచ్చు
నీలాహి యన వేణి నీటు నూప
గీ. సైకతనితంబ మొకవింత చలన మొంద
నలఁతి లేనడు మల్లల నాడుచుండ
నవని నిదిగాక యొయ్యార ముద్దిర యని
యెంచ నట నాతి వచ్చె రాయంచనటన. 144

క. ఆటు లెదురుగ నేతెంచిన
కుటిలాలకఁ గూర్మి యనలుఁ గొనలుం బొఱల
జిటిపొటినవ్వులు గనుఁగవఁ
బొటమరిలం జూచి పలికెఁ బులకల్ దొలఁకన్. 145

క. నీదండకు రాకుండినఁ
బూ దండల వ్రేయు నన్నుఁ బొడగని నేఁ డో
వేదండగమన సుమనగ
కోదండధరుం డదేమొకో దండ మనెన్. 146

క. అని సరసోక్తుల మక్కువ
గనిపింపఁగఁ గలికిఁ బలికి కరపల్లవ మిం
పొనరంగఁ బట్టి మెల్లన
తనుసంగమ సౌఖ్యవివశతను జని చెంతన్. 147

సీ. నికరంపుజిగి కెంపు నీలంపురా చెక్క
డపునకిసల పగడంపుఁగోళ్లు
హొంయలుగుజ్జరినేత హొంబట్టుఁబట్టెడ
వఱ పైనజాలీల పట్టుఁబఱపు

వచ్చనూర్యపటంపు బటువుబిల్లలు రంగు
    సొంపుచోకాటంపుఁ దలగడయును
దఱు చైనపహురుముంజి తళుక్కు ముత్తెములచ
    ప్పరమును జిగిదోము తెరయుఁ గల్గి
గీ. మంచివగఁ జొక్కు మైసట్టి మంచముపయిఁ
జలువ చెంగల్వ చేమంతి జాజివిరులు
పఱచి కడుఁ బొంకపఱచిన పాన్పుమీఁద
రాజు పవళించి యున్నంత రాజవదన. 148

సీ. ఎవ్వా డెవ్వా డటంచు నెనయఁ గోరెడుకోర్కి
    మరలించె బోటులఁ దిరిగి చూచి
సరగఁ బైఁ బడ దీయ మురలుగద్దఱిచూపుఁ
    బదరకు మనియెఁ గంబమున నొదిగి
చిట్టాడుసిగ్గుతోఁ జేపట్టి పెనఁగుడెం
    దము మట్టుపఱిచె నాననము వంచి
తనుఁ బిల్వఁ దమి హెచ్చియును జాగు సేసె గ్ర
    క్కునఁ బోక కన్నడఁ గట్టిపెట్టి
గీ. వలపు వతి సేఁవ నటు నిటు నిలిచి కొంత
కొంత తరితీపుమైఁ జేరి కూరుచుండె
మగలు పైకొనునందాఁక మనసు గాన
నీయ రెంతటివగలవా రిందుముఖులు. 149

చ. సరసపునవ్వులన్ దనివి చాలని చుంబన గుంభనంబులన్
బరిపరిరీతులన్ మెఱయు బంధవిశేష గళారవంబులన్
సురత మొనర్చి ముప్పిరులసొంపునఁ దేలిరి వార లయ్యెడన్
సరివల పైనకూటమికి సాటిఁక లేదు గదా తలంపఁగన్.

క. పెన్నురులచెమట మోఁదుపం
గన్నుఁగవన్ వెడలునీళ్లు గలవారలకున్
బన్నీరు గ్రోలుటయు నం
త న్నిద్దురవోవుటయు హితం బై యుండెన్. 151

చ. గమకపుగబ్బిగుబ్బ లెదఁ గాఁడ నొకించుక గాఁగిలించి యిం
పమరఁగ నిద్రవోయి యపు డల్లన మేల్కని శయ్యనోర వై
గుమగుమవాననల్ గుబులుకొన్దనపుక్కిటిలోని పీడియం
బుమియ మొగంబు వంచి సుగుణోత్తముఁ డప్పడిగంబు
చెంగటన్. 152

క. మినమినమను పావలు గని
కనలున నిట వింత పాదుకలు రా నేలా
వనితా చెల్పు మి వెవ్వరి
వని తా గద్దించి యడుగ నరనిద్దురతోన్. 153

చ. భయపడి లేచి వే యదురుపాటునఁ గట్టియుఁ గట్టుకున్న నీ
వియు నెలవంకచన్నొనల వేసియు వేయని పైఁటకొంగు
దోఁ, పియు నటఁ దోఁపకున్న యలపెన్నెఱికొప్పును నై వి
తాకురా, లయి యవి చూచి యల్లలన యల్లల నాడుమ
నంబుతోడుతన్. 154

గీ. అపుడు కన్నీరు గాఱ నోం డాడ వెఱచి
నేల బొటవ్రేల వ్రాయుచు నిలిచి యున్న
నీరమణివల్ల సంశయం బెఱుకపడక
పడకయిలు వెళ్ళి వచ్చి భూపాలుఁ డలుక. 155

క. మొకమజ్జన మై సంధ్యా
దికకృత్యము లాచరించి దివ్యవిభూషా

చకచకలు మేనఁ బర్వఁగఁ
దుకతుకతో నుల్ల మపుడు తొట్రుపడంగన్. 156

చ. కొలువున కేఁగి వేత్రధరకోటి నిజాయతదృష్టి వాలుచో
బలసి తటాలునం బగిలి పాఱ బరాబరి సేయు మన్నవా
రలు దునెదారులున్ దొరలు రాజులు మంత్రులు నిష్టబాం
ధవావళులు పురోహితు ల్బనులవార లనేకులు నిండి
యుండఁగన్. 157

వ. అప్పు డప్పాదుకలు దెప్పించి యందఱముందఱం బెట్టించి
భూవరుం డని యెవ్వరి వని యడిగిన హాక్రువ్వ నేరక నివ్వె
ఱయు సంశయంబును హృదయంబుల నతిశయం బయిన
నాకరాకరిమొగంబులు సూచుచు సభాజనంబులు గుస
గుసలం బోవుచున్న సమయంబున. 158

గీ. అపుడు చెవిదండఁ జేరి కే లడ్డగించి
మంతనంబునఁ జౌ రాళికుంతలారి
కాలకేతుం డనెడు పేరు గలతలారి
వానివెత లారివోవ భూవరున కనియె. 159

చ. తెలియఁగఁ జూచినాఁడ నివి దేవర నందియ మిందు కేమియు
న్వలదు సుమంతుపావ లనినన్ లయకాలునిలీలఁ బేర్చిన
య్యలుక సభాస్థలిం గలుగునయ్యలు కంపితమానసాంగులై
యలుక సుమంతుఁ జూచి యతఁ డన్ వికటభ్రుకుటీనిరీక్షుఁడై.

క. ఓపాపాత్మక లోనికి
రా పాప్మని చన వొసంగి రాణువ మెల్లన్

నీపార్శ్వంబునకుఁ జేసి మ
హాపరమాత్మునికి నడప నాదట నిన్నున్. 161

క. అనఘాన రాజ్యవైభవ
లసమానునిఁ జేయుటకు ఫలంబిదె యేమో
యనుమంత్రి మొఱఁగ వేమో
యి సుమంత్రి కృతఘ్నుఁ డయ్యె నిను జూడన్. 162

వ. అని కోపాటోపంబున నయ్యిలావతి కర్ణకలాపంబులుగాఁ
గొన్ని దురాలాపంబులు పల్కిన నుల్కిపడి యొకనాఁడును
మాఱెత్తుమాట వడనివాఁడు గావునఁ దనవల్లఁ గల్ల లే
కునికియు నిట్టి యుపఖ్యాతి రాఁ దగునే యని నిలువునకు
నిలువునను కరఁగి కంటఁజెనుట వెట్టి తల వంచుకొని. 163

క. అడలుచుఁ బెదవులు దడుపుచు
గుడికొనుకన్నీరు గ్రుక్కుకొనుచున్ మదిలో
నుడువనిదంజలి సేయుచు
నుడువనియమ్మానధనుఁ గనుంగొని వేగన్. 164

గీ. ఘుటిక మ్రింగినసిద్ధునియటుల నుల్లి
దిన్నకోమటివలె నూర కున్నవాఁడు
తెంపుమై వీని నెటులఁ జేయింపవలయుఁ
దెలుపుఁ డన శాస్త్రసరణి సుధీజనములు. 165

చ. ధ్రువముగ రాణివాసమున ద్రోహ మొనర్చినవాని కాజ్ఞ త
ద్భవనము ముట్టుకోల్గొని విభావరిఁ గాళ్లును జేతులు న్మహా
టవిఁ దునిమింపఁ జెల్లు ననుట న్విని యట్లనె సేయుఁడంచు న
య్యవనిసురుం దలారులకు నప్పనసేసె నృపాలుఁ డయ్యెడన్.

క. నెల విచ్చె నూతఁ ద్రోయఁగ
నలివేణిని జీవితేశుఁ డై మును ప్రేమం
బొలుపొందెఁ గానఁ దుది న
య్యెలనాగకు నతఁడ జీవితేశుం డయ్యెన్. 167

ఉ. పట్టుఁడు పట్టుఁడంచు నరపాలునిభృత్యులు నండడించుచున్
గట్టిగ నాతనిన్ విఱిచి కట్టిరి తన్నిలయంబు ముట్టుకో
ల్పట్టిరి చుట్టుపట్లఁ బదిలంబుగఁ గావలి వెట్టి రాప్తులుం
జుట్టపురాండ్రు బిడ్డలును శోకపయోనిధిలో మునుంగఁగన్.

క. చేయఁ దగునె రా జటు ల
న్యాయముఁ దనుఁ గర్మసాక్షి నడుగ న్వలదా
బోయ యని రోసి కడకుం
బోయెనొ యన నంతఁ బ్రొద్దు పోటుకునఁ గ్రుంకెన్. 169

ఉ. ఆతఱిఁ గొంచుఁ బోయి తలయారులు ఘోరవనాంతరస్థలిన్
జేతులు కాళ్లు తున్కలుగఁ జేసిన నాయపరాధహీనుఁ డా
పాతకదూరుఁ డాపరమపావనుఁ డాసుకుమారదేవుఁ డు
ర్వీతలమేదురీభవదసృఙ్నవబాష్పజలప్రవాహుఁ డై. 170

గీ. హరి హరీ రామ రామ నారాయణా య
టంచు వేదనఁ బొరలుచు నకట తన్ను
నవ్వఁ డీ కపటోపాయ మెంచఁ జేసె
నతని కీపాటులే వచ్చు ననుచుఁ బలికె. 171

క. అసురును రై వ్యను వై యువ
నిసురుం డటు తనువుఁ దొరఁగె నేరము లేకే
యుసురు మనక పోయెడువాఁ
డుసురు మనక పోవునే నృపోత్తమతనయా. 172

గీ. ఆసుమంతుండె రాజరాజై జనించె
నలజయంతుఁడ వీ వైతి వలఘుచరిత
యెవ్వఁ డేకాలమున నెంచి యేమి చేసె
నాతఁ డాకాలమున నట్ల యనుభవించు. 173

వ. కావునఁ బూర్వజన్మదుష్కర్మంబువలన నీ కీదురవస్థ వాటిల్లెఁ గాని నీవలన నిప్పుడు దోషం బీషన్మాత్రంబు లేదు మీఁద శుభంబు రాఁగల దని పలికి యశరీరవాణి యుడుగ వెఱఁగుపడి రాకొమరుండు పైపైఁ బెరుఁగుసొరుగున్ ధరం బడి పొరలి మొఱ లిడుచుండె నంతఁ దత్కథావృత్తాంతం బంతయు నికుంజాంతరంబున నుండి యాకర్ణించి. 174

క. వంతఁ దల యూఁచి యారా
యెంతటిమాయలది యింత యెడ సేసిన దా
యింతియ కద రా జెఱుకయు
నింతియ కద యని తలారు లెంతయుఁ జింతన్. 175

క. కువలయనేత్రాత్మజుఁ డగు
కువలయనేత్రాత్మజుని యకుంఠితరుచి ది
వ్యవిభూషణములు గొని కన్
గవలను నీ రొలుకఁ బురమునకుఁ జని రంతన్. 176

గీ. తనదుపేరిటిసారంగధరుని నిర్మ
లాత్ము దండింపఁ జెల్లునే యనుచుఁ గనలి
భువనజాతభయంకరస్ఫూర్తి వెడలె
నన మెఱసి యెఱ్ఱవాతె రథాంగవైరి. 177

గీ. మేలు పిచ్చుగుంటుమీఁద భాగీరథి
వచ్చె ననఁగ నపుడు వానిపైని

గగనభాగతలము నిగనిగ చంద్రికా
లహరి యుబ్బి బొబ్బిలంగ నిండ. 178

ఉ. ఆసమయంబునం దొకమహాత్ముఁడు సిద్ధుఁడు సత్యనాథుఁ
డన్, భాసురశీలుఁ డన్నగముపై నొకచో గుహలోన
నుండి యా, రాసుతుదీర్ఘరోదనవిరావము వీనులఁ బడ్డ,
గానలో, నీసరిప్రొద్దు పోవునెడ నెవ్వఁడొకో విలపించు
చుండెడున్. 179

క. ఆరసి వత్తము గాకని
యారసికుఁడు తాపసోత్తమాగ్రణి దీనా
ధారామితకరుణామృత
ధారాధారేయువికసిత మనోంబుజుఁడై. 180

సీ. పెనఁచి కెంజడలు నెత్తిని దండుగాఁ జుట్టి
సింగినాదముకొమ్ము చెంపఁ బెట్టి
పంచవన్నెలయోగపట్టె పొందుగ వైచి
ప్రొద్దునిద్దపుమేన బూదిఁ బూసి
పాదలయొడ్డాణాన నడుము చాల బిగించి
వెలిపట్టుగంత మై నలవరించి
పెళపెళ మనెడుబెబ్బులితోలు మొలఁ గట్టి
చికిలిలాతవుఁగోలఁ జేతఁ బట్టి
గీ. యక్షమాల సువస్తులకక్షపాల
చెవుల నెలరాలకామూక్షు లవటుసీము
సన్నవిడిగాడరుద్రాక్షసరము లమర
గిలుకుఁబావలు దొడిగి కుత్కిలము డిగి. 181

ఉ. అల్లన నేఁగి వాఁడు తన వంతయు నెత్తుటఁ దోఁగి భూమిపైఁ
ద్రెళ్లి నెగుల్ ఘటిల్లఁగను దేలఁగ వైచి తలంకఁ జూచి హా
చెల్లరె యెంతపాతకము సేయఁగఁ జేసిరొ యిట్లు చందమా
మల్లునిఁ బోలు నీకిలిరుటందవుఁ జక్కనికోమలాంగునిన్.

మత్తకో౹౹.

ఏటికిన్ మదిలోన సంశయ మింక నాతఁడె తెల్పు నా
మాట వింద మటంచు నోయి కుమార యెవ్వరివాఁడ వీ
పాటు రాఁగత మేమి నీకు స్వభావ మెవ్వ రటంద్రు నీ
జేటతెల్లమి గాఁగ నంతయుఁ దెల్పుమా యని యాదటన్.

క. తాపసనాథుఁడు పలికినఁ
దాప సనాథుఁ డగు రాజతనయుఁడు ముంజే
మోపి మొగ మెత్తి నమ్రన
మోపిక లేకోపాటిల్లి యుసు రసు రనుచున్. 184

ఉ. ఆర్చెదొ తీర్చెదో తెలుప నయ్యెడి దే మని యంతఁ దేరి హా
యోర్పు చెఱుంగ కంటి నద యోత్తమ నీ వెవరయ్య నన్ను నీ
జేర్చఁ దలంచి మానవుని రేవను వచ్చినశంకరుండవో
కూర్చినప్రాణబంధుఁడవో కూరిమి రాఁ గతమెయ్యదియ్యెడన్.

సీ. వినవయ్య రాజరా జనురాజతనయుండ
సారంగధరుఁ డన జరఁగువాఁడ
నొకపావురము వెంట వెకలి నై నవతిత
ల్లింటికిఁ జన నామె యింటి నుండి
కామాంధురా లయి కలయఁ గోరిన నీవు
జనని వే సుతుఁడ దోసం బటంచుఁ

దలఁగి వచ్చినఁ దనతప్పు నావయిఁ జూపి
భూపాలునకు నెగఁబోసి యార్య ॥

ఆ. నాజ్ఞవెట్టఁ జేసె నలకన్నతండ్రియు
వెరపు మాలి యిటుల వేగిరించెఁ
దానవేంద్ర యింక దైవంబు నే మని
దూఱువాఁడ నట్టి దూరు వాడ. 186

ఆ. మృగకులంబె కాని మిట్టాడ మానిసి
యొందు లేనియట్టి యీ యడవిని
నీసుధారసోక్తి నెఱయ నియ్యెడ విని
చెవులు చల్ల నయ్యె సిద్ధవర్య. 187

వ. నీవు మహాయోగిపురుషుండ వని తోఁచె నీసమ్ముఖంబు గలుగుటం జేసి యింతతడవు మాటాడఁ గలిగెఁ గరంబు నరంబులు దివియుచు నున్నవి మున్న కరపదచ్ఛేదనం బొనరించిన వారినే కంఠలుంఠనం బొనరింపుఁ డని వేఁడుకొన నైతి ధారాళకీలాలంబులు గ్రోలఁ బయిం బడుపిపీలికామక్షికాదికంబుల జోపఁ జేతులు లేవు గర్భశ్రీమంతుం డయినరాజకుమారునకుఁ జుమీ యీపోఁడుములు చూచితే యని మోళ్లు నూపి తత్కరంబులు శిరంబునఁ జేర్చి యింక నొక్కటి విన్నవించెదఁ జిత్తంబులోనఁ గోపంబు లేదు గదా యని దీనాలాపంబుల. 188

గీ. అనదుగాఁ జూడ కీమాట యఘము చెంద
దనదుగా నిన్ను వేఁడెద యతివరేణ్య
యలమట సహింపఁ జాలను బొలియ నొక్క
మందు గల్గిన దయసేయుమా రయమున. 189

౧౯౦.

అనిన నయ్యకలంక మై యలరారుసీరుకొలంకున
మ్మనము గల్గు మహానుభావుఁడు మాళవక్షితిపాలనం
దనునివేదనఁ జూచి హా గురునాథ యీశ సదాశివా
యనుచుఁ దామరపాకుసీరు క్రియుం దలంకి దయామతిన్.

క. వినవోయి రాజనందన
తను వేటికిఁ దొరఁగవలయుఁ దల్లడపడఁ గాఁ
జనుని పురాకృతకర్మం
బనుభవమునఁ గాక తీరునా యెవ్వరికిన్. 191

గీ. మందు దయసేయు మంటి వే మందు నిన్ను
మందులకుఁ గాక యిటు సేయు మాకుఁ దగున
యనఘుగా నన్ను వేఁడెద నంటివి గద
యుదియుఁ దప్పదు ప్రాణమి త్తడలవలదు. 192

క. మనపాలఁ గలఁడు శంకరుఁ
డనపాయోపాయుఁ డాశ్రితానేకాప
ద్వనపావకుఁ డా లోకా
వనపాటవుఁ గొలువ లేనివస్తువు గలదే. 193

మ. అని యూరార్చి కుమారుఁ గొంచు జని వే యమ్మ్లాననా
ఘుండు న,ల్లనిచెంగల్వదొనం దనూరుధిర మెల్లం దోమి సీరా
ర్చి వా,ల్గనుదోయిం దడిఁ దోఁచి తేటజలముల్ గా దోయి
టం దెచ్చి ద,ప్పి నివారించి యలంత దేర్చి యతనిం జెం
పొందఁగాఁ జేయుచున్. 194

చ. తనగుహాలోపల న్నిలిపి తా మును గ్రోలఁగఁ జిక్కినట్టిచి
క్కనితరిపాలుదానవుడుకంఠము మోవఁగఁద్రావఁజేయు మేన్

బన్నుపడి నీట ముంచినను బాలను ముంచిన నీవె దిక్కు నా
కని యుచితోక్తులం గడుప్రియం బొనరించె సతండు శేరుచున్.

గీ. అరయ భువనైకమహిమాఢ్యుఁ డైనయట్టి
మత్స్యనాథుండు రాజకుమారమణికిఁ
గరచరణపంకజోత్పత్తి గలుగఁ జేయ
నొకయుపాయంబు చింతించు చుండె నంత. 196

క. తెలతెలవాఱఁగ వచ్చెను
వెలవెలఁ బాఱె నెల దోవలు విలవిలఁబడియెన్
బలపల నయ్యెం జుక్కలు
కలకల నగె దిశలు పక్షికలకల మెసఁగెన్. 197

ఉ. కొందఱు పాండురంబనఁగఁ గొందఱు శోణమునంగ నీటఁ బొ
ల్పొందఁగఁ జేపి పాల్కడలి నంటినజిడ్డది తెల్పు గా దిదే
సందియ మేల చూడుఁ డని చక్కఁగ నజ్జలశాయి కౌస్తుభం
బందఱు చూడ నెత్తె నన నంత నభోమణి దోఁచె నత్తఱిన్.

మ. అలరా జట్లు కుమారు దండనముసేయం బంచి శోకవ్యథన్
నిల కావేఁగున నిద్రలేక కడలుచున్ నిద్రించి మేల్కన్నపా
ల్పలరం జాల నలక్ష్యరూపముగ గాల్యప్రక్రియల్ దీర్చి మో
నలఁ గొల్పైవ తల వంచి ఖిన్నుఁ డయి చాంచల్యంబుతో
నుండఁగన్. 199

క. తలవరులు వచ్చి ధరణీ
తలవరులు ప్రధానులును హితజనులుఁ దగువా
రలు నింతటంతటం జం
కలఁ జేతు లిడికొని యుండఁగా నృపుమ్రోలన్. 200

క. నిగనిగనిభూషణము లిడి
నగలును సడ్డవడి యొడ్చి నేఁడు కుమారున్
సుగుణాఢ్యుం డని తెలియక
తెగి యూరక యాజ్ఞపెట్టితిరి గద యంచున్. 201

క. ఆకాశవాణి సెప్పిన
యాకథయును నూఱడించి యనుటయుఁ దెలుపన్
శోకము హర్షము నెఱఁగును
జీకొనరింపంగ విభుఁడు చిత్తం బగులన్. 202

ఉ. దిగ్గన లేచి బంధుల సుధీమణులం దగువారిఁ దోడుకొం
చగ్గలమైనకోపమున నంతిపురంబున కేఁగి దీనికిం
దగ్గదు తాలి సామవచనంబులఁ గా దిఁక నిష్ఠురోక్తులన్
బెగ్గిలఁ జేయఁ జెల్లు నని పిల్వఁగఁ బంపి లతాంగి నయ్యెడన్.

గీ. ఓసి పాపాత్మురాల నీ వేనదారి
గాయకపుసుద్దు లెల్ల నాకాశవాణి
తెలుప విని వచ్చి తలవరుల్ కొలువులోనఁ
జెప్పినా రిప్డు డంద అచ్చెరువు నొంద. 204

గీ. టక్కు టకటొంకు టాటోటు తవలు వగలుఁ
గట్టిపెట్టింకఁ గలది కలట్టి దెలుపు
తెలుప కుండిన నీబుద్ధి కొలఁది చూడు
మఱి యనుచు రాజు బెదరించి మాటలాడ. 205

క. వంచాడించక తాలిమి
డించక బిగు వెడలి దల్లడించక మదిలో
నించుకయైనను దాఁ జలి
యించక యాగట్టువాయి యిట్లని పలికెన్. 206

చ. తెలిసితి వా యి దంతయును దేవరపట్టపుదేవికై తపం
బలసుతుపాడిఁ దప్పినను నాజ్ఞ యొనర్పఁగ లంచ మిచ్చి వే
పిలిచి తలార్లచేత నవిపించిన దిట్టుల నీకు వాళము
దెలియక వెఱ్ఱిరాజ యిది లెన్న నిజం బని నమ్మినాఁడవే. 207

సీ. ఎత్త నేసినది నేఁ డిది విన్నఁ గన్నఁ జో
ద్యము గాదొ మఱి దబ్బు దబ్బిన నిటు
వలె నుండవలె మెచ్చవలదె యిందులకు ర
త్నాంగిని జూచినయట్టి వార
లది నిజం బనవలెఁ గద యెన్ని గఱచిన
దాకాశవాణి యటంచు నొకటి
గల్పించినది చూడఁ గానలో నఁట రాత్రి
యఁట వారితో మాట లాడిన దఁట

గీ. కటకటా యెట్టివింత లాకాశవాణి
యాడఁ బలికిన దెటు పోయె నీడఁ బలుక
రాదె యిపు డని వగ్గించి రాజకీర
వాణి పలికిన నాకాశవాణి పలికె. 208

గీ. ఇంత నేరక యుండిన సంతవనికిఁ
జొత్తువే బల్మిఁ గొంగును జుట్టి పట్టి
యెనయు మని నీ వనంగ నాయన పెనంగ
నాఁ డెఱుంగని యంగనా నంగనాచి. 209

చ. అని వినవోయి రాజ భువనైకమనోహరమూర్తి యైన నీ
దనయునిఁ జూచి మోహపరితాపమున న్నిలు పోవలేక యీ
చెనఁటి వయిం బడం గదియఁ జెల్లునె తల్లివి గావె నాకు నీ
వనికమఁ బాపభీతుఁడయి యాయనతాఁ గడఁ ద్రోచిపోయినన్.

ఉ. కోపమునం గయాలి కొనగోళ్లఁ గుచంబులు తాన వ్రచ్చి
లోఁ, బావనియాను గాఁగ సుతుపై నటు నింద ఘటింప
నీవు న్వహ్నివనిఁ బట్టి తెచ్చి కరపాదము కోయఁగఁ బంచి
యూరకే, పావము గట్టుకొంటివి నృపాలక యెంతటిహాంత
వెంచఁగన్. 211

క. నీతో నిఁక భాషించినఁ
బాతక మని యంత గగనభాషాంతి యేఁగన్
భూతలపతి శోక వనీ
వాతసుహృత్తూలికేభవన్మానసుఁ డై. 212

ఉ. హా తనయా వివేకరహితాత్ముఁడ నై నిను నిగ్రహించితిం
గా తెగి లోకనింద కొడిగట్టితిఁగా జగజంత యైనయా
భీతమృగాక్షిమాట చెవిఁ బెట్టితిఁగా యతిఘోరపాతకం
బీగతి నీతి నూలి రచియించితిఁగా యని సాశ్రునేత్రుఁ డై.

క. బజగనుగుణానిమాటలు
నిజ మని గురుభక్తినిరతు నిర్మలచరితున్
సుజనుఁ గుమారుని లీలాం
గజునిం బో నాడుకొంటిఁ గద నే ననుచున్. 214

గీ. కుటిలచటులమలీమసక్రూరవర్త
నాలి దుర్గుణగణ జీవనాలి నాలి
నతి కుతల వ్రాతనాలిఁ జిన్నాలి నతఁడు
కూపమున నూకిఁ బనిచె బెన్గోపమునను. 215

ఉ. ఆమెడ రాజువానతి మృగాక్షిని రజ్జునిబద్ధఁ జేసి య
న్యాయమురాకుమారునుగుణాగ్రణిఁ బావనశీలు నుత్తమున్
మాయలు వన్ని మచ్చరముమైఁ దునిమించెను జూడ నున్న

ద, న్నా యిది మేఁకవన్నెపులి యంచుఁ దలారులు గొంచుఁ
బోవఁగన్. 216

వ. కుచ్చితురాలైన యచ్చపలలోచనం జూచి పౌరు లందఱు గుచ్చుకొని గ్రచ్చఱఁ గదలించినకైవడి విచ్చలవిడి వారికి వచ్చినట్లు వెచ్చన కిచ్చువారును దానికి నటువలెఁ గావలయు నని పగ్గించువారును దీని కివి పాటులా యని పండ్లు గొఱుకువారును బాపజాతిదానా కన్నులు దెఱవనిపాపని పై నిరావనిందలు గడియించి యూనిసుపుగోషు పోసికొంటి వందుల నీ కేమి గలిగెనే యనువారును నిర్నిమిత్త ముత్తమపురుషునకుం జేసినదోషంబు తోడనె చూపకపోవునే యనువారును 'సాహసం షడ్గుణం చైవ' యన్నది తప్పునే యనువారును నెంతకుఁ దెగించెఁ జూడుమా యాఁడుదాని నమ్మవచ్చునే యనువారు నై పలికి యును. 217

క. ఒం డేమి దోష మెఱుఁగక
యుండెడుసారంగధరుని నూరక పతితోఁ
గొండెంబు సెప్పి తోడఁబడ
దండింపఁగఁ బనిచె నెంత దయ లేని దయో. 218

చ. తెలియఁగఁ జూచినట్లనె పదిన్ బుధులారసి తప్పు నీపయిన్
గల దని పల్కుచోఁ గుచయుగంబ బటు బట్టబయల్గఁ జేసి తో
యలికచ లేదు బంతి యన నందఱు డెందము నిశ్చయంబు పెం
పొలయఁగఁ గల్లతోడ నిజ మొప్పదుగా దలపోసి చూచినన్.

చ. కనికర మేది బిడ్డని నకారణ మూరక యిప్పు డయ్యయో
కనికర మేది యాజ్ఞ యిడెఁగా తన బుద్ధి కలా లనద్వివే

కనికర మేమి యుక్తి వినుతగౌరవకీర్తి వహించి యింక నిం
కనికఱ మేదినీవిభుఁడు గాంచెను నేఁ డని పొక్కె రందఱున్.

గీ. చెలి యిపుడు ఘోరపాపంబు సేసి మీఁద
నరకకూపంబులోఁ బడఁ దలఁచునీకు
నరక కూపంబులో నిపు డుఱుకు టరుదె
పాటు పడు మని వఱిచినపాటు వఱిచి. 221

క. జడ లల్లుచుఁ బిన్నప్పుడె
పడఁతులు తను నూతఁ బడెదొ పాఁతఱఁ బడెదో
నుడువు మనుమాట నిజమై
పడె నూతను నౌర నూఱుబార లనంగన్. 222

చ. అటువలె నింతి నాజ్ఞ యిడి యామనుజేశుఁడు మంగలంబునం
బెటిలినపేఁగింజవలె మిక్కిలి పుత్త్రివియోగబాధ న
ట్టిటువడి ధారుణీస్థలిపయిం బడి నందనరూపరేఖలున్
బటుగుణశీలముల్ దలఁచి పల్వగలం బలవించుచుండఁగన్.

వ. అప్పు డావ్యర్థసమతి మతిమంతుం డతని కిట్లనియె. 224

క. తనునే యిటువలెఁ జింతి
ల్ల నృపాలక నింద రావలసి నాపలుకుల్
విన వైతివి చే యించిన
పనులకు నీ వింకఁ గస్తిపడవచ్చునొకో. 225

ఉ. మాను దురంతవేదనఁ గుమారిక నేల పసిండికొండవి
ల్కానివరప్రసాదమునఁ గల్గినవానికి హాని వచ్చునా
మానవనాథ యున్న మతిమంతుఁడ నీ వనుచెల్ల నిక్క మా
నా నిది లోకనిందితుఁడ నై తిని నీపలు కాచరింపమిన్. 226

క. అరయఁగల సాక్షిఁ గోరక
తెలివనడక యంద మని మది న్నమ్మి సుతుం
బరుసనిపాటులఁ బఱచితి
బరు సని యిది యెఱుక లేక పదరితి నయయో. 227

ఉ. ఇట్టుగనుండె నాయెఱుక యేమనువాఁడ మహేశుసత్కృపన్
నెట్టన వాఁడు ప్రాణముల నిల్చినఁ జా లిటఁ దెచ్చి వెజ్జులం
బెట్టి గుణంబు చేసి మదిఁ బేరిన నెంజిలి దీఱ వాని కేఁ
బట్టము గట్టి కాసలఁ దప మ్మొనరించెద నయ్య చయ్యనన్.

క. అనుగు లయి హితజనంబులు
ననుఁగుంజుట్టములు రాఁగ నపుడు దలారుల్
వనసీమ తెరువు నూపఁగఁ
జనియెన్ జననాయకుండు జాయాన్వితుఁడై. 228

చ. చని మును దండనం బిడినచక్కి ని వధ్యశిలాతలంబుదా
పునఁ బడియున్న కెంజిగురుఁబోల్వసివాడినకాళ్లుఁ జేతులుం
గని నిగు లొందివట్టి నటఁ గానకమూర్ఛిలి యంతఁ గొంత నే
పున కినుమంత దెప్పిఱి విభుం డలపూఁబొదరిండ్లఁ జీరుచున్.

సీ. అరసి చూతిము పదం డా కానలో నున్న
నరసి చూతము తెచ్చి యనుచు నేఁగుఁ
గాన రే మే మైనఁ గని మొగాల్ దినియెనో
కానరే యని వేఁటకాండ్ర నడుగుఁ
బొదల నెవ్వగ నైన వెదకి కానఁగలేక
పొదల నెవ్వగ నేలఁ బొరలి యడలుఁ
దనయుని కీపాటు నెనయఁ జేసితి నయో
తన యుని కిఁక నేల యనుచుఁ బొగులు

గీ. వనరుహా యను సుకుమార వదన విజిత
వనరుహా యాను వెత నేయవలెనె యింత
దైవమా యనుఁ దలఁపని తలఁపు లివిగొ
దైవమాయను దెలియంగఁ దరమె యనుచు. 23

సీ. దట్టంపువిరిమొల్లతావులతావుల
సమరు లతాకుడుంగములగములఁ
జల్లనిసురపొన్న చాయలచాయల
నరుదారుమాణిక్యదరులదరుల
వలిదేరు పన్నీరు వంకలవంకల
గాలితేజీల నిల్కడలకడలఁ
గ్రొంజీఁకటులు గ్రమ్ము కోనలకోనల
ఘనమైన యోగిపుంగవుల గవుల
గీ. సరసి పెదవులు దడువుచు నరిగి యరిగి
దొరఁగు నశ్రులు గన్నుఁదామరల మరలఁ
గుసుమబాణుని నగజాలుకొమరుకొమరు
విభుఁడు మదిలోనఁ బాయని వెతకు వెతకు. 232

వ. ఇట్లు తద్ఘోర కాంతారంబునఁ బలుదెసలం గొంద ఱను చరులం జటుల సందుగొందుల నందంద నందనాన్వేషం బొనరింప నియమించి తానునుం జని వేగ మృగ విహగ తరు గిరి ప్రముఖ నిఖిలచరాచరంబులం జూచి యేచిన దైన్యంబున. 233

ఉ. మిక్కిలి సాదనం దగిన మేటి నెఱుంగరె మల్లులార మే
లెక్కుడురూపువాని నిట నిచ్చటఁ గానరె మావులార పే

రక్కసి నూని పెంపు గని నాతనిఁ జూడరె ధాత్రులార యిం
పెక్కున కొమ్మలార కనరే సుకుమారుఁ గుమారమన్మథున్.

గీ. మీకులములేటిఁ జేపట్టి మీవిరోధి
యైన పులిఁ జెండి మైచర్మ మూనెఁ గాద
యట్టిమేలైన నెఱిఁగి యా హారునిపేర
నెసఁగు సారంగధరుఁ జూపుఁ డేణులార. 235

శా. నాళీకారికి నొక్కఁడింక నొకయేణం బంజనాకామికిం
గాళీకాంతున కొక్కలేడి యిడి యింకం గూడునే మూఁడువా
టాలుంబెట్టిన చెంగనాలు సుము ముట్టక రాకుఁ డక్కరీతి మీ
రేలా పోమెడ రేణులార నిలువుండీ మాసుతుం జూపుఁడీ.

సీ. తరులార చెంచుబిత్తరులార కానరే
మాకుమారునిఁ బోలు మాకుమారు
హరులార పవమాన హరులార కానరే
మాకుమారునిఁ బోలు మాకుమారుఁ
ఝరులార లేటిసుచ్చరులార కానరే
మాకుమారునిఁ బోలు మాకుమారుఁ
గరులార మానిశంకరులార కానరే
మాకుమారునిఁ బోలు మాకుమారు

గీ. నదములార చలత్కోకనదములార
శుకములార ప్రఫుల్లకింశుకములార
మాకు మాటు వచింపని మాకుమారు
గానరే యని వెదకి రక్కానలోన. 237

సీ. కర్పూరవాసనల్ గలయంగఁ బొలయంగ
సారంగధరుఁ డని చేరఁ బోవు

శ్రీగంధవాసన ల్చిక్కంగ నిక్కంగ
    సారంగధరుఁ డని చేరఁ బోవుఁ
కస్తూరివాసనల్ గమ్మంగ గ్రమ్మంగ
    సారంగధరుఁ డని చేరఁ బోవు
జవ్వాదివాసన ల్జడియంగ సుడియంగ
సారంగధరుఁ డని చేరఁ బోవుఁ
గీ. బోయి ఘనసార ఘనసారభూజ మృదుప
టీర వృక్షకుల సంకుల ఔకుల నట
స్రుక్కి తద్గంధమోహితాంగు సుతుని నతఁడు
కానకడల విచారించి కాన కడల. 238

క. తలవరులున్ నెలవరులుం
బోలవరులున్ వచ్చి యంత భూపాలునితో
మలలందున్ నెలలందున్
శిలలందును నెల్ల వారసితి మే ముందున్. 239
ఉ. కాన మటంచుఁ జెప్పినఁ గళాపికలైన మనంబుతో నర
న్యానిఁ గులాంగనాహితుఁడై యటఁ గ్రమ్మతివచ్చి కామినీ
నూనశరోపమాన సుత శోణిత పంకిల భూమి నామహీ
జాని భుజానిరాహత విశాలశిలాచయుఁడై పడన్ వడిన్.
వ. అప్పుడు. 241
క. అ క్కండి యీ రెలుంగై
చెక్కులు నెమరించి నెఱులు చిక్కులు పడి కా
ల్పొక్కి పసి వాడి యూర్పుల
వెక్కం గెమ్మోవి కములి వికలాంగముతోన్. 242

క. పట్టాభిషిక్తుకడుపునఁ
బుట్టి మహారాజ్యసుఖముఁ బొందక కుదువం
గట్టం గల కాలంబునఁ
గట్టా నీ కడవిపాలు గావలసెఁ గదా. 243

క. ఎట్టోర్తు నన్ను నీ వీ
కట్టెఁడి యగు దొడ్డరాజు కడుపున నేలా
పుట్టితివి పేదకడుపునఁ
బుట్టిన నొక కొంతకాలము సుఖంతువుగా. 244

ఆ. నిను వధించినట్టి వెనుక నయ్యశరీరి
పలుక కుండె నేమి పలికె నేమి
నీవు చచ్చువెనుక నామృపాచిత్రాంగి
పొలియ కుండె నేమి పొలిసె నేమి. 245

సీ. సంపెంగనూనెవాసనలఁ బెంపెక్కిన
యలకలా యివి కూర్మితళుకుకొమలక
చిట్టాడునాఁడు నాచిటికెనవ్రే ల్పట్టు
చేతులా యివి ముద్దుఁజిన్నికూన
ఘలుఘలు మని యందియలు మ్రోయ నడయాడు
నడుగులా యివి ప్రోదియనుఁగుఁజూల
ప్రేమ నాచ న్నిచ్చి పెంచిన నీమేని
నెత్తురా యిది పూపనెనరుపట్టి
గీ. యనుచు నట రాలి యున్నట్టి యతనికురులు
కరచరణఖండరక్తపంకములు మమత
నెత్తి యక్కునఁ జెక్కున నొత్తుకొనుచు
నిందుముఖ యేడ్చెఁ గోయిల లెల్లఁ గదియ. 246

వ. అంత నమ్మూర్ఛాక్రాంతుం డైనమహీకాంతుం డొక్కింత
తడవునకుం దెలిసి సంతాపంబున. 247

ఉ. ప్రేయసిమాట యట్లు చెవిఁ బెట్టి వృథా కరపాదహీనునిం
జేయుట కాక జీవ మెడఁజేయఁగ వచ్చితి నంచు దాఁగితో
నాయపరాధ మిం కిట మనంబున నైరిచి పల్కవోయి రా
వోయికుమారయెందడఁగితోయియటంచెలుగెత్తిచీరుచున్.

సీ. పరరాష్ట్రమున కైనఁ బాఱిపో బెదరించి
యిట్టట్టు గాసి చేయింప నైతిఁ
న ప్పొప్పు శోధించి తరువాతఁ జెప్పద
నంచు నేటికిఁ జెఱ నుంచ నైతి
సుఖముల నందిచ్చు సుతుఁడు గల్గఁడు గాక
లలన లేమురు దని తలఁప నైతిఁ
బదరి కార్యము నేయుపరుమవర్తనుఁడు వి
పన్నుఁ డౌ ననునీతి యెన్న నైతిఁ

గీ. కూడు చవి యని తిన నింకఁ గూడు నాకొ
తనువు త్యజియింతు ననుచు వింతనువు మీఱ
గుండు మెడఁ గట్టి భూభుజుంగుండు నిండు
చెఱువులోఁ బడఁ బోఁగ నచ్చెరువు గాఁగ. 249

చ. పలికె రయంబునం జదలివల్కులచిల్కలకొల్కి యంత హా
నిలు నిలు రాజ యిట్లు దగునే త్యజియింపఁ బురారిపట్టి వై
యలరినమత్స్యనాథుఁ డనునట్టిమహాత్ముని దండ నీదుగా
దిలినుతుఁ డున్నవాఁడు కడు దీమస మేది తలంక నేటికిన్.

ఉ. మేరుగిరీంద్రచాపుని యమేయకృపారసపూర్ణదృష్టి నీ
కూరిమిపట్టిపైఁ గలదు కొంచెములోనని కాయసిద్ధికిం

గారణ మున్న చాతనికిఁగా మదిఁ గుందకుఁ డీయనిత్యసం
సారము దేదిభ్రాంతి ధరశాశ్వతుఁడై మను నాతఁ డున్నతిన్.

క. ఎక్కడిసుతు లెక్కడిసతు
లెక్కడితలిదండ్రు లెవరి కెవ రొకొ్క కొన్నా
జిక్కువడి తిరుగాడుదు
రక్కట యిది యంత మాయ యని యెఱుఁగరుగా. 252

క. మరు లింత దగునె నృపతికి
ధర పాలనసేయు కునికి ధర్మం బగునే
నరగునఁ దిరిగి పురంబున
కరుగుము చింతిలక మానవాధిపతిలకా. 253

ఆ. అతఁడు కరపదద్వయమ్ములు వచ్చి నీ
కడకు వచ్చి చూడఁగలఁడు మీఁద
నధిప నమ్ము దీని కనుమాన మేమియు
నింక వలదు వగల నింకవలదు. 254

క. నావుడుఁ దహాతపా వీడ్కొని
దై వారినవేడ్క రాజధానికి వేగన్
దేవియుఁ దానును నరిగి మ
హీవల్లభుఁ డచట రాజ్య మేలుచు నుండెన్. 255

వ. అంత నచ్చట మత్స్యేంద్రుండు నరేంద్రనందను నొక్క
మంచిమంచెపై నుంచి నిచ్చలుఁ గృపాలుండై గోపాలుండు
నిచ్చల మగుభక్తిని దెచ్చి యిచ్చుపాలు నగపాలు బాలుని
పాలు గావించి పోషించుచు నధ్యాత్మజ్ఞానోపదేశం బొనం
గం దలంచి యత్యంతనిష నిష్ఠాసనాసీనుం జేసి యోగా
నన బంధవిశేషంబులు రేచకపూరకకుంభకంబుల విధం

బులును రాజయోగ హఠయోగ లయయోగ మంత్ర
యోగ లంబికాయోగంబు లాదిగాఁగలయోగంబులవృత్తాం
తంబులం దెలిపి యభ్యాసంబు సేయింపం గతిపయదినం
బులకుం బనుపడి యోగానందుం డై యుండం జూచి సమా
చీనయోగసమాధిగాఁ దెలిసి కరచరణాభ్యుదయసంపత్సం
పాదనసమయుం బిది యని యతం డూర్ధ్వదృష్టిం జక్కం
జూడకుండుటఁ బైకి నొకయఖండగండోపలం బెగయ వైచి
యిది తప్పక చూడుమా చూడ కున్నం జూడాతలంబునం
బడు ననినం దనదృష్టి మరల్పక చూచుచుండఁ గొంత
కాలంబునకు. 256

చ. మొలక లొకింత గానఁబడి మోసులు మెల్లనె వెళ్లి సోగ
లై, నలకొని వ్రేళ్లు గోళ్లును జనించి చొకారము లై మి
టారికెం, దలిరుల బొమ్మ గట్టి యులతమ్ముల యమ్మెలు
చూఱ వట్టె యిం, పలరఁగ వచ్చె వాని కిరవై తగ వింత
గఁ గాళ్లు సేతులున్. 257

గీ. కాంచి యపుడు ప్రమోదించి మంచె దించి
నడవఁగా లేకయుండెడు నాతనికిని
దనకరము లిచ్చి వారువట్టి యొనరఁబట్టి
యల్ల నడుగిడఁ జేసెఁ బా టగుటఁ జేసి. 258

సీ. జుట్టువ్రేళ్లను రెండుఁ బట్టించి నడిపింపఁ
దలఁకుచు రా లేమి బలిమిఁ దిగుచుఁ
దనచేతినిడుదలాతపుఁగోల యందిచ్చి
మెల్లమెల్లనె కొంత మెలఁగఁ జేయు

నవలంబ ముడిగిర మ్మన నా ల్గడుగు లేఁగి
పడఁబోవ గ్రక్కునఁ బట్టి నిలుపుఁ
జనుదెంచి బిరబిర దను నంటుకొ మ్మని
వచ్చిన నగుచు నవ్వులని కరుగు

గీ. నాఁడునాఁటికి నీరీతి నడవ నేర్పఁ
గొన్నినాళ్లకు నలవడి కొంకు దీఱి
లెన్న లై కరపదములు లీలఁ దనరఁ
బ్రేమ సారంగి యనిమొడి పే రొసంగి. 259

ఉ. సద్గుణరాశి యై తనరుసాత్త్వికమౌళికి వత్సలత్వసం
పద్గరిమన్ సమస్తమణిమంత్రమహౌషధవస్తు లిచ్చి శుం
భద్గతి సిద్ధయోగికుల పట్టము గట్టి కృతార్థుఁ జేసినం
దద్గురునాథుమాట జవదాఁటక నిశ్చలభక్తియుక్తుఁ డై.

గీ. కాయసిద్ధి వచస్సిద్ధి గలిగి యతఁడు
చెలులకాంతులు క్షుత్పిపాసలును లేక
పట్టినది యెల్ల బంగారుగట్టు గాఁగ
మెట్టినది యెల్ల నిధియు నై మెలఁగుచుండె. 261

గీ. ఉండి యొకనాఁడు తమవార లున్నకడకుఁ
బోయి రావలె నని బుద్ధి పొడమి వేఁడు
కొన గురుని నాఁ గదా వివేకులకు నెల్లఁ
దల్లిదండ్రులు మఱవ రాఁ దగనివారు. 262

గీ. గురునివంపున సంతోషభరితుఁ డగుచు
బాదుకలు మెట్టి తలిదండ్రిపజ్జఁ దలఁచె
దలఁచినప్పుడె పోయి ముంగలను నిలిచె
నిలిచినప్పుడె విస్మయాన్వితు లగుచు. 2

సీ. మానేరమి మనంబులో నుంప కిటు వచ్చి
తక్కఱగలయట్టి యనుఁగుఁబట్టి
యాకాశవాణివాక్యంబుచే బ్రతికి నీ
కెదురునూచితిమి సు మ్మిన్నివాళ్ళ
మావంటిభాగ్యసంపన్నులు లేరుగా
గ్రమ్మఱ నినుఁ జూడఁ గలిగెఁ గాన
నీశ్వరాంశంబ యగా దీవు గాకుండిన
మనుజమాత్రున కింతమహిమ గలదె
గీ. యనుచు మొఁగముఁ దెలిసి దేహములు పొంగి
పలుమఱును గౌఁగిలించుచుఁ బాణిపాద
తలము లలముచుఁ దలిదండ్రు లలమి నపుడు
వారివేడుకలకు మితి మేర గలదె. 264

ఉ. ఇక్కరణిన్ సువ్యాజ్జనము లెంతయుఁ గన్నులఁ గప్పుగొంచుఁ
బే, రక్కఱఁ బూజ సేయ నతఁ డందులఁ గొన్నిదినంబు
లున్న నా, చక్కనియన్న యాధరణిచక్ర మశేషము నీవ
యేలు నీ, చక్కఁ భుజించుచుండెదము సౌఖ్యముతో నని
తండ్రి పల్కినన్. 265

గీ. నాగురుం డైన యలమత్స్యనాథుతోడ
నిదిగొ మావారిఁ జూచి వచ్చెద నటంచుఁ
బ్రార్థన మొనర్చి వచ్చిన రాక గాని
రాజ్యభోగేచ్ఛ వచ్చిన రాక గాదు. 266

సీ. సర్వ సర్వంసహా నిర్వాహక ఖ్యాతి
కాయసిద్ధిఁ బొసంగఁ జేయఁ గలదె

యంగనా దృఢ కుచాలింగ నానందంబు
ప్రాయంబు తిరముగాఁ జేయఁ గలదె
గంధసింధుర ఘటా గంధర్వ భట సేన
సిద్ధక్రియలు గల్గఁ జేయఁ గలదె
దివ్యరత్నావళీద్రవ్యరాశిసమష్టి
జీవద్వయః ప్రాప్తిఁ జేయఁ గలదె
గీ. యిన్నియును గల్గె గురుకృపాదృష్టివలన
యోగలీలాసుఖముకన్న నొక్కసుఖము
గలదె యని యిట్లు జ్ఞానంబు దెలిపి వారి
ధన్యులుగఁ జేసి సారంగి దయఁ జెలంగి. 267

గీ. వంశకరుఁ డైన సుతుఁ డుద్భవంబు నొందఁ
గలఁడు మీకొకఁ డని యనాగతముఁ దెల్పి
వచ్చి తడ వయ్యె నింకఁ బోవలయు గురుని
యొద్ద కని తల్లిదండ్రుల నుపచరించి. 268

ఉ. అచ్చటు వాసి యాశివపదాంబుజభక్తిధురంధరుండు మఱి
వచ్చినత్రోవ నేఁగి గురునాథునకుం బ్రణమిల్లి నిల్చినన్
వచ్చితె యన్న రాజ్యవిభవంబులు హస్తగతంబు లైనచో
హెచ్చు గదన్న నీకుఁ బ్రతియెవ్వరు జ్ఞానమహత్త్వసంపదన్.

చ. అని గణుతింప సద్గురుకులాగ్రణి సేవను జాలఁ జేసి దీ
వనలు వహించి పుణ్యు లగువారలకుం దనదివ్యమూర్తిఁ గుం
భినిఁ గనిపించుచున్ దనదు పేరు దలంచినవారికిన్ యశో
ధనములు గల్గఁ జేయుచు సదా యతిఁ డుండుఁ జిరాయు
రున్నతిన్. 270

క. సారంగధరుచరిత మె
వ్వాఁడుం జదివినను వినిన వ్రాసిన సౌఖ్యా
గ్యారోగ్యపుత్త్రపౌత్త్ర
శ్రీరమ్యజనాభివృద్ధిఁ జెలఁగుదురు సుమీ. 271

క. కలహారంభణ కౌతూ
హల పులకిత భుజపరాక్రమార్జితనానా
జలదుర్గ వనీదుర్గ
స్థలదుర్గాహార్యదుర్గ సామ్రాజ్యనిధీ. 272

ఉ. శ్వేతగశైల కలాంఛన విజిత్వర శుభ్రయశోవిశాల ధా
రాళగళన్మదద్విప విరాజితభాభవనాంగణా ధనా
వేళగరిష్ఠదాన పదవీపరితోషిత కాశి గౌతమీ
చోళకవిద్విజస్తుతివచోలగ చోలగమానభంజనా. 273

భుజంగప్రయాతము.

అరాతిక్షమాభృద్భిదాంచత్ప్రతాపా
నరాధీశ్వరాకారనాళీకబాణా
స్థిరానందనా రామసేవాధురీణా
విరాజచ్చతుష్షష్టివిద్యాప్రవీణా. 274

గద్యము. ఇది శ్రీ సూర్యనారాయణ వరప్రసాదలబ్ధ ప్రసిద్ధవా
గ్వైభవ చేమకూర లక్ష్మణామాత్యతనూభవ సదారాధిత
బుధసమాజ వేంకటరాజప్రణీతం బైన సారంగధరచరిత్రం
బను మహాప్రబంధంబునందు సర్వంబును తృతీయాశ్వాసము.

సారంగధరచరిత్రము
సంపూర్ణము.

చెన్నపురి : 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1922.

ఆంధ్రగ్రంథములు.

		ప్రతి 1-కి రూ.	అ.
శ్రీమదాంధ్రభారతము-పద్యకావ్యము:—	...		
7 సంపుటముల ప్రతి	...	15	12
3 సంపుటముల ప్రతి	...	15	0
శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము	...	0	12
తెనుఁగుసమస్యలు, చక్కనికూర్పు	...	0	2
భాస్కరరామాయణము, చక్కనికూర్పు, అత్యుత్తమప్రతి		4	0
కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటికృతము	...	0	8
లంకావిజయము (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలు లక్ష్మణకవికృతము	...	1	4
నిర్వచనోత్తరరామాయణము, సాధారణప్రతి	...	0	12
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము, చక్కనికూర్పు, కాలికోబైండు	...	2	4
రంగనాథరామాయణము, ద్విపద, చక్కని క్రొత్తకూర్పు	...	4	0
గోపీనాథరామాయణము, 7 సంపుటములు శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యము, కవనము మిక్కిలిసొంపు, పీఠిక అతివిపులము		6	8
మొల్లరామాయణము, చిన్నసైజున పెద్దక్షరములతో చక్కగ ముద్రితము	...	0	12
మార్కండేయపురాణము, మారనకృతము	...	1	12
ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇదివఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది	...	6	0
డిటో అత్యుత్తమప్రతి, రెండువాల్యూములు	...	8	0

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

	ప్రతి 1-కి రూ.	అ.
అచ్చతెనుగురామాయణము శుద్ధప్రతి ...	1	4
మనుచరిత్ర, సటీక, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాకితములమీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కఁగ ముద్రించియున్నాము. ...	2	0
మనుచరిత్రవిమర్శనము. శ్రీచినసీతారామస్వామి శాస్త్రికృతము. అత్యద్భుతములగు క్రొత్తవిషయము లనేకము లిందు గలవు	1	0
మనుచరిత్ర, సవ్యాఖ్యానము, చక్కనికూర్పు ...	8	8
ఆముక్తమాల్యద, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో మేలుకాగితములమీఁద చక్కఁగ మరల ముద్రించియున్నారము ...	8	8
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు ...	0	12
హరిశ్చంద్రనలోపాఖ్యానము, సటీక, పీఠికవిపులము ...	2	8
కళాపూర్ణోదయము, దళసరికాకితములు ...	2	4
రాఘవపాండవీయము, సటీక, చక్కనికూర్పు ...	2	4
శృంగారనైషధము, శ్రీనాథకవివి, క్రొత్తకూర్పు ...	1	0
కాశీఖండము, చక్కని క్రొత్తకూర్పు ...	1	8
సారంగధరచరిత్రము, చేమకూర. వేంకటకవికృతము ...	0	12
కవికర్ణరసాయనము, మాంధాతచరిత్ర ...	1	8
నరసభూపాలీయము, అట్టబెండు ...	0	10
విజయవిలాసము, చేమకూర వేంకటకవి ...	0	8
రంగారాయచరిత్ర, దిట్టకవి, నారాయణకవిప్రణీతము ...	0	8
రామాభ్యుదయము, అయ్యలరాజు, రామభద్ర కవికృతము	1	8
నిరంకుశోపాఖ్యానము, రుద్రకవికృతము ...	0	6
నీలాసుందరీపరిణయము, కూచిమంచి తిమ్మకవికృతము ...	0	4
పారిజాతాపహరణము, చిన్నసైజు ...	0	8

	ప్రతి 1-కి రూ.	అ.
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవిప్రణీతము ...	0	12
అనిరుద్ధచరిత్ర, కనుపర్తి, అబ్బయామాత్యప్రణీతము ...	0	8
విక్రమార్కచరిత్ర, జక్కనకవిప్రణీతము ...	1	4
తారాశశాంకవిజయము, చక్కనికూర్పు ...	0	12
బసవపురాణము, పిడుపర్తి. సోమనాథప్రణీతము ...	2	4
హంసవింశతి, నారాయణామాత్యప్రణీతము ...	0	14
వేంకటాచలమాహాత్మ్యము, తరిగొండవెంకమ్మది, చక్కనికూర్పు	1	0
రాజయోగసారము, ద్విపద ...	0	4
చెన్నబసవపురాణము, పాపకవికృతము ...	1	2
పంచతంత్రము, నారాయణకవికృతము ...	0	14
సీతారామాంజనేయసంవాదము, సటీక, అనేకసూత్రాంశములుచేర్చి చిన్నసైజున ముద్రించినారము. టీక,వివరణము మిక్కిలి విపులము. ఈవఱకు ప్రకటితమైనప్రతులకన్న బాగుగనున్నది	2	8
డిటో మేలుప్రతి కాలికోబైండు ...	3	8
జైమినిభారతము, అశ్వమేధపర్వము చక్కనికూర్పు ...	1	0
నృసింహపురాణము, ఎఱ్ఱాప్రెగ్గడ, క్రొత్తకూర్పు ...	0	12
వైశ్యపురాణము ...	1	4
ఉత్తరహరివంశము, నాచన సోమనాథకృతము ...	1	8
రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము ...	0	10
బిల్హణీయము, చక్కనికూర్పు ...	0	8
వైజయంతీవిలాసము ,, ...		8
రుక్మిణీపరిణయము, శుద్ధప్రతి ...	0	6
రసికజనమనోభిరామము ...	0	12
రాజశేఖరవిలాసము ...	0	8
శ్రీసాధునివీధినాటకము ...	0	2

	ప్రతి 1-కి రూ.	అ.
మాతృశతకము ...	1	2
*సుమతిశతకము, సటీక ...	0	3
*కుమారీశతకము ,, ...	0	3
దాశరధీశతకము ,, ...	0	4
మానవబోధశతకము ,, ...	0	3
*భాస్కరశతకము ,, ...	0	4
కలువాయిశతకము ,, ...	0	4
కవిచౌడప్పశతకము ...	0	2
నృసింహశతకము ...	0	3
చంద్రశేఖరశతకము ...	0	2
దేవకీనందనశతకము ...	0	2
కృష్ణశతకము ...	0	2
నారాయణశతకము ...	0	2
సింహాద్రి నారసింహశతకము ...	0	3
జగన్నాయకశతకము ...	0	2
ప్రసన్నరాఘవశతకము ...	0	3
రామరాఘవశతకము ...	0	2
రామప్రభుశతకము ...	0	3
రామరామశతకము ...	0	2
రామతారకశతకము ...	0	4
సంపగిమన్నశతకము ...	0	2
భద్రాద్రి రామశతకము, పాపులూరి మల్లనకృతము ...	0	2
రామలింగేశశతకము, అడిదము సూరకవిది ...	0	3
కాళహస్తీశ్వరశతకము, ధూర్జటికవిది ...	0	2
కుక్కుటేశ్వరశతకము, కూచిమంచి తిమ్మకవిది ...	0	3
కాళహస్తిశతకము, 'సాంబశివామహాప్రభో' ...	0	2
చిత్తబోధశతకము, తాత్పర్యసహితము ...	0	3

		ప్రతి 1-కి రూ	అ.
వేణుగోపాలశతకము	...	0	4
సులక్షణసారము, సటీక	...	0	10
ఆంధ్రభాషాభూషణము	...	0	2
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...	0	8
ఆంధ్రభాషార్ణవము	...	0	12
దసరాపద్యములు	...	0	2
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీకానుక్రమణికాసహితము	...	0	12
డిటో మేలుప్రతి, క్యాలికోబైండు	...	1	0
వేమనపద్యములు, చక్కనికూర్పు	...	0	6
భాగవతసప్తమస్కంధము, సాధారణప్రతి	...	0	6
సప్తమస్కంధము, సటీక, చిన్నసైజు	...	1	4
అంబరీషోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...	0	4
*గజేంద్రమోక్షము, సటీక, చక్కనికూర్పు	...	0	8
భోగినీదండకము, బమ్మెర. పోతరాజప్రణీతము	...	0	1
*కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...	0	4
*రుక్మిణీకల్యాణము, సటీక, చక్కనిప్రతి	...	0	8
*నలోపాఖ్యానము, సటీక, చిన్నసైజు	...	0	8
రూపవతి, రాజపుత్ర స్త్రీసాహసపుకథ శ్రీ ఎనమండ్ర నారాయణమూర్తిగారిది	...	0	8
విదురనీతి, సటీక, ఆంధ్రభారతములోనిది	...	0	6
నీతిపద్యసంగ్రహము, సటీక	...	0	[illegible]
చాటుపద్యమణిమంజరి, క్రొత్తకూర్పు	...	1	4
డిటో రెండవభాగము	...	1	10
తిలకుగారి సెక్యూరిటీకేసు ఉపన్యాసములు	...	0	1[illegible]
మదనమోహనమాళవ్యగారిజీవితము పంజాబుఅల్లరి	...	0	8

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

ఆంధ్రగ్రంథములు.

ప్రతి 1-కి		రూ.	అ.
సీతారామము, తల్లాప్రగడ, సూర్యనారాయణరావు	...	1	4
సత్యజీవనవిజయము. శ్రీ కో. అనంతాచార్యకృతము	...	0	4
రాజర్షి, శ్రీరవీంద్రనాథఠాకూర్ గారిబంగాలీ నవలకు తెనుగు. ఇట్టినవల తెనుగున యింతవఱకు లేదనియే చెప్పవచ్చును. అత్యద్భుత మైనకథ, శ్రీఠాకూరుగారి జీవితము యిందున్నవి...		0	14
శివాజీచరిత్ర	...	0	8
శ్రీరామానుజాచార్యచరిత్ర	...	0	2
స్వామి రామతీర్థ జీవితము	...	0	2
కాళిదాసచరిత్ర	...	0	8
శ్రీబుద్ధచరిత్రము	...	0	4
అరేబియను నైట్సు కథలు	...	1	4
నెపోలియను చరిత్రము	...	0	4
సోదరి నివేదిత జీవితము	...	0	2
తెనుగు పసిపిల్లల కథలు	...	0	3
మర్యాదరామన్న కథలు	...	0	2
లార్డుక్లైవు జీవితము	...	0	8
శ్రీగురుజాడ, శ్రీరామమూర్తిగారి ఆంధ్రకవిజీవితములు		3	8
మనోహరి, నవల, టి. యస్. రామశాస్త్రిగారిది	...	0	12
వీరబాల నవల	...	0	8
లాంగాబాయి ,,	...	0	8
షేక్స్పియరు నాటకకథలు	...	1	8
పరిహాస్యవినోదకథలు	...	0	14
తారాబాయి, చక్కనినవల	...	0	12
ఆనందమఠ, నవల, నూతనముద్రితము	...	0	12
దుర్గేశనందిని, నవల, సాధారణప్రతి	...	0	8

ఆంధ్రగ్రంథములు.

		ప్రతి 1-కి రూ.	అ.
విమ్లా, నవల, క్రొత్తకూర్పు	...	0	8
వదాలస ,,	...	0	10
సుజనరంజని ,,	...	0	8
రోష్నిబారి, చరిత్రసంబంధమగు నవల	...	0	12
ఈ స్వాధిని ,,	..	0	4
ర ఘాంబాలి ,,	...	0	4
లీల ,,	...	[illegible]	4
టీ స్వామిల్లా	...	1	4
శ్రీ శంకరాచార్యచరిత్ర	...	0	[illegible]
శ్రీ వేమనయోగిజీవితము	...	0	2
దాదాభాయినౌరోజీచరిత్ర	...	0	2
శ్రీ శరంచంద్‌గారి గ్రంథజీవితము	...	0	4
శ్రీ [illegible]గారిజీవితము	...	0	4
అబిరాంటుచరిత్ర, ప్రతిమతో	...	0	6
వివేకానందస్వామిగారిజీవితము	...	0	2
శ్రీకృష్ణదేవరాయ చరిత్ర	...	0	[illegible]
బాలనీతికథలు	...	0	8
విక్రమార్క-నీతికథలు	...	0	8
తెనాలినీతికథలు	...	0	8
పరమానందశిష్యులకథలు	...	0	8

ఇవి మొదలగు సంస్కృతాంధ్రగ్రంథములు అనేకములు మావద్ద దొరకును.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.